

నిష్పక్షపాతం.. సత్యనిష్ఠ..
అంకితభావం..
ప్రజల మేలు కోసం చూపే తెగువ
పత్రికలకు అవశ్యం.

# ఆంధ్రపత్రిక

స్వాతంత్ర్య సమరానికి అక్షరాయుధాలు అందించిన ఏకైక దినపత్రిక - స్థాపితం 1914

విజయవాడ సంపుటి : 60 సంచిక : 346 • పేజీలు : 12 • శనివారం 7 సెప్టెంబరు 2024 • వెల : రూ. 5.00 Published from : Vijayawada | Visakhapatnam | Srikakulam | Rajahmundry | Kurnool | Guntur | Ongole | Nellore Tirupati

- బుడమేరు గండ్లను పూడ్చడం ప్రధాన లక్ష్యం
- వరద ప్రాంతాల్లో బాధితుల కోసం ఉచిత బస్సులు ఏర్పాటు
- సహాయక చర్యలు యుద్ధప్రాతిపదికన చేపట్టాం
- వరద ప్రాంతాల్లో 72శాతం పారిశుద్ధ్య పనులు పూర్తి చేశాం..
- ప్రతి కుటుంబానికి నిత్యావసరాల కిట్ ఇస్తున్నాం... మూడ్రోజుల్లో అందరికీ అందుతాయి..
- చెత్తా చెదారాన్ని ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని ఆదేశాలు
- మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో వరద బాధితులకు తక్కువ ధరకే కూరగాయలు..
- ఇప్పుడిప్పుడే వరద నుంచి కోలుకుంటున్న విజయవాడ నగరం





# సాధారణ పరిస్థితులు రావాలి

## ఏరియల్ సర్వే ద్వారా పరిశీలించిన చంద్రబాబు నాయుడు

**విజయవాడ,సెప్టెంబరు 6 (ఆంధ్రపత్రిక):** బుడమేరు గండ్లు పూడ్చడం..సాధారణ పరిస్థితులు తీసుకుని రావడం. అన్నదే తమ లక్ష్యమని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. వరద ప్రాంతాల్లో సహాయక చర్యలపై శుక్రవారం విజయవాడ కలెక్టరేట్ వద్ద సీఎం మీడియాతో మాట్లాడారు. వరద ప్రాంతాల్లో బాధితుల కోసం ఉచిత బస్సులు ఏర్పాటు చేసినట్టు చెప్పారు. ఏరియల్ సర్వే ద్వారా ముంపు ప్రాంతాలన్నీ పరిశీలించా. ప్రస్తుతం పైనుంచి ప్రవాహం రావడం లేదు. ముంపు ప్రాంతాల్లో క్రమంగా నీరు తగ్గుతోంది. ముందు బుడమేరు గండ్లు మిగతా 7లో




నేడు వినాయకచవితి సందర్భంగా
ఆంధ్రపత్రిక ప్రధాన కార్యాలయానికి సెలవు..
కావున రేపు పత్రిక వెలువడదు..
పు:న ప్రారంభం 9-9-2024 (సోమవారం)
ఇట్లు
యాజమాన్యం

## ప్రజలకు అందుబాటులో ఇసుక

- 28 ఇసుక నిల్వ కేంద్రాలలో 14,35,957 మెట్రిక్ టన్నుల ఇసుక

- రాష్ట్ర గనులు, అబ్కారీ శాఖ ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా



**అమరావతి, సెప్టెంబరు 6 (ఆంధ్రపత్రిక):** ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రాష్ట్రంలో అందుబాటులో ఉన్న ఇసుక వివరాలను మిగతా 7లో




## 2026 కల్లా భోగాపురం పూర్తి

- కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు



**విజయనగరం, సెప్టెంబరు 6 (ఆంధ్రపత్రిక):** భోగాపురం ఎయిర్ పోర్టు పనులను ప్రతీ నెలా పరిశీలిస్తామని కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు తెలిపారు. కూటమి ప్రభుత్వం ఈ ప్రాజెక్ట్‌కు అత్యంత ప్రాధ్యాన మిగతా 7లో

## ఆర్టికల్ 370 ఒక చరిత్ర..

చరిత్ర ఎప్పటికీ తిరిగి రాదు : కేంద్ర హోంమంత్రి అమిత్ షా



**న్యూఢిల్లీ,సెప్టెంబరు 6 :** జమ్మూ కాశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల కోసం బీజేపీ తన మేనిఫెస్టోని విడుదల చేసింది. కేంద్ర హోం మంత్రి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా కల్పించే ఆర్టికల్ 370 మిగతా 7లో

## జగన్‌కు పాస్‌పోర్టు కష్టాలు



- జగన్ విదేశీ పర్యటన..
- వైఎస్ జగన్ పిటిషన్‌పై హైకోర్టులో విచారణ
- తదుపరి విచారణ సోమవారానికి వాయిదా
- ఇలా చేయటం చట్టవిరుద్ధమని కోర్టులో వాదనలు

7లో

## బెజవాడ ఆత్మబంధువు బత్తుల..

12లో






## తెలుగు రాష్ట్రాలకు శుభవార్త



- తెలుగు రాష్ట్రాలకు వరద సాయం ప్రకటించిన కేంద్రం
- ఎపి,తెలంగాణకు రూ.3,300 కోట్లు విడుదల..
- తక్షణ సహాయక చర్యల కోసం నిధులు విడుదల

**అమరావతి,సెప్టెంబరు 6 (ఆంధ్రపత్రిక):** భారీ వర్షాలు, వరదల కారణంగా అతలాకుతలమైన తెలుగురాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం సాయం మిగతా 7లో



ఒరులేయవి యొనరించిన నరవర యప్రియము తన మనంబున కగు దా
నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథములకెల్లన్

ఆంధ్రపత్రిక

వ్యవస్థాపకులు: దేశోద్ధారక విశ్వదాత శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

# పాములు కావాలి?

పాము.. అనే పేరు వినగానే భయం ఆక్రమిస్తుంది. దుష్ట గుణాలు కలిగినవారిని, పగబట్టే స్వభావం ఉన్నవారిని పాముతో పోలుస్తుంటారు. మెరిసేవన్నీ బంగారం కానట్టే, కనిపించేప్రతిపాము కాటెయ్యదు, ప్రతికాటుకూ మనిషి మరణించడు. పాముల అవసరం ప్రపంచానికి ఎంతో ఉంది. ఆ ప్రాముఖ్యతను తెలుసుకోవడం ముఖ్యం. ప్రతి జూలై 16 వ తేదీ నాడు 'ప్రపంచ పాముల దినోత్సవం' జరుపుకోవడం ఎప్పటి నుంచో ఆనవాయితీగా ఉంది. టెక్సస్ లాంటి కొన్ని చోట్ల కోళ్లఫారాల లాగా 'పాముల ఫారాలు' కూడా ఉన్నాయి. 'పాముల పండగరోజు' వందలాదిమంది ఒకచోట గుమిగూడి సందడి చేసే సంప్రదాయం చాలా దేశాల్లో ఉంది. వారంతా పాముల గురించి కబుర్లు చెప్పుకుంటూ కాలక్షేపం చేస్తారు. దాదాపు 50ఏళ్ళ నుంచిఈ తరహా వేడుకలు జరుగుతున్నాయి. వేడుకలు, విలాసాలు, భయాలు, మూఢ నమ్మకాలు, అపోహలు, అనాచారాల సంగతి అలా ఉంచుదాం. పాములు అంతరించి పోకుండా చూసుకోవడంఎంతో ముఖ్యమని శాస్త్రవేత్తలు చెబుతూనే ఉన్నారు. దానిని గౌరవించి పాటించాలి. పర్యావరణంలో సమతుల్యతను కాపాడుకోవడం కోసం పాముల ఉనికి చాలా అవసరం. పాములు ప్రధానంగా తినేది మాంసాహారమే. పంట పొలాలను నాశనం చేసే ఎలుకలు, కీటకాలను పాములు ఎక్కువగా తింటూఉంటాయి. దీని వల్ల పంటకు రక్షణ, తద్వారా మనకు మేలు జరుగుతుంది. క్యాన్సర్, బ్రెయిన్, హార్ట్ ఎటాక్స్, పార్కిన్ సన్స్ వంటి వ్యాధులకు సంబంధించిన ఔషధాల తయారీలో కొన్ని జాతులకు చెందిన పాముల విషాన్ని వాడతారని సమాచారం. ప్రధానంగా విషం విరుగుడుకు ఉపయోగిస్తారని సమాచారం (ముల్లును ముల్లుతో తీసినట్లు, వజ్రాన్ని వజ్రంతో కోసినట్లు). పర్యావరణ ప్రేమికులు, వన్యప్రాణి సంరక్షకులు పాముల పరిరక్షణనుపెద్ద ఉద్యమంగా మలచాలని నినదిస్తున్నారు. కానీ సమాజం కదలడం లేదు. కనిపించే ప్రతి పామునూకొట్టి చంపేయడం ఎంత తప్పో.. భయపడడం కూడా అంతే తప్పు. పాములలో కొన్ని వేల జాతులు ఉన్నాయి. అందులో సుమారు 20 కుటుంబాలకు చెందినవే విషపూరితమైనవి. అందులో ప్రమాదకరమైనవిఇంకా తక్కువ. సుమారు150 మిలియన్ సంవత్సరాల పూర్వం బల్లుల నుంచి పాములు పరిణామం చెందాయని చెబుతారు. ప్రపంచ వ్యాప్తంగా ప్రతి ఏటాకొన్ని లక్షలమంది పాము కాటుకుగురవుతూ ఉంటారు. అందులో కొన్ని వేలమంది మరణిస్తూ ఉంటారు. ఈ మరణాలకు కారణం కూడా సరియైన చికిత్స అందకనే అని తెలుస్తోంది. ముందుగా ప్రాథమిక చికిత్స సక్రమంగా అందితే గండం తప్పుతుంది. అట్లే కొన్ని రకాల నాటు వైద్యాలు, అశాస్త్రీయమైన విధానాల వల్ల ప్రాణం మీదకు తెచ్చుకుంటున్నారు. ఏ జాతి పాముకరిచిందో గుర్తించడం, తదనుగుణంగాచికిత్స అందించడం కీలకం. పాముల గురించి ప్రత్యేకంగా అధ్యయనం చేసే శాస్త్రాన్ని 'ఒఫియాలజీ' అంటారు. ఈ శాస్త్రాన్ని అధ్యయనం చేసేవారి సంఖ్య దాదాపు శూన్యమైపోయింది. ఈ శాస్త్రంలో పరిశోధనల గురించి పట్టించుకునే నాథులే కరువైపోయారు. ప్రమాదకరమైన పాముల నుంచి, వాటి కాటు నుంచి రక్షణ పొందాలన్నా, పర్యావరణ పరిరక్షణకు, పంటపొలాల సంరక్షణకు ఉపయోగపడేవివిధ పాముల జాతుల మనుగడను కాపాడుకోవాలన్నా, ఏఏ జాతుల వల్ల ఎటువంటి ప్రయోజనాలు ఉన్నాయో తెలుసుకోవాలన్నా ముందుగాఆ శాస్త్రాన్ని కాపాడుకోవాలి. అధ్యయనం, పరిశోధనలు పెరగాలి. దానికి తగిన స్థాయిలో నిధులను కేటాయించడంలో, మౌలిక వసతులను కల్పించడంలో ప్రభుత్వాలు ప్రత్యేకమైన శ్రద్ధ చూపించాలి. ఇప్పటికే అనేక జీవరాశులు నశించిపోయాయి. దాని వల్ల ప్రకృతికి, పర్యావరణంకు జరిగిన నష్టం అంతాఇంతకాదు. ఇప్పటికైనా మేలుకోవాలి. అంటార్కిటికా వంటి కొన్ని ప్రాంతాల్లో తప్ప ప్రతి ఖండంలోనూ పాములు ఉన్నాయి. భారతదేశంలో సుమారు 250 జాతులు ఉన్నట్లు సమాచారం. ప్రమాదకరమైన పాముల విషయంలోనే జాగ్రత్తగా ఉండాలి. మిగిలినవాటి గురించి భయపడాల్సిన అవసరమేలేదని గ్రహించాలి. సరే! పాములను ఆహారంగా తీసుకొనే దేశాలు కూడా ఉన్నాయి. అది వేరే సంగతి! మిగిలిన దేశాలలోఎలా ఉన్నప్పటికీ, మన పురాణాల్లో, భారతీయ సంస్కృతిలో పాములను పరమ పూజనీయంగా భావించి, పూజించే సంస్కృతి ఎప్పటి నుంచో ఉంది. 'నాగారాధన' సింధూ నాగరికత కాలం నుంచి ఉందని ఆధునిక చరిత్ర చెబుతున్నప్పటికీ, పురాణాల ప్రకారం చూస్తేవేల సంవత్సరాల గతం ఉంది. భూగర్భంలో జీవించేవేల జాతులను సంరక్షించుకోవడం మానవజాతి కర్తవ్యం. నాగజాతితో తెలుగువారు పెనవేసుకున్న బంధంచాలా గొప్పది. మన పేర్లు, ఊర్లు, నాగులచవితి వంటి పండుగలే కాక, మన లిపికి – పాముల రూపాలకు పోలికలు ఉన్నాయని భాషాశాస్త్రవేత్తలు చెబుతూ ఉంటారు. పాములపై అవగాహన పెంచుకొనే దిశగా ముందుకు సాగుదాం.

# దేశవ్యాప్తంగా ఒకే తరహా విద్య ఉండాలి

మరోరెండు రోజుల్లో అంటే సెప్టెంబర్ 8న ప్రపంచ అక్షరాస్యతా దినోత్సవం జరుపుకుంటాం. అలాగే సెప్టెంబర్ 5న ఘనంగా గురుపూజోత్సవం జరుపుకున్నాం. ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించు కున్నాం. ఏటా ఈ రెండు పండగలను ఘనంగా నిర్వహించుకుంటున్నా విద్య విషయంలో మాత్రం ఏకాభిప్రాయసాధనకు రావడం లేదు. అలాగే విద్యారంగాన్ని పటిష్ఠం చేయాలన్న ఆలోచన గానీ, జాతీయ విద్యావిధానం తీసుకునిరావాలన్న సంకల్పం కానీ కానరావడం లేదు. దేశాన్ని కట్టి ఉంచడానికి, సమాజా న్ని, ప్రజలను ఒకే గొడుకు కిందకు తీసుకుని రావడానికి, ప్రాంతీయ అసమానతలను తొలగించడానికి కేవలం విద్య మాత్రమే దోహదం చేస్తుంది. అలాగే విద్యారంగానికి నిధులు కేటాయింపులు పెంచి ఏకీకృత విద్యావిధానం తీసుకుని రావాలి. మనదేశంలో అనేక విద్యావిధానాలు అమలవుతున్నారు. ఒక్కో రాష్ట్రం లో పదిరకాల విద్యావిధానాలు ఉన్నాయి. వీటన్నింటినీ సమీక్షించి, దేశవ్యాప్తంగా ఒకే తరహా విద్యా విధానం ఉండేలా చేయాల్సిన అవసరం ఉంది. కులానికో, మతానికో విద్యావిధానం కూడా సరికాదు. ఉపాధ్యాయులను నియమించి వారిని గౌరవించుకోవడమే గాకుండా పాఠశాల నుంచి ఉన్నత విద్య వరకు విద్యారంగాన్ని బలోపేతం చేసుకోవాలి. నిజానికి అక్షరాస్యతలో దేశం ఇంకా వెనకబడి ఉంది. వెనకబడిన ప్రాంతాలు, గిరిజనప్రాంతాలకు విద్య అందడం లేదు. ఉపాధ్యాయులను ఏటా సత్కరించుకుంటున్నా.. పాఠశాలలను బలోపేతం చేయడంలో కానీ, ఉపాధ్యాయనియామకాల్లో గానీ శ్రద్ధ తీసుకోవడం లేదు. ఉన్న స్కూళ్లను మూసేయడం, క్రమబద్ధీకరించడం చేస్తున్నారు. మారుమూల ప్రాంతా పిల్లలకు సైతం విద్యను నేర్పాలన్న లక్ష్యంతో ఏర్పాటుచేసిన స్కూళ్లను క్రమబద్ధీకరణ పేరుతో మూసేయడం పాలకుల దాష్టీకానికి నిదర్శనంగా చూడాలి. ప్రైవేట్ రంగంలో విద్యను ప్రోత్సహించి విద్యావ్యాపారానికి పాలకులే తోడ్పడడం దారుణం. ఒకేదేశం, ఒకే పన్ను, ఒకే చట్టం అంటున్న మోడీ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వం కూడా జాతీయ విద్యావిధానం అంటూ ప్రకటనలు గుప్పిస్తున్నా అది కూడా సాకారం కావడం లేదు. ఎక్కడవేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ప్రైవేట్ విద్యారంగం బలపడుతోందే తప్ప ప్రభుత్వ విద్యావిధానం పట్టాలకెక్కడం లేదు. దీనికితోడు స్కూళ్లలో ఉపాధ్యాయుల కొరతతో పాటు, సమస్యలు తిష్టవేసుకు న్నాయి. వీటిని పరిశీలించి పరిష్కరించాల్సిన పాలకులు విద్యారంగాన్ని చిన్నచూపు చూస్తున్నారు. విద్యారంగంలో మనం ముందుకు పోతున్నామని నాయకులు చెప్పింది నమ్మడానికి లేదు. స్కూళ్లు ప్రారంభమై నాలుగైదు మాసాలైనా ఉపాధ్యాయులు లేక నేటికీ తెరవని పాఠశాలలు కోకొల్లలు. గిరిజన ప్రాంతంలో ఉపాధ్యాయులు లేక అనేక స్కూళ్లు మూతపడి వున్నాయి. గిరిజన గ్రామాలకు నేటికీ రవాణా సౌకర్యం లేదు. వారికి కరెంట్ అంటే ఏమిటో తెలియదు. విద్యవైద్యం వారి దరికి చేరడం లేదు. కొన్నిచోట్ల ఉన్నత పాఠశాలలో ఇంగ్లీషు, లెక్కలు, భౌతిక శాస్త్రం, సామాన్య శాస్త్రాలకు సబ్జెక్టు టీచర్లు లేరు. రాష్ట్రం లోని కొన్ని వేల స్కూళ్లు 5 తరగతులకు కలిపి ఒకే ఒక్క ఉపాధ్యాయుడితో నడుస్తున్నాయి. నేటికీ అనేక పాఠశాలలకు పాఠ్యపుస్తకాలు అందడం లేదు.

# పిల్లల్ని పెంచడం ఇవ్వాళ పెద్ద సవాల్

ఎంత చదువుకున్నవారైనా, మేధావులైనా పిల్లల్ని పెంచడం దగ్గర బోల్తా కొడుతున్నారు. నిత్యం పిల్లలతో అంటిపెట్టుకుని వాళ్లకు మంచి చెడులు చెప్పే ఓపిక, తీరిక చాలామందికి ఉండటం లేదు. ఒకవేళ ఉన్నా పిల్లలు తాము చెప్పింది వినడం లేదని పైగా తిరగబడు తున్నారని తీసుకెళ్లి హాస్టళ్లలో వేస్తున్నారు. హాస్టల్స్ కూడా ఇవ్వాళ అన్ని రకాల సౌకర్యాలతో చాలా ఖరీదైనవిగా తయారయ్యాయి. పిల్లల్ని పూర్తిగా ఎయిర్ కండిషన్‌లో ఉంచి టయానికింత పౌష్టికమైన తిండి పెడుతూ, ఆట–పాటలు, ఆరోగ్యంతో పాటు చదువునూ నేర్పిస్తూ ఆధునిక ఆవాసాలుగా మారుతున్నాయి. పిల్లలు సైతం కొన్నాళ్లపాటు తమ సొంతిళ్లు ఇవేనేమో అని భ్రాంతి చెందే స్థాయిలో తల్లిదండ్రులకు దూరంగా ఉండిపోతున్నారు. ఇలాంటి పిల్లలు ఎక్కువమందిలో పాఠ్యపుస్తకాల జ్ఞానం తప్ప లౌకిక జ్ఞానం ఉండటం లేదు. అయితే తల్లిదండ్రులకు ఇదేమీ పట్టడం లేదు. ర్యాంకులు, మార్కులు తప్ప వాళ్లేమీ చూసే దశలో లేరు. వాళ్ల పిల్లలు ఈ పోటీ ప్రపంచంలో తట్టుకుని నిలబడి ఎంత వీలైతే అంత డబ్బు సంపాదించే యంత్రాలుగా మారుతున్నారా.. లేదా.. అన్నది ఒక్కటే లెక్కగా ఉంటోంది. ఇలాంటి సందర్భంలో 'చిన్నోడికి ప్రేమతో..' అనే ఇలాంటి ఒక ఉత్తరాల పుస్తకం కనబడ్డం ఎవరికైనా ఆశ్చర్యం కలిగిస్తుంది. తమ పిల్లల పట్ల బెంగను పెంచుతుంది. హాస్టల్‌లో ఉన్న పిల్లాడి పట్ల ఆప్యాయతతో వారానికి ఒకటి చొప్పున ఏకంగా ఆరేళ్ల పాటు తల్లి రాసిన ఈ ఉత్తరాల్లో కొన్ని విషయాలు కళ్లను తడిచేస్తాయి. ఒకసారి కాకపోయినా మరోసారి ఈ విషయాల్లో కొన్నింటినైనా తమ పిల్లలకు ఏదో ఒక సందర్భంలో తాము చెబుతున్నామా.. అని తమను తాము ప్రశ్నించుకునేలా చేస్తాయి. చుట్టూ గందరగోళ వాతావరణం ఉంది. పిల్లల్ని పెంచడం అనే సంగతి అలా ఉంచండి.. అసలు మనిషికే తానెలా బతకాలో తెలియడం లేదు. ఉత్తుత్తి ప్రచారాల



హోరులో ఏది మంచో ఏది చెడో తెలియక అందరూ గందరగోళంలో ఉన్నారు. ఇది ఒక అయోమయాల యుగం. ఈ సమయంలో పిల్లలకు దగ్గరుండి ఇంత సరైన జ్ఞానం ఇవ్వడానికి మించిన బృహత్తర కార్యక్రమం తల్లిదండ్రులకు ఏముంటుంది? కారణాలు ఏవో తెలీదు. పిల్లాడిని హాస్టల్‌లో చేర్చాలి. చేర్చింది. తాను వృత్తిరీత్యా డాక్టరు. నిత్యం బిజీ. ఎంత పనిలో ఉన్నా పిల్లాడి పెంపకం పట్ల బెంగ. కానీ ఏం చేయగలదు. ఇలాంటి పరిస్థితిలో తానేం చేయగలదో ఈ పుస్తకంలోని ఉత్తరాల ద్వారా నిరూపించారు రచయిత్రి డా.ఎ. విజయలక్ష్మి. నిజానికి దూరంగా ఉన్న పిల్లలకు పెద్దలు పలు సుద్దులతో ఉత్తరాలు రాసే ప్రక్రియ అంత కొత్తేమీ కాదు. గతంలో మనకు జైలు నుంచి కూతురు ఇందిరకు ఉత్తరాలు రాసిన నెహ్రూ గురించి తెలుసు. అలాగే అబ్రహం లింకన్ రాసిన ఉత్తరాల గురించి తెలుసు. అయితే ఆ ప్రక్రియను ఇలా సమర్థవంతంగా ఇప్పుడిలా ఈ ఆధునిక యుగంలో ఉపయోగించు కోవచ్చని తెలియడంలోనే రచయిత్రి విజయం ఉంది. సెల్‌ఫోన్లు వచ్చాయి. వాయిస్ రికార్డులు వచ్చాయి. వాట్సప్ మెసేజులు, మెయిల్స్ వచ్చాయి. కమ్యూనికేషన్ రంగంలో ఎంత విప్లవం వచ్చినా ఇలాంటి సందర్భంలో దూరంగా ఉన్న పిల్లాడికి ఒక తల్లి రాసే ఉత్తరం ఇచ్చే హాయి ఇంకోటి ఏదీ ఇవ్వలేదని నిరూపిస్తుంది ఈ పుస్తకం. ఈ పుస్తకం ఇటు పిల్లలకు జ్ఞానాన్ని, పెద్దలకు కర్తవ్యనిర్దేశాన్ని ఇవ్వడమే కాదు అటు బాలసాహిత్యానికి కూడా చాలా ఉపకారం చేసింది. ఇవ్వాళ చూపిద్దామంటే పిల్లలకు తెలుగులో ఒక మంచి సినిమా ఉండటం లేదు. చదివిద్దామంటే పంచతంత్రం, తెనాలి రామకృష్ణ, ఈసఫ్ కథలు వంటి వాటి దగ్గరే ఆగిపోవాల్సి వస్తోంది. ఈ తరం పిల్లల ఆసక్తికి, ఆలోచనకు తగ్గట్టు సరైన తర్కంతో, సందర్భానుసారం కర్తవ్య బోధ చేసే సాహిత్య సృజన జరగడం లేదు. ఆ లోటును ఈ పుస్తకం తీరుస్తుంది. హాయ్ చిన్నూ, హాయ్ బంగారం, హాయ్ చిన్నోడా, హాయ్ చిన్నులూ అంటూ మొదలయ్యే ఉత్తరాలన్నీ కేవలం నాలుగైదు పేరాలతో చాలా సరళమైన భాషలో, అవసరమైన పదాలతో, అవసరమైన విషయాలను, అవసరమైనంత వరకే చెప్పి ముగుస్తాయి. చివర్లో 'ప్రేమతో.. అమ్మ' అని చదవడంతోనే అక్షరాల నిండా అమ్మతనం పరుచుకుని మనసు పరిమళిస్తుంది. పుస్తకంలో రచయిత్రి కొడుకు చిన్నూకే కాదు ఎవరు చదివినా వారికి తమ అమ్మ గుర్తుకొస్తుంది. ఈ పుస్తకం బాలసాహిత్యంలో గొంతెండుతున్న మనుషులకు ఒక నీటి చుక్క జాడ చెప్పడం వంటిది. జహీరాబాద్‌లో డాక్టర్‌గా ఉంటూ తమ పిల్లాడితోపాటు ఇతర పిల్లల కోసం కూడా నిరంతరం సారస్వత, వైజ్ఞానిక రంగాల్లో కృషి చేస్తున్న డా. ఏ. విజయలక్ష్మి అభినందనీయురాలు.

**సేనాధిపత్యం రమేష్**

# పాత్రలకు జీవం పోసిన అద్భుత నటి భానుమతి

భారతదేశం గర్వంచదగ్గ నటీమణుల్లో భానుమతి రామకృష్ణ ఒకరు. నటిగా, గాయనిగా, రచయితగా, నిర్మాతగా, సంగీత దర్శకురాలిగా, దర్శకురాలిగా ఆమె అందుకున్న శిఖరాగ్రాలు అనితరసాధ్యమైనవి. ఏడు దశాబ్దాలు ఆమె సినీకళామతల్లికి చేసిన సేవలు అజరామరం. అనన్య సామాన్యం. "చలనచిత్ర ధరిత్రి చరిత్ర ముఖపత్రాన్ని గర్వకారణాల తోరణాలతో అలంకరించడానికి అక్షరక్రమాన పేర్లు ఎన్నికచేస్తే 'బి' శీర్షిక కింద ఉండే మొట్టమొదటి పేరు ఆమెది. కేవలం పురుషులకే సాధ్యం అయిన సినీ సాంకేతిక నైపుణ్యంలోనూ ప్రావీణ్యం సంపాదించి నటిగా, గాయనిగా, దర్శకురాలిగా, నిర్మాతగా, రచయితగా, సంగీత దర్శకురాలిగా విభిన్న కోణాలను స్పృశిస్తూ సాటి లేని మేటి తెలుగు కళాకారిణిగా ఎదిగిన ప్రజ్ఞాశాలి భానుమతి. 1925వ సంవత్సరం సెప్టెంబర్ 7వ తేదీన.. ప్రకాశం జిల్లా, ఒంగోలులోని దొడ్డవరం గ్రామంలో భానుమతి జన్మించారు. హీరోయిన్లుగా ఆడవారి వేషాలు కూడా మగవారే వేసే ఆ రోజుల్లో ధైర్యం గా నేనున్నానంటూ కేవలం 13 సంవత్సరాల ప్రాయంలో ఇంట్లో సనాతన కట్టుబాట్లను ఎదిరించి, సంప్రదాయ సంగీత కళాకారుడైన తండ్రి బొమ్మ రాజు వెంకటసుబ్బయ్యను ఒప్పించి సినిమాలలో వేషం కట్టారు. తండ్రి స్ఫూర్తితో తాను కూడా సంప్రదాయ సంగీతాన్ని, నృత్యాన్ని నేర్చుకుని అపార సంగీత జ్ఞానాన్ని సముపార్జించారు. సి.పుల్లయ్యగారు 'వరవిక్రయం' (1939) సినిమాలో ఆమె "స్వాతంత్ర్య మేలేదా స్త్రీ జాతికి" అన్నపాట, "జాతికి ఈ సూత్రంబె" అన్న పాట పాడారు. ఆ పాటలు ఆ రోజుల్లో ఇంటింటా మార్మోగాయి. సినిమా విజయం సాధించింది. సి.పుల్లయ్య తర్వాత తీసిన 'మాలతి మాధవమ్' (1940)లో ఆమెకు నాయిక పాత్ర ఇచ్చారు. ఆ చిత్రం పరాజయం పొందినా ఆమె వెనుకడుగు వేయలేదు. 'ధర్మపత్ని', 'భక్తిమాల' సినిమాలు వచ్చాక, 'కృష్ణప్రేమ' (1943) వచ్చింది. ఈ 'కృష్ణప్రేమ' రామకృష్ణ ప్రేమగా మారింది. అంటే ఆ సినిమాకి సహాయ దర్శకుడిగా పని చేసిన రామకృష్ణారావుని భానుమతి ఇష్టపడి 1943, ఆగష్టు 8వ తేదీన వివాహం చేసుకున్నారు. వీరిద్దరి ఏకైక కుమారుడు భరణి. ఆయన పేరుమీదనే 'భరణి' సంస్థను స్థాపించిన ఆ దంపతులు అనేక అపూర్వ చిత్రాలను అందించారు. చిత్రాల్లో ఆమె హీరోతో సమానమైన పాత్రలనే ఒప్పుకునేవారు . ఆమెకు కుండబద్దలు కొట్టినట్లు మాట్లాడడం అలవాటు. దానిని అందరు తల పొగరు అనుకునేవారు. అయినా ఆమె చలించే



వారు కారు. బి.ఎన్.రెడ్డి 'స్వర్గసీమ' (1946)తో భానుమతి, గొప్పనటిగా ప్రశంసలు పొంది, 'స్టార్'గా ఎదిగారు. దక్షిణ రాష్ట్రాల్లో 'స్వర్గసీమ' విజయశంఖం మ్రోగించడంతో, భానుమతి కీర్తిపతాకం మింటికెగసింది. 'స్వర్గసీమ'లోని ఆమె పాత్ర అమాయకురాలైన కూచిపూడి నాట్యకత్తె. ఈ పాత్రలోని దశలు భానుమతి నటనా శక్తికి గీటురాళ్లు. సహజంగా సంభాషణలు చెప్పడంతో, పాడడంలో ఆమెకి ఆమే సాటి అని ఈ చిత్రం ద్వారా ఆమె నిరూపించుకున్నారు. భానుమతి మధురమైన గాయని. ఆమె కంఠం సుడులు, చక్రాలూ తిరిగినట్టు పలుకుతుంది. ఆమెని అనుసరిస్తూ పాడడం తేలికైన విషయం కాదు. భానుమతి వేరెవరికీ ప్లేబాక్ పాడలేదు. తనకెవరూ పాడలేదు. అయితే 'చండీరాణి' హిందీలో మాత్రం సంధ్యకి భానుమతి గాత్రం వినిపిస్తుంది. ఆమెలో మంచిహాస్యం, వ్యంగ్యం, చమత్కారం వున్నాయి. అవన్నీ కలగలిపి ఆమె 'అత్తగారి కథలు' రాశారు. అవి బహుళ ప్రసిద్ధి పొందాయి. ఆ రచనకు ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ పురస్కారం లభించింది. 'విప్రనారాయణ'కు సాలూరు రాజేశ్వరరావు సంగీత దర్శకుడయినా, భానుమతి– 'సంగీత పర్యవేక్షణ' అంటూ తనపేరు వేసుకున్నారు. తాను పాటలకి స్వర కల్పన చేసినా, రికార్డింగ్ మాత్రం సత్యం చేతా, వేణు చేతా చేయించారు. ఆమె నటనా ప్రతిభకు గుర్తింపుగా పద్మశ్రీ (1966) పద్మభూషణ్ (2000) 1975లో ఆంధ్ర యూనివర్సిటీ డాక్టరేట్ పురస్కరాలు అందుకున్నారు. భానుమతి మూడుసార్లు జాతీయస్థాయి ఉత్తమనటిగా అవార్డులు అందుకున్నారు. తమిళనాట కూడా ఆమె చిత్రాలు విజయదుందుభిని మోగించాయి. అప్పట్లో తమిళనాడు ముఖ్యమంత్రి అన్నాదురై భానుమతికి 'కలైమామణి' బిరుదును ఇచ్చి సత్కరించడం విశేషం. తమిళనాట ఆమెను అష్టావధానిగా పిలిచేవారు. ఎందుకంటే అప్పటికే భానుమతి నటిగానేగాక, తన పాత్ర కు తానే పాటలు స్వయంగా పాడుకునేవారు తన కొడుకు భరణిపేరుతో రామకృష్ణ దర్శకత్వంలో చిత్రనిర్మాణం ఆరంభించి 'రత్నమాల', 'లైలామజ్ను', 'ప్రేమ', 'చండీరాణి', 'చక్రపాణి', 'విప్రనారాయణ', 'చింతామణి', 'వరుడు కావాలి', 'బాటసారి', 'వివాహబంధం', 'గృహలక్ష్మి', 'అంతా మనమంచికే', 'విచిత్ర వివాహం', 'అమ్మాయి పెళ్లి', 'మనవడికోసం' 'రచయిత్రి', 'ఒక నాటి రాత్రి' 'భక్త ధ్రువ–మార్కండేయ' తదితర చిత్రాలు నిర్మించారు. 'చండీరాణి'ని మూడు భాషల్లో నిర్మించారు. భాను మతే డైరెక్టు చేశారు. అలా తెలుగులో మొదటి దర్శకురాలుగా పేరు తెచ్చుకున్నారు. 'వరుడు కావాలి', 'అమ్మాయిపెళ్లి', 'మనవడి కోసం', 'రచయిత్రి', 'ఒకనాటి రాత్రి', 'భక్తధ్రువ–మార్కండేయ' చిత్రాలకి కూడా ఆమెనే దర్శకత్వం వహించారు. దాదాపు 200కు పైగా చిత్రాలలో నటించిన భానుమతి మూడు తరాల నటులతో పనిచేసిన ఆమె ఎన్టీఆర్ కుమారుడు బాలకృష్ణతో "మంగమ్మ గారి మనవడు" చిత్రంలో నటించడమేగాక, ఆ చిత్రంలో టైటిల్ రోల్‌ను కూడా పోషించారు. తన బహుముఖ ప్రజ్ఞా విశేషాలతో ఎన్నో సాధించి, ఎందరికో ఆదర్శంగా నిలిచిన భానుమతీ రామకృష్ణ 2005వ సంవత్సరం, డిసెంబర్ 24వ తేదీన చెన్నైలోని తన స్వగృహంలో శాశ్వతంగా కన్నుమూశారు. ఆ మహానటి అనంత దూరాలకు వెళ్లిపోయినా.. ఆమె గళం నుంచి జాలువారిన గీతాలు, చేసిన చిత్రాలు ఎప్పటికీ అజరా మరంగా నిలిచే ఉంటాయి.

**దాసరి దుర్గా ప్రసాద్**

## సాహితీ దిగ్గజం ప్రసిద్ధ సినీ గేయ రచయిత' లలిత గీతాల

# రచయిత' కీర్తి' శే" డాక్టర్ వడ్డేపల్లి కృష్ణ

ప్రముఖ సాహితీవేత్త' ప్రసిద్ధ సినీ గేయ రచయిత' లలితగీతాల రచయిత' డాక్టర్' వడ్డేపల్లి కృష్ణ పేద చేనేత కుటుంబం సిరిసిల్లలో జన్మించారు. హైదరాబాద్ నాగోల్లో స్థిరపడ్డారు. నిమ్స్ చికిత్స పొందుతూ హాస్పిటల్లో మరణించారు. ఆయన రెండు రోజుల క్రితమే తెలుగు సినీ రచయితల సంఘం జీవన సాఫల్య పురస్కారంతో సత్కరించబడ్డారు. ఆకాశవాణి' దూరదర్శన్ వారు రాసిన అసంఖ్యాక లలితగీతాలుప్రసారమైనాయి. నృత్య రూపక రచయిత వడ్డేపల్లి కృష్ణ 40 పైగా నృత్య రూపకాలు రచించారు. అమెరికాలో ఏటా జరిగే "తానా" సభలకు స్వాగత సంగీత నృత్య రూపకాలు అందించారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర వడ్డేపల్లి కృష్ణ తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత జయ జయహే తెలంగాణ పాటతో ఆయన పేరు మార్మోగింది. సామాజిక కథా రచయిత వడ్డేపల్లి కృష్ణ కవిగా ఎన్నో నాటికలు రచించాడు. 1970బి1996 మధ్యకాలంలో ఆనాటి సామాజిక స్థితిగతుల కు అద్దం పడుతూ కథలు నాటకాలు రచించాడు. వడ్డేపల్లి కృష్ణ నటనా కౌశలంవడ్డేపల్లి కృష్ణ పాఠశాల స్థాయిలో బాల్యంలో అనేక నాటకాలలో నటించాడు. నాటకాలు రచించాడు. రంగస్థలానికి మంచి పరిచయమైన నటుడు. స్కూల్ చదివే రోజుల్లో "ఏడు సున్నాలు ' పిచ్చిరాజు 'ఇంటర్వ్యూ 'లవ్ మ్యారేజ్ 'పెటెంట్ మందు' మొదలైన నాటకాల్లో హీరోగా మరియు కర్ణుడిగా' అశ్వద్ధామగా' 'కట్ట బ్రహ్మన గా' పోతనగా' "మొన్నగు పాత్రల్లో ఏకపాత్రాభినయాల్లో నటించి రాణించాడు. ఎన్నో అవార్డులు పొందాడు. చదువులో రచనలో రాణించాడు వడ్డేపల్లి కృష్ణ వడ్డేపల్లి కృష్ణ చదువుతోపాటు 'గేయ రచనలతో నాటక రచనలతో కూడా రాణించాడు ."అల్లూరి సీతారామరాజు"' కట్ట బ్రహ్మన' "సంఘం చెప్పిన శిల్పం' "క్షీరసాగర మథనం" 'మొదలగు నాటకాలకు సన్నివేశాల కనుగుణంగా గీతాన్ని రచించడంతోపాటు ముఖ్యపాత్ర పోషించి ప్రేక్షకుల ను చైతన్య పరిచారు. వడ్డేపల్లి కృష్ణకు గుర్తింపు తెచ్చిన నాటకాలువడ్డేపల్లి కృష్ణ 1976 లో రచించిన " వెలుగు వచ్చింది" ఇది వెట్టిచాకిరికి ముగింపు చెప్పే సందేశాత్మక నాటకం. తెలంగాణ మాండలికంలో రాసిన మొదటి నాటిక ఇది. మొదటిసారి సిరిసిల్ల "రాజేశ్వర్ టాకీస్ లో"



ప్రదర్శించబడింది. తర్వాత కరీంనగర్' కోరుట్ల లో జరిగిన నాటక పోటీల్లో బహుమతి పొందింది. భాగ్యనగర్" నాటకం " 2017 2018 లలో అనేక మార్లు ప్రదర్శితమై ప్రశంసలు పొందింది."నాటిక ఉద్యోగపర్వం' పొదుపు జీవితాలకు వెలుగునిస్తుందని తెలియజేస్తూ రచించిన నాటికం "ముందు చూపు"కులతత్వాన్ని నిరసించిన వడ్డేపల్లి కృష్ణకులాల అడ్డు తెరలు తొలిగించాలనే ఉద్దేశంతో రచించిన "అడ్డుతెరలు" నాటకం చదువుల విలువను తెలియజేస్తూ దూరదర్శన్ కు రాసిన నాటిక "చదువు బాట"బార్య భర్తల మధ్య వచ్చే గొడవలు " మంచుతెరలు"మొదలగు సందేశాత్మక రచనలు చేయడంలో కృష్ణ సామాజిక సంస్కరణ వాద సాహిత్యంలో దిట్ట. సి'నా'రే స్ఫూర్తితో సినీ పరిశ్రమలోకి ప్రవేశంవడ్డేపల్లి కృష్ణకు సి'నా'రె రచనలు అంటే ప్రాణం. ఆయన స్ఫూర్తితో సినీ పరిశ్రమలోకి అడుగు పెట్టారు. భానుమతి దర్శకత్వం వహించిన" రచయిత్రి" సినిమాలో వడ్డేపల్లి కృష్ణ మొదటి పాట రాశారు. ఆలస్యంగా విడుదల కావడంతో పిల్ల జమిందార్ మొదటి సినిమాగా చరిత్రలో రికార్డయింది. దాదాపు 200 పైగా పాటలు రాశారు .లలిత సంగీతంలో వచ్చిన మార్పుల మీద పరిశోథన చేసి ఉస్మానియా యూనివర్సిటీ నుండి పి' హెచ్ 'డి పట్టా పొందారు. అవార్డులువడ్డేపల్లి కృష్ణ దర్శకత్వంలో బతుకమ్మ ' రామప్ప ' "రమణీయం "లఘు చిత్రాలకు" నంది అవార్డులు వచ్చాయి. 1992 బాలల మీద రాసిన "చిరు గజ్జెలు"అనే గేయానికి బాల సాహిత్య పురస్కారం వచ్చింది . ఈ గేయాన్ని మహారాష్ట్ర ప్రభుత్వం నాలుగో తరగతిలో పాఠ్యాంశంగా చేర్చింది. వడ్డేపల్లి కృష్ణ రాసిన "విశ్వ కళ్యాణం" బెంగాలీ భాషలోకి తర్జుమా అయింది. వడ్డేపల్లి కృష్ణఅకాల మరణం తెలుగు సాహిత్యానికి తీరని లోటు. ఒకపక్క లలిత గేయాలు మరోపక్క సినిమా పాటలతో పాటు అనేక నృత్యం నాటకాలు రచించిన సాహితీవేత్త బలగం సినిమాలో నటించి ప్రేక్షకుల గుండెల్లో సుస్థిర స్థానం పొందిన కళాకారుడు. వడ్డేపల్లి కృష్ణ సిరిసిల్లలో జన్మించి పోస్టల్ శాఖలో వివిధ హోదాల్లో ఉద్యోగ బాధ్యతలను విజయ వంతంగా నిర్వహించి ఉత్తమ పోస్టల్ అధి కారిగా అవార్డులను అందుకున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ పథకాన్ని ప్రచారం చేసిప్రజలముంగిట్లోకి పొదుపు ప్రాముఖ్యతను విస్తృత పరచడంలో విశేషమైన సేవలు చేశారు. వడ్డేపల్లి కృష్ణ ఆలిండియా రేడియోలో పలు ప్రభుత్వ ప్రగతి పథకాల మీద పాటలు రాసి పాడి ప్రజలను చైతన్య పరచడంలో నృత్య నాటకాలను రచించారు. వడ్డేపల్లి కృష్ణ మరణం పట్ల బాధాతప్త హృదయంతో సాహితీ వేత్తలువారి అకాల మృతికి సంతాపాన్ని శ్రద్ధాంజలి ఘటిస్తువారి ఆత్మకు శాంతి చేకూరాలని వడ్డేపల్లి కృష్ణ ఆశయాల సాధనకు కృషి చేయడమే నిజమైన నివాళి.

**నేదునూరి కనకయ్య**

# వరద బాధితుల సేవలో ఫీనిక్స్ గ్రీన్ వ్యాలీ

- మంగళాపురం, సీతారాంపురం గ్రామాల్లో పాల సేకరణ
- ముంపు ప్రభావిత ప్రాంతాల్లోని ప్రజలకు నిరంతర సాయం
- పాలు, ఆహారం, తాగునీరు అందజేత
- పాల సేకరణకు రెండు గ్రామాల ప్రజల సహకారం అభినందనీయం
- ఫీనిక్స్ గ్రీన్ వ్యాలీ సీఎండీ నాగ భాస్కరరావు మానికొండ





**విజయవాడ, సెప్టెంబర్ 6 (ఆంధ్రపత్రిక) :** వరద ప్రభావిత ప్రాంతాల్లోని ప్రజలకు ఫీనిక్స్ గ్రీన్ వ్యాలీ సంస్థ నిరంతర సహాయం అందిస్తోంది. వరద తాకిడితో సర్వస్వం కోల్పోయిన వారికి కనీస అవసరాలైన ఆహారం, తాగునీరు అందజేస్తున్న ఫీనిక్స్ గ్రీన్ వ్యాలీ సంస్థ.. తమ సేవలకు కొనసాగింపుగా, రూరల్ మండల పరిధిలోని రెండు గ్రామాల నుంచి పాలను సేకరించి వరద బాధితులకు ఉచితంగా పంపిణీ చేసింది. ఫీనిక్స్ గ్రీన్ వ్యాలీ సీఎండీ నాగ భాస్కరరావు మానికొండ సారథ్యంలో ఆ సంస్థ ప్రతినిధులు మంగళాపురం, సీతారాంపురం గ్రామాల్లోని పాడి రైతుల ఇళ్లలు వెళ్లి.. వరద బాధితుల సహాయార్థం పాలను సేకరించారు. ఫీనిక్స్ గ్రీన్ వ్యాలీ ప్రతినిధుల అభ్యర్థనకు గ్రామస్తుల నుంచి విశేష స్పందన లభించింది. దాదాపు 200 లీటర్ల పాలను గ్రామస్తులు ఉచితంగా అందించగా, మరో 350 లీటర్ల పాలను ఫీనిక్స్ గ్రీన్ వ్యాలీ సంస్థ కొనుగోలు చేసింది. మొత్తం 550 లీటర్ల పాలను అర లీటరు ప్యాకెట్లుగా చేసి, రాజీవ్ నగర్, కండ్రికల్లోని వరద బాధితులకు శుక్రవారం నాడు ఉచితంగా పంపిణీ చేశారు. అంతేకాకుండా, వందలాది మంది బాధితులకు అల్పాహారం అందించారు. మూడు ట్యాంకర్ల ద్వారా ముంపు ప్రభావిత ప్రాంతాల ప్రజలకు మంచినీటిని సరఫరా చేశారు. ఫీనిక్స్ గ్రీన్ వ్యాలీ సీఎండీ నాగ భాస్కరరావు మానికొండ ఈ సందర్భంగా మాట్లాడుతూ.. వరద బాధితులకు అవసరమైన పాలను అందించాలనే లక్ష్యంతో, మంగళాపురం, సీతారాంపురం గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి పాల సేకరణ జరిపామని చెప్పారు. తమ అభ్యర్థనకు గ్రామస్తుల నుంచి విశేష స్పందన లభించిందని, వరద బాధితులకు సేవలందించేందుకు రెండు గ్రామాల ప్రజలు అందించిన సహకారం అభినందనీయమని అన్నారు. వరద బాధితులకు తమ సంస్థ ద్వారా నిరంతర సేవలందిస్తున్నామని, ముంపు ప్రాంతాల్లో సాధారణ స్థితి నెలకొనేంత వరకు సేవా కార్యక్రమాలను కొనసాగిస్తానని తెలిపారు. అనుకోని విపత్తుతో సర్వం కోల్పోయిన వారిని ఆదుకునేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని నాగ భాస్కరరావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఫీనిక్స్ గ్రీన్ వ్యాలీ మార్కెటింగ్ ప్రతినిధులు, రెండు గ్రామాల నాయకులు, యువకులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధికి
# రూ.2లక్షలు విరాళం

### ఆదర్శం శ్రీ తేలప్రోలు బాపనయ్య విద్యా ధర్మనిధి ట్రస్ట్ సేవాభావం



**విజయవాడ, సెప్టెంబర్ 6 (ఆంధ్రపత్రిక) :** అకాల వర్షాలు, వరదలతో అతలా కుతలమైన రాష్ట్ర ప్రజలను ఆదుకునేందుకు తమ వంతు సామాజిక బాధ్యతగా విజయవాడ భావన్నారాయణ వీధిలోని శ్రీ తేలప్రోలు బాపనయ్య విద్యా ధర్మ నిధి ట్రస్ట్ పక్షాన ముఖ్య మంత్రి సహాయ నిధికి రూ.2లక్షలు విరాళం అందించింది. మాటలకందని విపత్తు సమయంలో ముఖ్యమంత్రి అందించిన సహాయం, చైతన్యవంతమైన కృషి గొప్ప రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ చరిత్రలో నిలిచిపోతుందని మేనేజింగ్ ట్రస్టీ తేలప్రోలు జైరాం ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా విరాళం చెక్కును రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి సంయుక్త కార్యదర్శి మైలవరపు కృష్ణ తేజకు శుక్రవారం అందజేశారు. కార్యక్రమంలో ట్రస్ట్ ప్రతినిధులు పలువురు పాల్గొన్నారు.

## పూడిక తీత పనులు పరిశీలించిన
# గోపు సత్యనారాయణ



**మచిలీపట్నం సెప్టెంబర్ 6 (ఆంధ్రపత్రిక) :** మచిలీపట్నం మండలం మరిదిబ్బలో తెలుగు దేశం నాయకులు వాలిశెట్టి తిరుమలరావు ఆధ్వర్యంలో జేసీబీ సహాయంతో జరుగుతున్న పనులను మేకవానిపాలెం నుండి తాళ్లపాలెం డ్రెయిన్ వరకు వెళ్లు మురుగు కాల్వ పూడిక తీత పనులను కృష్ణా జిల్లా తెలుగురైతు అధ్యక్షులు గోపు సత్యనారాయణ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పక్షం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు కూటమి నాయ కులు ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఎక్కడికక్కడ సహాయక చర్యల్లో పాల్గొనటంతో ప్రజలు కష్ట కాలంలో కూడా ఆనందంగా ఉన్నారన్నారు. ఈ పర్యటన లో నాయకులు కుంచె నాని, లంకే శేషగిరి, తలారి సోమశేఖర్, సిరివెళ్ళ సాంబశివరావు, వన్నెంరెడ్డి బాబురావు, లంకే హరి, తదితరులు పాల్గొన్నారు.

## వెలుగు ఫౌండేషన్ మట్టి వినాయక ప్రతిమలు పంపిణీ



**మచిలీపట్నం సెప్టెంబర్ 6 (ఆంధ్రపత్రిక) :** పర్యావరణాన్ని పరిరక్షించాలని సంకల్పంతో వినాయక చవితి పండుగ సందర్భంగా ప్రతి ఏటా వెలుగు ఫౌండేషన్ అధ్యక్షులు చందమామ బాబు ఆధ్వర్యంలో మట్టి గణపతి ప్రతిమలు స్థానిక రైతు బజారు దగ్గర ఉచితంగా పంపిణీ నిర్వహించారు. ప్రస్తుత సమాజంలో ఇప్పటికే వాతావరణం కాలుష్యం విషపూరకాలతో చిక్కుకుపోయి అనేక రోగాల బారిన పడి సతమతమవుతున్నామని ప్రతి ఒక్కరిలో మార్పు రావాలని పర్యావరణ కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యతని అని ఈ సందర్భంగా అవగాహన కల్పించారు. ప్రజలందరూ మట్టి వినాయకుడిని ప్రతిష్ఠించేందుకు ముందుకు రావాలని అలాగే ప్రభుత్వాలు అధికారులు ఎందుకు అవగాహన కల్పించాలని ఈ సందర్భంగా చందమామ బాబు తెలిపారు మట్టి గణపతిని పూజించండి పర్యావరణాన్ని పరిరక్షించండి అంటూ ప్లే కార్డ్ లు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఫౌండేషన్ సభ్యులు పుప్పాల హరి రామకృష్ణ, టి వాసు, ఎం. మహాలక్ష్మి, కె.మాధురి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు మైత్రీ ఫౌండేషన్ చేయూత



**మచిలీపట్నం సెప్టెంబర్ 6 (ఆంధ్రపత్రిక) :** వరద బాధితులకు మైత్రి ఫౌండేషన్ చేయూతనందించి నిత్యావసర సరకుల పంపిణీ చేసింది. ఇటీవల కురిసిన భారీ వర్షాల వరదల వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్న విజయవాడ నగర ప్రజల సహాయార్థం నగరం నుండి మైత్రీ ఫౌం డేషన్ ఆధ్వర్యంలో సుమారు 150 కుటుం బాలకు సరిపడా 75 వేల రూపాయల విలువ గల నిత్యవసర సరుకుల కిట్స్ వితరణ చేయడం జరిగింది. ఫౌండేషన్ పిలుపు మేరకు దాతల సహకారంతో బృందంగా బయలుదేరి విజయవాడ నగరంలోని సింగ్ నగర్ ప్రాంతంలో 4 అడుగుల లోతు నీటిలో వెళ్లి బాధిత కుటుంబాలకు నిత్యావసర సరుకులు అందించారు. ఈ కార్యక్రమం లో స్టార్ విద్యాసంస్థల చైర్మన్ శ్రీరాం పాల్గొని పచ్చ జెండా ఊపి వాహనాలను ప్రారంభించడం జరిగింది. మైత్రీ ఫౌండేషన్ ద్వారా వరద బాధితులకు చేస్తున్న సేవలు అనన్య సామాన్యం అని కొనియాడారు. ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో ప్రతీ ఒక్కరూ కూడా తమకు తోచిన విధంగా సహాయసహకరాలు అందించాలని కోరారు. మైత్రీ ఫౌండేషన్ అద్యక్షులు వేణు కుమార్, గౌరవ అధ్యక్షులు వరప్రసాద్, కార్యదర్శి రాధాకృష్ణ, సహకార్యదర్శి రమాదేవి, సభ్యులు కనకరాజు, ప్రసాద్, దీప్తి, వక్కటి రమాదేవి, నీలపాల ఫణి, అనిల్, శేషు తదితరులు పాల్గొన్నారు.

# బహుభాషను ప్రోత్సహించండి
## జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ

### వయోజన విద్య ఆధ్వర్యంలో కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ గోడ పత్రిక ఆవిష్కరణ



**మచిలీపట్నం సెప్టెంబర్ 6 (ఆంధ్రపత్రిక) :** సెప్టెంబర్ 8 ఆదివారం నాడు అంతర్జాతీయ అక్షరాస్యతా దినోత్సవం సందర్భంగా కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ కలెక్టరేట్ లో వారి ఛాంబర్‌లో బహుభాషా విద్యను ప్రోత్సహించుట, పరస్పర అవగాహన, శాంతి కోసం అక్షరాస్యత లోగోతో కూడిన గోడ పత్రికను యునెస్కో పిలుపుమేరకు ఆవిష్కరించారు. అందరూ చదవాలి, అందరూ ఎదగాలి అని అక్షరాస్యత కలిగిన దేశం సుసంపన్నంగా ఉంటుందని, కృష్ణాజిల్లాలో నూరు శాతం అక్షరాస్యత సాధించే దిశగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని శాంతి, సౌఖ్యం, సౌభాగ్యము అక్షరాస్యత ద్వారా పెంపొందుతాయని, ప్రతి ఒక్కరూ బహుభాషను ప్రోత్సహించాలని బాలాజీ అన్నారు. వయోజన విద్య ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించుకోవడం శుభదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ హాజీ బేగ్, సిబ్బంది పాల్గొన్నారు.

# వరద బాధితులకు నైబర్ ఫౌండేషన్ వితరణ





**విజయవాడ, సెప్టెంబర్ 6 (ఆంధ్రపత్రిక) :** విజయవాడలో జరిగిన వరదలలో నిరాశ్రయులకు కాకినాడకు చెందిన నైబర్ ఫౌండేషన్ ఆహార పదార్థాలు, దుప్పట్లు పంపిణీ చేశారు. గాజుల పేట, వై ఎస్ ఆర్ కాలనీ 1, మరియు 2 లలో పేదలకు, మరియు ఫెర్రీ ప్రాంతంలో సర్వం నష్టపోయిన పేదలకు తమ వంతుగా ఆహార పదార్థాలతో పాటు, దుప్పట్లు వితరణ గావించారు. సుమారు 2500 మందికి సహాయం చేసినట్లు ఫౌండేషన్ అధ్యక్షులు ఎం.సూర్యారావు తెలిపారు. ఇందుకోసం రూ. 4లక్షల50 వేలు ఖర్చు చేసినట్లు వివరించారు. ఈ సందర్భంగా సూర్యారావు మాట్లాడుతూ విజయవాడ నగర ప్రజలకు ప్రభుత్వం చేస్తున్న సహాయక చర్యలను అభినందించారు. సహకరించిన నైబర్ ఫౌండేషన్ సబ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సెక్రెటరీ కె.అబ్రహం లింకన్, ట్రేజరెర్ కె.మోజెస్ కుమార్, పి.రాజు, కె.డేవిడ్ రాజు, బి.సి.హెచ్.కోటేశ్వరరావు, రమేష్ మరియు ఇబ్రహీంపట్నం ప్రసాద్రావు నగర్ కు చెందిన యువకులు పాల్గొన్నారు.

## సంతూర్ స్కాలర్‌షిప్ ప్రోగ్రామ్ 2024 కోసం
# దరఖాస్తుల స్వీకరణ

**విజయవాడ, సెప్టెంబర్ 6 (ఆంధ్రపత్రిక) :** విప్రో కన్స్యూమర్ కేర్, విప్రో కేర్స్‌ల చొరవతో సంతూర్ స్కాలర్‌షిప్ ప్రోగ్రామ్ ఇప్పుడు 2024 విద్యా సంవత్సరానికి దరఖాస్తులను స్వీకరిస్తోందనీ సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. 12వ తరగతి పూర్తి చేసిన తర్వాత ఉన్నత విద్యను అభ్యసించడానికి అవసరమైన ఆర్థిక సహాయాన్ని అందించడం ద్వారా వెనుకబడిన ఆర్థిక నేపథ్యాల యువతులకు సాధికారత కల్పించేందుకు ఈ కార్యక్రమం రూపొందించబడిందన్నారు. ఈ సంవత్సరం, సంతూర్ స్కాలర్‌షిప్ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్నాటక మరియు ఛత్తీస్‌గఢ్ అంతటా 1,500 అర్హతగల బాలికలకు మద్దతు ఇస్తుందన్నారు. స్కాలర్‌షిప్ ట్యూషన్ ఫీజులు, ఇతర యాదృచ్ఛిక ఖర్చులను ఇది కవర్ చేస్తుందన్నారు. తద్వారా స్కాలర్‌షిప్ గ్రహీతలు ఆర్థిక పరిమితుల భారం లేకుండా వారి చదువులపై దృష్టి పెట్టే అవకాశం కల్గిస్తుందన్నారు. అర్హత ప్రమాణాలుగా స్థానిక ప్రభుత్వ పాఠశాల నుండి 10వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలన్నారు.

2023-24 విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాల/జూనియర్ కళాశాల నుండి 12వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలన్నారు. 2024-25లో మొదలైన పూర్తి-సమయం గ్రాడ్యుయేట్ ప్రోగ్రామ్‌లో తప్పనిసరిగా నమోదు చేయబడి ఉండాలన్నారు. ఎంపిక చేయబడిన విద్యార్థులు తమ అధ్యయన కోర్సును పూర్తి చేసే వరకు సంవత్సరానికి ఈణ్ణ 24,000 అందుకుంటారన్నారు. . స్కాలర్‌షిప్ ట్యూషన్ ఫీజులు లేదా ఇతర విద్యా ఖర్చులను కవర్ చేయడానికి ఉపయోగించవచ్చున్నారు. దరఖాస్తు చేయడానికి చివరి తేదీ సెప్టెంబర్ 25 గా తెలియజేశారు. దరఖాస్తు ఫారమ్‌లను ఆన్‌లైన్‌లో పూరించవచ్చు లేదా www.santoorscholarships.com నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చన్నారు. దరఖాస్తుదారులు హెల్ప్‌లైన్‌ను సంప్రదించవచ్చు: 7411654395/7411654394

## తల్లీ బిడ్డలకు పౌష్టికాహారం అందించడమే లక్ష్యం

- న్యూట్రిషన్ మంత్ సందర్భంగా చంటిపిల్లల తల్లులకు పోషకాహారం అందజేత
- లీ ఫార్మా లిమిటెడ్, లీ హెల్త్ డొమెయిన్ ఇండియా సంస్థల ఆపన్నహస్తం
- ఫార్మా సంస్థ డైరెక్టర్ ఆళ్ల లీలారాణి



**గాజువాక (వైజాగ్), సెప్టెంబర్ 6 (ఆంధ్రపత్రిక) :** తల్లీ బిడ్డలకు పౌష్టికాహారం అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని, జీవనంలో ఆహారం అనేది చాలా ముఖ్యమైనదని అందరికి పోషకాహార అందించేందుకు తమ వంతు కృషి చేస్తున్నామని లీ ఫార్మా సంస్థ డైరెక్టర్ ఆళ్ళ లీలారాణి పేర్కొన్నారు. ఈ సందర్భంగా లీ ఫార్మా లిమిటెడ్, లీ హెల్త్ డొమెయిన్ ఇండియా సంస్థల సంయుక్త అద్వర్యంలో ప్రాజెక్ట్ స్మూత్ వాక్ పేరుతో, కేంద్ర ప్రభుత్వం పిలుపుమేర పోషణ మాసం అభియాన్ కింద, నేషనల్ న్యూట్రిషన్ మంత్ సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు తెలిపారు. సంస్థ ప్రతినిధి ఆళ్ళ లీలారాణి మాట్లాడుతూ ఫకీర్ టకియా ఎస్సీ కాలనీ 86వ వార్డులో అంగన్వాడీ కేంద్రంలో సుమారు 80 మంది చంటి పిల్లల తల్లులకు పోషకాహార కిట్లను అందజేశామని అన్నారు. ఈ సందర్భంగా లీలారాణి మాట్లాడుతూ ఆహారంలో సమతౌల్య అవసరమని, రోజు తినే అహార పదార్థాల్లో పోషక విలువలు ఉండే విధంగా గమనించుకోవాలని అన్నారు. తమ సంస్థల అధ్వర్యంలో ఈ నెల రోజుల పాటు అనేక ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలు, ఉచితంగా పోషణవిలువలతో కూడిన మందులు, ఆహార పదార్థాలను అందజేస్తున్నామని లీ ఫార్మా డైరెక్టర్ ఆళ్ళ లీలారాణి చెప్పారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఉద్యోగులు, అంగన్వాడీ కేంద్ర ఉద్యోగులు జయలక్ష్మి, సరోజిని తదితరులు పాల్గొన్నారు.

## ఏ.పి.ఎం.పి.ఏ. తరుపున
# వరద బాధితులకు సహకారం





**తిరువూరు, సెప్టెంబర్ 6 (ఆంధ్రపత్రిక) :** ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు వీర్ల శ్రీరామ్ యాదవ్ సూచనల మేరకు ఆంధ్ర ప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్స్ అసోసియేషన్ ఎన్.టి.ఆర్.జిల్లా ఉపాధ్యక్షుడు మరకల గోపి ఆధ్వర్యంలో ఇటీవల కురిసిన వర్షాలకు నిరాశయులైన వరద బాధితుల సహాయార్థం 50 కేజీల బియ్యం మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి నాగేశ్వరావు కి అందజేయడం జరిగింది. అనంతరం అమ్మ ఆశ్రమంలో వృద్ధులకు భోజనాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏ.పి.ఎం.పి.ఏ. సభ్యులు మారెపోగు రవి, గడిపర్తి లక్ష్మణ్, బండి వేణు, అమర్నాథ్ తదితర మీడియా మిత్రులు పాల్గొన్నారు.

## ఉచిత పశుగ్రాసం పశు పోషకులకు అందజేసిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య



**జగ్గయ్యపేట, సెప్టెంబర్ 6 (ఆంధ్రపత్రిక) :** జగ్గయ్యపేట నియోజకవర్గం నందు వరదల కారణంగా పశువులకి పశుగ్రాసం లేక ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య చొరవతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ద్వారా ఉచిత పశు గ్రాసం, సమీకృత ద్రాణాని స్థానిక పశువుల ఆస్పత్రి నందు పశుపోషకులకు నష్టపోయిన పసువులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మైనేని రాధా, మండల పార్టీ అధ్యక్షులు, కట్ట నరసింహారావు, సర్పంచుల సంఘం అధ్యక్షులు ముల్లంగి రామకృష్ణారెడ్డి, పశువుల ఆసుపత్రి సిబ్బంది ఏడి భవాని ప్రసాద్, పశు వైద్యులు శ్రీను నాయక్, లక్ష్మీప్రసన్న, ఠాగూర్, ఇతర సిబ్బంది అందరూ పాల్గొన్నారు.


శ్రీ శోభనాచల స్వామి వారి దేవస్థానం మరియు శ్రీ శోభనాద్రి లక్ష్మీనరశింహ స్వామి వార్ల వేదపాఠశాల

ఆగిరిపల్లి - దేవదాయ ధర్మదాయ శాఖ

**భూమి కౌలు హక్కు ప్రకటన**

ఆగిరిపల్లి గ్రామములో గల శ్రీ శోభనాచల స్వామి మరియు శ్రీ శోభనాద్రి లక్ష్మీ నరసింహ స్వామి వార్ల వేదపాఠశాల తాలూకా దిగువన నుదహరించిన భూమి 3 సంవత్సరముల కాల పరిమితికి అనగా 2024-25 టు 2026-27 వరకు లీజుకు ఇచ్చుటకు అధికారుల సమక్షంలో బహిరంగ వేలం నిర్వహించబడును.

| వ.నెం | వివరణ | తేదీ, సమయం, ప్రదేశం | ధరావత్తు సొమ్ము | సాల్వెన్సీ |
|---|---|---|---|---|
| 1 | RS NO : 292 లో AC 16.74 (మేరక) వడ్లమాను గ్రామం | ది. 18.9.24 ఉ 11.30 లకు శ్రోభానాచల స్వామి వారి దేవస్థానం కార్యాలయం నందు | రూ.20,000/- | రూ.3,00,000/- కిమ్మత్తు |
| 1 | RS NO : 202/3 లో AC 2.50 (పల్లం) | ది.20.9.24 ఉ. 11.30 నుండి చిరివాడ గ్రామ సచివాలయం వద్ద | రూ.10,000/- | రూ.2,00,000/- కిమ్మత్తు |
| 2 | RS NO : 136/4 లో AC 1.92 (పల్లం) | S NO : 1 టు 5 లో పేర్కొన్న భూములు చిరివాడ గ్రామంలో కలవు. | రూ.10,000/- | రూ.1,50,000/- కిమ్మత్తు |
| 3 | RS NO : 179/7 లో AC 1.00 (పల్లం) | | రూ.10,000/- | రూ.1,00,000/- కిమ్మత్తు |
| 4 | RS NO : 183/2 లో AC 0.49 (పల్లం) | శ్రీ శోభానాద్రి లక్ష్మీ నరసింహా స్వామి వారి వేద పాఠశాలకు చెందినవి | రూ.10,000/- | రూ.1,00,000/- కిమ్మత్తు |
| 5 | RS NO : 145/6 లో AC 0.60 (పల్లం) | | రూ.10,000/- | రూ.1,00,000/- కిమ్మత్తు |

ఇతర విషయములకు కార్యాలయం నందు గాని ఫోన్ ద్వారా గాని 9440326258 తెలుసు కొనవచ్చును.

ఇట్లు
కార్యనిర్వహణాధికారి.

# అందనంత ఎత్తులో ధరలు

## పివిఆర్ లో సినిమా కోసం వెళితే జేబు చిల్లే..... అధిక ధరలతో అల్లాడుతున్న ప్రజానీకం






**మచిలీపట్నం, సెప్టెంబర్ 6 (ఆంధ్రప్రతిక) :** నగరంలో వరం కన్స్ట్రక్షన్ మాల్ లో ఇటీవల పివిఆర్ మాల్ ఏర్పాటు చేయడం జరిగింది. ఎంతో శారీరక అలసటతో సగటు మనిషి కాసేపు ఉల్లాసంగా ఉత్సాహంగా కుటుంబ సమేతంగా గడుపుదామని సినిమాకు వెళితే, అధిక ధరలకు అతడి జేబు చిల్లు అయిపోతుంది . మాల్ లో అధిక ధరలను చూసి ప్రజలు అల్లలాడుతున్నారు. కొనుగోలు ధరల పట్టి పై ఒక రేటు చూపిస్తారు. కస్టమర్ దగ్గర మరో రేటు వస్తువులు చేస్తారు. తేడా ఏమిటి అని అడిగితే నిర్లక్ష్య ధోరణిలో సమాధానం చెబుతారుమోసానికి పాల్పడుతున్న పివిఆర్ మాల్ సిబ్బంది చర్యల పట్ల ప్రజలు అనాసక్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రేక్షకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మాల్ లో వస్తువు డిస్ప్లే ఒక రకంగా ఉంటే, వసూలు చేసేది అధిక మొత్తంలో ఉంటుంది. అదేమిటని అడిగితే కొంటె కొనండి లేకపోతే మానండి అంటూ నిర్లక్ష్యంగా సమాధానం చెబుతారు. ఏమిటి ఇలా? అధిక ధరలకి అమ్మడం, అని అడిగితే తాము ఇంతే! అంటూ దురుసు గా సమాధానం చెప్పడం కలకలం రేపుతోంది.

**వివరాల్లోకి వెళ్తే..** నగరంలోని వరం సెంట్రల్ మాల్లో పివిఆర్ వారు సినిమా నడుపుతున్న క్యాంటీన్ లో పాప్ కార్న్ రెగ్యులర్ సాల్టెడ్ ఐటమ్ డిస్ప్లే లో 140/- రూపాయలు ఉండగా, వారు అదనంగా 20 రూపాయలకు పెంచి వసూలు చేయడం పై సదరు కస్టమర్ అడగగా ఆ పాప్ కార్న్ అమ్మే వ్యక్తి నిర్లక్ష్యంగా, ధర పెంచారు అని సమాధానం తెలిపాడు. ఎందుకు డిస్ప్లే 140/- రూపాయలు ఉంది? అని ఆ కస్టమర్ అడిగితే మీకు ఏమైనా సందేహాలు ఉంటే తమ మేనేజర్ తో మాట్లాడుకోండి, అని దురుసుగా సమాధానం చెప్పడం గమనార్హం. ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు మించి వసూలు చేస్తున్న ఇలాంటి వారిపై సంబధిత అధికారులు ఎటువంటి చర్యలు చేపడతారో వేచి చూడాలి. ఇకనైనా వీరి ఆగడాలకు అధికారులు చెక్ పెడతారో? లేదా ఎప్పటి లాగా చోద్యం చూస్తారో చూడాలి. నగరంలోని మాల్స్ లో అధికారుల పర్యవేక్షణ లోపం వల్ల మేనేజ్మెంట్ వారు నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి నిర్దేశిత ధర కన్నా అధిక ధరలకు అమ్మకం కొనసాగిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని నగర ప్రజలు కోరుతున్నారు. వినోదం కోసం సినిమాకెళ్తే, ఎనీమా అయినంత పని అవుతుందని బాధను వ్యక్తం చేస్తున్నారు. మరి అధికారులు ఏ విధంగా స్పందిస్తారో వేచి చూద్దాం.!

## మదర్ థెరీసా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మట్టి వినాయక ప్రతిమలు, మొక్కలు పంపిణీ



**మైలవరం, సెప్టెంబర్ 6 (ఆంధ్రప్రతిక) :** వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని మైలవరంలోని మదర్ తెరిసా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మట్టితో తయారుచేసిన వినాయక ప్రతిమలను శుక్రవారం సాయంత్రం ఉచితంగా పంపిణీ చేశారు. తొలుత ఈ కార్యక్రమాన్ని ద్వారకాతిరుమల దేవస్థానం వంశపారంపర్య ధర్మకర్తలు ఎస్వీఎన్ నివృత్ రావు రిబ్బన్ కట్ చేసి పంపిణీ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత కొన్నిసంవత్సరాలుగా చుట్టు ప్రక్కల గ్రామాలలో ఇలా పర్యావరణం, పరిరక్షణ పచ్చదనంలో భాగంగా మదర్ థెరీసా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వినాయకచవితి పురస్కరించుకొని ఇన్ని ప్రతిమలు ఉచిత పంపిణీ చేయడం అభినందనీయం అన్నారు. ట్రస్ట్ అధ్యక్షురాలు కోయ సుధ మాట్లాడుతూ సహకరించిన దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గరికపాటి మంజు భార్గవి, వివిధ స్వచ్ఛంద సంస్థలు, ప్రజాప్రతినిధులు, ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

## ఉచిత మట్టి గణపతి బొమ్మల వితరణలో పాల్గొన్న కాగిత కృష్ణ ప్రసాద్ మరియు గణేష్ కుమార్



**బంటుమిల్లి సెప్టెంబర్ 06 (ఆంధ్రప్రతిక) :** పెదతుమ్మిడి మెయిన్ సెంటర్ నందు శ్రీ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం గణపతి నవరాత్రి మహోత్సవంలో భాగంగా ఉచిత మట్టి గణపతి బొమ్మల పంపిణీ కార్య క్రమం జరుగుతుంది. అలాగే ఈ సంవత్సరం కూడా ఉచిత మట్టి గణపతి బొమ్మల పంపిణీ కార్యక్రమంలో భాగంగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న పెడన నియోజకవర్గ శాసన సభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ మరియు బంటుమిల్లి సబ్ ఇన్స్పెక్టర్ గణేష్ కుమార్ చేతుల మీదుగా గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో సుమారు 350 మట్టి గణనాథునీ బొమ్మలను ఆయన చేతుల మీదగా పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో శ్రీ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు మరియు గ్రామ పెద్దలు, ప్రముఖులు, గ్రామప్రజానికం కూటమి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రాజనేని రామానాయుడు ట్రస్ట్ ఆధ్వర్యంలో 2వేల మందికి నిత్యావసర సరకుల పంపిణీ



**విజయవాడ పశ్చిమ, సెప్టెంబర్ 6, (ఆంధ్రప్రతిక) :** వరద బాధితులకు తిరుపతి జిల్లా చెడిమాల గ్రామంనకు చెందిన రాజనేని రామానాయుడు చారిటబుల్ ట్రస్ట్ తరఫున హైదరాబాద్లో సీఏ గా పని చేస్తున్న రాజనేని శ్రీనివాసులు శిరీష దంపతుల ఆధ్వర్యంలో కేఎల్ రావు నగర్ లో సుమారు 2000 మందికి బియ్యం, నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు. శుక్రవారం కేఎల్ రావు నగర్, ఏనుగుల లక్ష్మణరావు వీధి, తదితర ప్రాంతాల్లోని బుడమేరు వరద బాధితులకు నెల రోజులకు సరిపడా నిత్యవసర సరుకులు బియ్యం పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజనేని రామానాయుడు మాట్లాడుతూ తన సంపాదనలో కొంత భాగాన్ని తన వంతుగా నిరాశ్రయులైన బాధితులకు అందజేస్తున్నట్లు వివరించారు. ఆపన్నులైన వారికి సహాయ సహకారాలను అందిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో ప్రస్తుత తరుణంలో వరద భీబిత్సానికి గురైన వరద బాధితులకు ప్రతిరోజు ఏదో ఒకచోట నిత్యవసర సరుకులు, బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని అందజేస్తున్నానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. తనతోపాటు మరిన్ని సేవా సంస్థలు ముందుకు వచ్చి ఇటువంటి కార్యక్రమాన్ని నిర్వహిస్తే నిరాశ్రయులైన వరద బాధితుల ఆకలి తీర్చినవారమవుతామని అన్నారు . ఈ కార్యక్రమంలో రాజనేని రామానాయుడు తో పాటు సి ఎస్ ఏనుగుల వెంకటేశ్వరరావు( వై వి రావు), మాజీ కార్పొరేటర్ సుకాశి సరిత, సూర్యదేవర హేమంత్, బెవర ఆనంద్, జర్నలిస్టులు పోతిన శ్రీనివాసరావు, గండు బాలు, తదితరులు చేతుల మీదుగా నిత్యవసర సరుకుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.

## ఇండిగ్యాప్ ధ్రువీకరణపై పొలంబడి కార్యక్రమం





**ప్రత్తిపాడు సెప్టెంబర్ 6 (ఆంధ్రప్రతిక) :** కాకినా డ జిల్లా ప్రత్తిపాడు మండలంలోని పెద్దపా లెం క్లస్టర్లు మేలైన వ్యవసాయ యాజమాన్య పద్ధతులు ఇండిగ్యాప్ ధ్రువీకరణ పై పొలంబ డి కార్యక్రమం జరిగిం ది. మండల వ్యవసాయ అధికారి గంగా ధర్ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ పద్ధతులైన జీవామృతం నీమాస్త్రం, బ్రహ్మాస్త్రం, తూటి కాడ కాషాయం వేసవిలో పిఎండిఎస్ మొదలగు పద్ధతుల ద్వారా వ్యవసాయం చేయడం ద్వారా తక్కువ పెట్టుబడితో ఆరోగ్యకరమైన పంటనుపండిస్తూ మంచి దిగుబడిని సాధించవచ్చని తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు గణేష్ మణికంఠ, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది చినబాబు మల్లేశ్వరి రైతులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు ముంజులూరు జనసైనికుల సేవా నిరతి స్ఫూర్తిదాయకం



**బంటుమిల్లి సెప్టెంబర్ 06 (ఆంధ్రప్రతిక) :** విజయవాడ వరద బాదితుల సహాయార్థం ముంజులూరు జన సైనికులు కలెక్ట్ చేసిన డొనేషన్ లతో ఈ రోజు 50 వేల తో నూతన వస్త్రాలు,40 బస్తాల వాటర్ ప్యాకెట్లు పంపిణీ నిమిత్తం విజయవాడ వెళుతున్న జనసైనికు లు ఈ కార్యక్రమంలో ముంజులూరు గ్రామ ప్రజలు టీడీపీ నాయకులు సహకారం అందించారు వారికి ముంజులూరు జన సేన పార్టీ ముంజులూరు ధన్యవాదములు తెలుపుకుంటున్నాం. విజయవాడ వెళుతున్న జన సైనికులకు ఎన్డీఏ కూటమి ఎంఎల్ఏ కాగిత కృష్ణ ప్రసాద్ దగ్గర ఉండి విజయవాడ వెళుతున్న జన సైనికులను అభినందించారు.

## బంటుమిల్లి కాలువను పరిశీలించిన కలెక్టర్, ఎమ్మెల్యే



**పెడన, సెప్టెంబర్ 6, (ఆంధ్రప్రతిక) ;** శుక్రవారం నాడు పెడన మండలం లంక ల కలవగుంట గ్రామం వద్ద బంటుమిల్లి కి వెళ్లే కాలువ ను పరిశీలించిన కృష్ణ జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, పెడన నియోజకవర్గం శాసన సభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ మరియు ఆర్ డి ఓ మరి యు ఇరిగేషన్ అధికారులు. బంటు మిల్లి కాలువకు ఎక్కడైనా గట్లు బలహీనంగా ఉన్నాయేమోనని పరిశీలించి అలాంటి ప్రదేశాలలో యుద్ధ ప్రాతిపదికన తీసుకోవాల్సిన చర్యల గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు రైతులు ప్రజలు పాల్గొన్నారు..

## ఉచితంగా వరద బాధితుల గ్యాస్ స్టౌవ్‌లకు రిపేర్లు




**విజయవాడ పశ్చిమ, సెప్టెంబర్ 6, (ఆంధ్రప్రతిక) :**వరద ప్రభావిత ప్రాంతాల్లోని ఇళ్లలో వరద నీరు చేరి పాడైపోయిన వంటగ్యాస్ స్టవ్ లకు ప్రభుత్వ ఆదేశాల మేరకు ఉచితంగా మరమ్మత్తులు నిర్వహించారు. శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి కుమ్మరిపాలెం వద్ద ఉన్న షాదీ ఖానాలో ఉచిత గ్యాస్ స్టవ్ ల మరమ్మత్తు శిబిరం నిర్వహించారు . ఈ శిబిరంలో విద్యాధరపురంలోని శ్రీ భవాని గ్యాస్ కంపెనీ అధినేత గద్దె శ్రీ హరిబాబు ఆధ్వర్యంలో శ్రీ భవాని గ్యాస్ సిబ్బంది, మెకానిక్ లు పాల్గొని వరద బాధిత ప్రజల గ్యాస్ స్టవ్ లకు ఉచితంగా మరమ్మత్తులు చేసి ఇచ్చారు. ఈ శిబిరానికి పెద్ద సంఖ్యలో వంట గ్యాస్ వినియోగదారులు తరలివచ్చి తమ గ్యాస్ స్టవ్ లకు మరమ్మతులు చేయించుకోవడం జరిగింది. బుడమేరు, కృష్ణానది వరదల్లో ఇళ్ళు మునిగిపోయి గ్యాస్ స్టవ్ లు పాడైపోయినవారు ఈ శిబిరానికి వచ్చి తమ గ్యాస్ స్టవ్ లను బాగు చేయించుకున్నారు.

## ఘనంగా పౌష్టికాహార మాసోత్సవాలు




**అనంతగిరి సెప్టెంబర్ 6 (ఆంధ్రప్రతిక) :** అనంతగిరి మండల కేంద్రంలో గల అనంతగిరి 2 అంగ న్వాడి కేంద్రంలో శుక్రవారం ఐసిడిఎస్ సూపర్వైజర్ లక్ష్మీ లావణ్య ఆధ్వర్యంలో పౌష్టికాహార మాసొత్స వాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ లక్ష్మీ లావణ్య మాట్లాడుతూ గర్భిణీలు బాలింతలు చిన్నారులు ఎక్కువ పోషకాల ఆహారాన్ని తీసుకో న్నప్పుడే ఆరోగ్యంగా ఉంటారని ఆమె తెలిపారు స్థానికంగా పండించే పప్పు దినుసులు ఆకుకూరలు ఎక్కువగా తీసుకోవాలన్నారు. ములగ కూర ,తోటకూర, పాలకూర వంటివి తీసుకోవాలన్నారు..అంతేకాకుండా గర్భిణీలు బాలింతలు అంగన్వాడి కేంద్రంలో అందించే పౌష్టికాహారాన్ని ఎక్కువగా తినాలన్నారు పిల్లలకు అంగన్వాడి కేంద్రంలో అందిస్తున్న బాలామృతం తప్పక తినిపించాలని ఆమె వివరించారు ..ఎటువంటి కూర కాయలు ఆకుకూరలు తినాలో క్షుణ్ణంగా వివరించారు ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ సన్యాసమ్మ అంగన్వాడి కార్యకర్తలు కే లక్ష్మి, సుమిత్ర సరస్వతి, శాంతి కుమారి, తదితరులు పాల్గొన్నారు.

## మంజులూరు అంగన్వాడి సెంటర్ నందు పోషకాహార మహోత్సవాలు



**బంటుమిల్లి సెప్టెంబర్ 06 (ఆంధ్రప్రతిక) :** ముంజులూరు లో ఉన్న అంగన్వాడి సెంటర్ నందు పోషకాహార మాసోత్సవాలు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా, హెల్త్ ఎడ్యుకేటర్ సిహెచ్ శ్రీనివాస్ పి హెచ్ సి బంటుమిల్లి మాట్లాడుతూ తక్కువ ఖర్చు తో ఎక్కువ పోషక విలువలు ఉన్న చిరుధాన్యాలతో వెరైటీ వంటులు చేసి వివరించడం జరిగింది. రక్త హీనత వలన వచ్చే సమస్యలు గురించి వివరించి ఆకుకూరలు తీసుకోవడం వల్ల వచ్చే ఉపయోగాలు గురించి వివరించడం జరిగింది. ముర్రు పాలు ఉపయోగాలు గురించి వివరించడం జరిగింది. ప్రతి నెల పిల్లలు వయసుకు తగిన ఎత్తు, బరువు పెరుగుతున్నారా లేదా అని గమనించాలని తల్లులకు వివరించడం జరిగింది. ఇందులో ఎం ఎల్ హెచ్ పి మౌనిక, హెల్త్ అసిస్టెంట్ తులసి అంగన్వాడీ టీచరులు కృష్ణవేణి, సుబ్రమణ్యశ్వరమ్మ, నాగమణి, కృష్ణవేణి, ఆశ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## వరద బాధితులకు సహాయపడుతున్న శీరం మల్లేశ్వరరావు



**విజయవాడ పశ్చిమ, సెప్టెంబర్ 6, (ఆంధ్రప్రతిక):** వరద బాధితులకు జాతీయబీసీ సంక్షేమసంఘం విజ యవాడ పశ్చిమ నియోజకవర్గ అధ్యక్షులు శీరం నాగమల్లేశ్వరరావు (శీరం మల్లి) తన వంతు సహాయసహకారాలను అంద చేస్తు న్నారు. వరద బాధితుల సహాయ చర్యల్లో చురుకుగా పాల్గొంటూ వస్తున్నారు. ఈ సందర్భంగా శీరం మల్లి మాట్లాడుతు కనీవినీ ఎరుగని రీతిలో బుడమేరుకు వచ్చిన వరదతో లక్షలాదిమంది నిరాశ్రయులయ్యారని ఆవేదన వ్యక్తంచేసారు. బుడమేరు బాధితులకు సహాయం అందించేపనుల్లో తాను, తన మిత్రబృందం చురుకుగా పాల్గొంటున్నామని చెప్పారు. వరద ప్రాంతాల్లోని బాధితులకు ఆహారం, మంచినీరు అందచేసే కార్యక్రమాల్లో పాల్గొనడం తనకు ఏమాత్రం శ్రమ అన్పించడం లేదని చెప్పారు.

## నీట మునిగిన పంట పొలాలను పరిశీలించిన కాగిత



**బంటుమిల్లి, సెప్టెంబర్ 6, (ఆంధ్రప్రతిక) :** పెడన నియోజకవర్గం బంటుమిల్లి మండలం ముంజులూ రు గ్రామంలో వర్షాల వల్ల నీటమునిగిన పొలాలను పరిశీలిస్తున్న పెడన నియోజకవర్గం శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్. ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుం టుందని ఆందోళన చెందవద్దని ప్రజలకు భరోసా కల్పించిన పెడన నియోజకవర్గం శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ ఈ కార్యక్రమంలో తెలుగుదేశం మండల ప్రెసిడెంట్ కూనపురెడ్డి వీరబాబు మరియు కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు..

## ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో వరద బాధితులకు ఆహారం, తాగునీటి బాటిల్స్ పంపిణీ




**తిరువూరు సెప్టెంబర్ 6 (ఆంధ్రప్రతిక) :** తిరువూరు, సెప్టెంబర్ 6: నిరంతరం వార్తా సేకరణలోనే నిమగ్నమవుతూ అనేక వార్తలను ప్రభుత్వానికి ప్రజలకు అందిస్తూ అభివృద్ధిలో భాగస్వాములు అవుతున్న పాత్రికేయులు సేవా కార్యక్రమాలు కూడా మాకు అతీతం కాదు అంటూ నిరూపించారు. ఆకలితో అలమటిస్తూ అన్నమో రామచంద్రా అంటూ చేస్తున్న వరద బాధితుల ఆర్తనాదాలు తిరువూరు పాత్రికేయుల హృదయాలను కలచి వేశాయి. అందుకే ఉడత భక్తిగా తాము కూడా సేవా కార్యక్రమాలలో పాలు పంచుకోవాలి అనే కృత నిశ్చయంతో వరద బాధితుల సేవలో పాత్రికేయ సంఘం సైతం పునీతమయింది. గత నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు తద్వారా వచ్చిన వరదల నేపథ్యంలో విజయవాడ దాని పరిసర ప్రాంతాలలో అనేకం నీట మునిగి అనేకమంది నివాసితులు నిరాశ్రయులు అయ్యారు. ఆకలికి అలమటిస్తూ తాగటానికి నీరు లేక వారు చేస్తున్న ఆర్తనాదాలు మిన్నంటుతుండటంతో ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఏపీయూడబ్ల్యూజే) ఎన్టీఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గ పాత్రికేయ సంఘం తీవ్రంగా స్పందించింది. వెంటనే ఎవరికివారు తమకు తోచినంత సాయాన్ని, మరికొందరు దాతల ఇచ్చిన సహాయాన్ని కూడగట్టగా వచ్చిన సొమ్ముతో సుమారు 1500 మంది వరద బాధితులకి వెజిటబుల్ బిర్యాని బాక్సులను తయారు చేయించి వీటికి తోడు వాటర్ బాటిల్స్ ను కూడా ఏర్పాటు చేసి ఒక మినీ లారీపై తీసుకొని విజయవాడలోని నీట మునిగిన, నిరాశ్రయులైన చిట్టినగర్ ఏరియాలోని వరద బాధితులకు ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కమిటీ సభ్యులు, ఉమ్మడి కృష్ణా జిల్లా అధ్యక్షులు, ఎన్టీఆర్ జిల్లా కన్వీనర్ యు వెంకట్రావు ఆధ్వర్యంలో ఏపీయూడబ్ల్యూజే స్టేట్ కౌన్సిల్ మెంబర్ ఎండి ఖాజామొహిద్దీన్, కృష్ణాజిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.డి అసుదుల్లా, ఏపీయూడబ్ల్యూజే అనుబంధ తిరువూరు నియోజకవర్గ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు జి బద్రి, సీనియర్ పాత్రికేయులు సైదులు, మురళి, విజయ్, కిషోర్, వెంకటేశ్వరరావు, సురేష్, శ్రీనివాసరావు, హరి తదితరులు శుక్రవారం సాయంత్రం పంపిణీ చేశారు. వర్షం తగ్గి నాలుగు రోజులు గడిచిన నేటికీ మోకాళ్ళ లోతు మురికి నీటిలో నివాసం ఉంటూ దుర్గంధం వెదజల్లుతున్నప్పటికీ ఇల్లు వదిలి వెళ్ళలేక అనేక అగచాట్లు పడుతున్న ఎందరో బాధితులకు తిరువూరు నియోజకవర్గ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయులు మోకాళ్ళ లోతు నీళ్లలో ఇంటింటికి వెళ్లి భోజన బాక్సులను, మంచినీటి బాటిల్స్ ను అందించి తమ సేవాభావాన్ని చాటుకున్నారు. నిరంతరం వార్తలు రాయటమే కాకుండా ఇటువంటి సేవా కార్యక్రమాలు కూడా చేయగలం అంటూ నిరూపించుకున్నారు. ప్రకృతి వైపరీత్యం కారణంగా కురిసిన భారీ వర్షం, ద్వారా ఏర్పడిన వరదలు జనజీవనాన్ని స్తంభింపజేసిన హృదయ విదారక సంఘటనలు పాత్రికేయుల హృదయాలను కదిలించి వేశాయి. పేద, ధనిక తేడా లేకుండా అందరిని నిరాశ్రయులను చేసి ఆకలితో అలమటింప చేసిన ఈ వరద బీభత్స దృశ్యాలు ప్రతి ఒక్కరిని కదిలించి అందరూ కూడా ఎవరి స్థాయిలో వారు సహాయక సహకారాలు అందించాలని, పాత్రికేయులు చేసిన సేవా కార్యక్రమం ప్రతి ఒక్కరికి ఆదర్శం కావాలని బాధితులు కోరుకుంటున్నారు.

## సాల్వ్ ఫర్ టుమారో గ్రాండ్ ఫినాలే ఫైనల్ 10 జట్లను వెల్లడించిన శామ్‌సంగ్




**విజయవాడ,సెప్టెంబరు 6(ఆంధ్రపత్రిక):** శామ్‌సంగ్ ఇండియా తన ఫ్లాగ్‌షిప్ సీఎస్ఆర్ ప్రోగ్రామ్ 2024లో సాల్వ్ ఫర్ టుమారో ఫైనల్లో పాల్గొనే టాప్ 10 టీమ్‌లను ప్రకటించింది. అక్కడ వారు తమ ప్రత్యేకమైన ఆలోచనలను శామ్‌సంగ్ నాయకత్వం, ఇతర కీలక పరిశ్రమ నాయకులతో కూడిన గ్రాండ్ జ్యూరీకి అందజేస్తారు. షార్ట్‌లిస్ట్ చేయబడిన జట్లు అస్సాం లోని గోలాఘాట్, కమ్రూప్ రూరల్, రాజస్థాన్‌లోని ఝులావర్, కర్ణాటకలోని ఉడిపి, ఛత్తీస్‌గఢ్‌లోని బిలాస్‌పూర్‌తో సహా దేశంలోని కొన్ని మారుమూల ప్రాంతాల నుండి వచ్చాయి. ఈ 20 బృందాలకు ప్రోటోటైప్‌లను రూపొందించినందుకు మొత్తం రూ. 20 వేల గ్రాంట్‌లతో రివార్డ్ చేయబడింది. అదనంగా, పాఠశాల ట్రాక్ టీమ్‌లు గెలాక్సీ ట్యాబ్‌లను అందుకున్నాయి. షార్ట్ లిస్ట్ చేసిన యూత్ ట్రాక్ టీమ్‌లకు సరికొత్త శామ్‌సంగ్ గాలక్సీ ల్యాప్‌టాప్‌లు అందించబడ్డాయి.

## 2024 చివరి నాటికి 13 బిలియన్ డాలర్ల ఎగుమతులు అధిగమించేలా చేస్తున్న అమెజాన్

**విజయవాడ,సెప్టెంబరు 6(ఆంధ్రపత్రిక):** ఈ ఏడాది చివరి నాటికి భారత దేశం నుండి సమ్మిళిత ఈ-కామర్స్ ఎగుమతులలో వేలాది భారతీయ వ్యాపారాలు 13 బిలియన్ డాలర్లను అధిగమించే ప్రయాణంలో ఉన్నట్లు ప్రకటించింది. అమెజాన్ ఎక్స్‌పోర్ట్స్ డైజెస్ట్ 2024ను ఆవిష్కరించింది. అమెజాన్ యొక్క ప్రధాన ఇ-కామర్స్ ఎగుమతుల కార్యక్రమం, అమెజాన్ గ్లోబల్ సెల్లింగ్ 2015లో ప్రారంభించబడింది. గత తొమ్మిదేళ్లలో 1.50 లక్షల ఎగుమతిదారులు ఈ కార్యక్రమంలో భాగమయ్యారు. ప్రపంచ వ్యాప్తంగా వినియోగదారులకు 40 కోట్లకు పైగా 'మేడ్ ఇన్ ఇండియా' ఉత్పత్తులను విక్రయించారు. ఈ ప్రోగ్రామ్‌లో మొత్తం విక్రేత బేస్ గత సంవత్సరంలో 20 శాతం పెరిగింది. అమెజాన్ గ్లోబల్ సెల్లింగ్ దేశవ్యాప్తంగా విశేషమైన స్వీకరణను చూస్తోంది. 200 కంటే ఎక్కువ భారతీయ నగరాల నుండి విక్రేతలను కలిగి ఉంది. యుఎస్, యుకె, యుఎఈ, సౌదీఅరేబియా, కెనడా, మెక్సికో, జర్మనీ, ఇటలీ, ఫ్రాన్స్, స్పెయిన్, ఆస్ట్రేలియా, సింగపూర్, మొదలైన దేశాల్లోని 18కి పైగా అమెజాన్ గ్లోబల్ మార్కెట్ ప్లేస్‌లలో కోట్లాది మంది కస్టమర్లకు విక్రయించడం ద్వారా గ్లోబల్ బ్రాండ్‌లను రూపొందించడానికి ఇది విక్రేతలను అనుమతిస్తుంది.

## వరద బాధితులకు పంపిణీకి ప్రత్యేకంగా 5 రకాల తినుబండారాలు సిద్ధం





**విజయవాడ,సెప్టెంబరు 6(ఆంధ్రపత్రిక):** వరద బాధితులకు పంపిణీ చేసేందుకు పలు రకాల ఆహార పదార్థాలను ప్రత్యేకముగా ప్యాక్ చేయిస్తున్న నగర పాలక సంస్థ, జిల్లాయంత్రాంగం.అమ్మ కళ్యాణ మండపం, సిద్ధార్థ ఆర్ట్స్ కాలేజీలో ప్యాకింగ్,పంపిణీ చేస్తున్నారు.వరద బాధితులకు పంపిణీకి ప్రత్యేకంగా 5 రకాల తినుబండారాలు సిద్ధం చేస్తున్నారు.
ప్యాకింగ్ చేసే ఒ క్కో ప్యాక్ లో ఆరు యాపిల్స్, ఆరుబిస్కట్ ప్యాకెట్ లు, రెండు లీటర్ల పాల ప్యాకెట్లు, మూడు నూడిల్స్ ప్యాకెట్లు, రెండు లీటర్ల వాటర్ బాటిల్స్ ఉంటున్నాయి.వరద బాధితులు ప్రతీ ఒక్కరికీ అందరికీ అందేలా ఏర్పాట్లు చేస్తున్నారు.ఆరు లక్షల ఆపిల్స్, ఆరులక్షల బిస్కట్ ప్యాకెట్లు, మూడు లక్షల వాటర్ బాటిల్స్, మూడు లక్షల లీటర్ల పాల ప్యాకెట్ లు, నాలుగు లక్షల నూడిల్స్ ప్యాకెట్లను వరద బాధితుల కోసం వాలంటీర్లు, సిబ్బంది ప్యాకింగ్ చేస్తున్నారు.

## శ్రీరామ్ ఫైనాన్స్ "జిత్నే సమయ్ కా లోన్ ఉత్నే కా హై బయాజ్' ప్రారంభం

**రాజమండ్రి,సెప్టెంబరు 6 (ఆంధ్రపత్రిక):** శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ రాబోయే పండుగ సీజన్‌కు ముందు కస్టమర్లకు సులభంగా మరియు సౌకర్యవంతంగా నిధులను అందజేసే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్‌లో 'జిత్నే సమయ్ కా లోన్ ఉత్నే కా హి బయాజ్' కార్యక్రమాన్ని ప్రారంభిం చింది.శ్రీరామ్ ఫైనాన్స్, ఈ కార్యక్రమానికి మద్దతుగా, ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా తన శాఖల్లో మౌలిక సదుపాయాలను అప్‌గ్రేడ్ చేసి గోల్డ్ లోన్ శాఖలుగా మార్చడానికి పెట్టుబడి పెడుతుంది.
ప్రస్తుతం, ఆంధ్రప్రదేశ్‌లోని 304 శాఖల్లో 184 శాఖలు గోల్డ్ లోన్‌లను అందిస్తున్నాయి. క్యూ1 ఎఫ్ వై25 నాటికి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మొత్తం ఏయుఎం రూ.22,198.21 కోట్లు అందులో రూ.1,273.26 కోట్లు గోల్డ్ లోన్ పోర్ట్‌ఫోలియో నుండి వచ్చా యని శ్రీరామ్ ఫైనాన్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎలిజబెత్ వెంకటరామన్ తెలిపారు. "కస్టమర్‌లతో మా పరస్పర చర్యల ద్వారా, కస్టమర్‌లు తమ విభిన్న ఆర్థిక అవసరాల కోసం గోల్డ్ లోన్‌లను సాధారణ క్రెడిట్ రూపంలో ఉపయోగించడాన్ని తాము గమనించామన్నారు. అవసరాన్ని బట్టి బంగారాన్ని తాకట్టు పెట్టడం రీడీమ్ చేయడం వంటివి జరుగుతున్నాయని, ఈ ఫీచర్ చాలా కీలకమైనది, ముఖ్యంగా హాలిడే సీజన్ సమీపిస్తున్న నేపథ్యంలో ఇది చాలా సహాయకారిగా ఉంటుందని చెప్పారు.

## ప్రకృతి వైపరీత్యాల సమయంలో ప్రతీ ఒక్కరూ స్వచ్ఛందగా ముందుకొచ్చి సహకారం అందించడం మరువలేనిది



**నూజివీడు లలిత జ్యూయలరీ రూ. 50 వేలు, చిన ఆగిరిపల్లి కి చెందిన పి, అమృత్ కుమార్ లక్ష రూపాయలు వితరణ: రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి కొలుసు పార్థసారథి**

**నూజివీడు, సెప్టెంబరు, 6.(ఆంధ్రపత్రిక ):** ప్రకృతి వైపరీత్యాల సమ యంలో ప్రతీ ఒక్కరూ స్వచ్ఛందగా ముందుకొచ్చి సహకారం అందించడం మరువలేనిదని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. భారీ వర్షాలు, వరద కారణంగా దెబ్బతిన్న కుటుంబాలకు వరద బాధితుల సహాయార్థం తాదిగడప మంత్రి వర్యుల క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం ఆగిరపల్లి మండలం చిన ఆగిర పల్లి గ్రామానికి చెందిన పి, అమృత్ కుమార్ లక్ష రూపాయల చెక్కును, నూజివీడు పట్టణంలో గల లలిత జ్యూయలరీ సంస్థ వారు 50 వేల రూపాయలను మంత్రికి అందజేశారు.
ఈ సందర్భంగా మంత్రి పార్థసారధి మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాల సమయంలో ప్రభుత్వాలు ఎంత సహాయక కార్యక్రమాలు చేసినా, సహాయక కార్యక్రమాలు పూర్తిస్థాయిలో అమలుకు స్వచ్ఛంద సంస్థల సహకారం అవసరమన్నారు. విజయవాడ లో వరద బాధితులకు నూజివీడు లోని ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు స్వచ్ఛందంగా వేల సంఖ్యలో భోజన ప్యాకెట్లు, వాటర్ బాటిల్స్, బిస్కెట్ ప్యాకెట్లు వంటివి అందించి సహాయ సహకారాలు అందించిన తీరు అభినందనీయమన్నారు. విజయవాడలో బాధితులకు సహాయ కార్యక్రమాలలో రాష్ట్ర ముఖ్యమంత్రి 75 వయస్సులో కూడా వరదనీటిలో ఎక్కడికైనా చలాకీగా నడుచుకుంటూ వెళుతున్నారన్నారు. నూజివీడు నియోజకవర్గంలోని నూజివీడులో 316 కుటుంబాలకు, సహాయం అందించామని మరింత మంది స్వచ్ఛందంగా ముందుకొచ్చి వరద బాధితులను ఆదుకోవాలని సహాయ సహకారాలు అందించాలని కోరారు ఆర్థిక సహాయం అందించిన వారికి ప్రత్యేక కృత్జతలు తెలిపారు.

## సొంతవారి కంటే మిన్నగా ఆదుకుంటాం

### మీ కష్టాలలో చంద్రబాబు నాయుడు తోడుగా ఉంటారు...

### వ్యవసాయ శాఖ కమిషనర్ ఎస్. డిల్లీరావు



**విజయవాడ,సెప్టెంబరు, 6 (ఆంధ్రపత్రిక ):** అనుకోకుండా సంభవించిన విపత్తులో నష్టపోయిన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం తోడుగా ఉంటుందని వ్యవసాయ శాఖ కమిషనర్ ఎస్. డిల్లీరావు వరద బాధితులకు భరోసా ఇచ్చారు. ఇటీవల సంభవించిన వరదల్లో నష్టపోయిన కుటుంబాలకు ప్రభుత్వం నిత్యావసరాలతో కూడిన కిట్ ను అందిస్తానని ఇచ్చిన హామీలో భాగంగా కృష్ణలంకలోని 16వ డివిజన్‌లో డిల్లీ రావు బాధితులకు శుక్రవారం అందజేశారు. డివిజన్ వరద సహాయ చర్యల పర్యవేక్షకుడిగా ఆయన 25 కేజీల బియ్యం, రెండు కేజీల ఉల్లిపాయలు, రెండు కేజీల బంగాళదుంపలు, ఒక కేజీ పంచదార, చింతపండు, పామోలిన్ ఆయిల్ ఒక లీటర్ తో కూడిన ఈ కిట్లను వెయ్యి మంది బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరదల్లో నష్టపోయిన ప్రతి బాధితునికి ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. నష్టపోయిన ప్రతి ఒక్కరూ సాధారణ జీవిత స్థాయికి వచ్చేంతవరకు అవసరమైన ప్రతి సహాయాన్ని సొంత వారి కంటే మిన్నగా ప్రభుత్వం అందించేందుకు అవసరమైన అన్ని చర్యలను ప్రభుత్వం వేగవంతంగా అమలు చేస్తోందని వివరించారు. ఈ విషయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బాధితులకు ఇచ్చిన హామీలకు కట్టుబడి ఆయన వరద బాధిత పర్యటన సమయంలో చెప్పిన మాట ప్రకారం ఈ నిత్యావసర వస్తువుల పంపిణీని యుద్ధ ప్రాతిపదికన ఏర్పాటు చేసిన విషయం గుర్తు చేశారు.
రానున్న రోజుల్లో వరద బాధితులకు కలిగిన ప్రతి నష్టాన్ని పూరించేందుకు శక్తి వంచన లేకుండా ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. వరద బాధితులకు అవసరమైన సహాయక చర్యలను నిరంతరం పర్యవేక్షించేందుకు తనకు ఇచ్చిన ఈ బాధ్యతలను నిర్వహించేందుకు పారదర్శకంగా కృషి చేస్తానని పేర్కొన్నారు. వరదల కారణంగా సంభవించిన నష్టాన్ని ప్రభుత్వానికి తెలియజేసేందుకు ప్రతి ఇంటికి త్వరలో అధికారులు వస్తారని చెప్పారు. పారిశుధ్యం, ఆరోగ్య అంశాలలో సైతం ప్రభు త్వం సంతృప్తికర స్థాయిలో ఏర్పాటు చేస్తుందన్నారు. ఇప్పటికే డివిజన్ పరిధిలోని వరద బాధితుల కోసం వైద్య శిబిరాలు నిర్వహిస్తోందని, బురదతో నిండిపోయిన ఇళ్లను శుభ్రం చేసేందుకు వినూత్న రీతిలో ఫైర్ వాహనాలను సైతం వినియోగిస్తోందన్నారు. బాధితులు ఎవరూ తమకు సహాయం అందలేదని ఆందోళన చెందవద్దని, వరుస క్రమంలో ప్రతి ఒక్కరికీ సహాయం అందించేందుకు కొంత సమయం పడుతుందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సహాయం ఇంతటితో ఆగదని, రానున్న రోజుల్లో మరింత సహాయం అందించేందుకు ప్రభుత్వం ఆలోచిస్తోందన్నారు. బాధితుల ఆరోగ్య పరిరక్షణ కోసం నగరపాలక సంస్థ కూడా చాలా బాధ్యతాయుతంగా పనిచేస్తోందన్నారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అన్నార్తుల ఆకలి తీర్చిన డెమోక్రటిక్, పి.ఆర్..టి.యు,ఉపాధ్యాయ సేవాదళ్

### డెమోక్రటిక్,పీ.అర్.టీ.యు, సేవాదళ్ సేవలు అమోగం: డి.దేవందరెడ్డి, విద్యా శాఖ డెరైక్టర్




**విజయవాడ,సెప్టెంబరు, 6 (ఆంధ్రపత్రిక ):** తుపాన్ వరద బాధితులకు ఆహార పదార్థాలు. త్రాగునీరు పసి పిల్లలకు పాలు రొట్టెలు అందజేయడం డెమొక్రటిక్ పిఆర్టియు ఉపాధ్యాయ సంఘం యొక్కవైసేవా నిరతి అభినందనీయమని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పరీక్షల విభాగ డైరెక్టర్. డి దేవానంద రెడ్డి అన్నారు. డెమొక్రటిక్ పి.ఆర్.టి.యు. ఉపాధ్యాయ సేవాదళ్ సంయుక్తంగ ఏర్పాటుచేసిన ఆహార పదార్థాలను ఇతర సామాగ్రిని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వాహనాల ద్వారా కబేలా అంపాపురం జక్కంపూడి కాలనీలో పంపిణీ చేయించారు. డెమొక్రటిక్ పిఆర్టియు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ శ్రీను మాట్లాడుతూ ఉపాధ్యాయుల సహాయ సహకారాల వల్ల ఇంత భారీ కార్యక్రమంలో నిర్వహించగలిగామన్నారు. రాబోయే రోజుల్లో వరద బాధితులకు దుప్పట్లు నూతన వస్త్రాలు ఇచ్చే కార్యక్రమం చేపడతామన్నారు.
ప్రారంభోత్సవ కార్యక్రమానికి. విశిష్ట అతిథిగా విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రెడ్ క్రాస్ చైర్మన్. డాక్టర్ ఏ. శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ సామాజిక బాధ్యతతో ఉపాధ్యాయ సేవాదళ్ పని చేయడం ముదావహ మన్నారు.
విజయవాడ గాంధీనగర్ శారదా రామకృష్ణ విద్యాల య ప్రిన్సిపాల్ సాయిరాం ప్రసాద్ వారి సిబ్బంది ఈ కార్యక్రమానికి సహకరించారు అన్నారు. ఈ కార్యక్రమ ంలో డెమొక్రటిక్ పీ.ఆర్ టి.యు,సభ్యులు వెంకట్ రెడ్డి పి కుమార్ రాజా,రాజేష్ నాయక్,పీత రమేష్ శ్రీనివాసరావు, వెంకటేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు అండగా హరే కృష్ణమూవ్మెంట్ చారిటబుల్ ఫౌండేషన్ ఆంధ్రప్రదేశ్



**విజయవాడ,సెప్టెంబరు, 6 (ఆంధ్రపత్రిక ):** వరద బాధితులకు అండగా హరే కృష్ణమూవ్మెంట్ చారిటబుల్ ఫౌండేషన్ ఆంధ్ర ప్రదేశ్ తుఫాన్ దృష్ట్యా భారీ వర్షాలతో ముంపునకు గురైన ప్రజలను ఉద్దేశించి ఆహారం అందించాలని రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు మంత్రి వర్యులు నారాయణ , అన్నా కాంటీన్స్ ఎంతో చక్కగా నిర్వహిస్తున్న హరే కృష్ణమూవ్మెంట్ చారిటబుల్ ఫౌండేషన్ ఆంధ్రప్రదేశ్, అక్షయ పాత్ర అనుభంద సంస్థ ద్వారా వరద ముప్పులో చిక్కుకున్న వారికి ఆహారం అందించాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో మొదటి రోజు 60 వేల మంది నుంచి లక్ష మంది స్టార్ట్ చేసి ఇప్పుడు ప్రతి రోజు 2లక్ష ల నుంచి 2.5లక్షల మందికి భోజనాన్ని అందిస్తున్నారు. ఈ మహోత్తరమైన, మహా పుణ్యమైన ఈ కార్యక్రమనికి దివిస్ సంస్థ M.D మురళి కృష్ణ మమ్మల్ని సంప్రదించి మాకు పూర్తి మద్దతు తెలిపారు.. ఇప్పటివరకు 4కోట్ల 80 లక్షల రూపాయలు విరాళాన్ని ఇచ్చి ఈ ముంపు ప్రాంతాలకు భోజనాన్ని సరఫరా చేయించమని మాతో చెప్పారు మాకు ఎంతో మనోధైర్యాన్ని ఇచ్చారు.ఇప్పటివరకు 10 లక్షల మందికి భోజనం తయారు చేయడం జరిగింది.అదే విధంగా ప్రభుత్వానికి మరియు అహర్నిశలు కష్టపడుతున్న చంద్రబాబు నాయుడు అలాగే మిగతా అధికారులు అందరి సహకారంతో ఇంత పెద్ద కార్యక్రమాన్ని చేయడం సాధ్యమైది. ప్రభుత్వం, ఎన్జీవోస్ మరియు దాతలు కలిసి ఉమ్మడి సహకారంతో ఎంత కష్టమైన పని అయినా చేయొచ్చు అనేదానికి ఇదిఒక మంచి ఉదాహరణ. ఇక ముందు ఎలాంట విపత్తు వచ్చిన సరే ఈ అద్భుతమైన కాంబినేషన్ ద్వారా ఎదుర్కొగలమణి హరే కృష్ణమూవ్మెంట్ చారిటబుల్ ఫౌండేషన్ ఆంధ్రప్రదేశ్ సెంట్రల్ రీజియన్ అధ్యక్షులు వంశీధర్ దాసు అభిప్రాయ పడ్డారు. ఆయన సహకిరించిన దాతలకు మరియు ప్రతిఒక్కరికి, మీడియా ప్రతునిధులకి ధన్యవాదములు తెలిపారు.

## టి కేర్‌ను పరిచయం చేసిన టొయోటా కిర్లోస్కర్




**గుంటూరు,సెప్టెంబరు 6(ఆంధ్రపత్రిక ):** తమ కస్టమర్‌లకు సంపూర్ణ యాజమాన్య అనుభవాన్ని అందించడానికి ఉద్దేశించిన వినూత్న కార్యక్రమం టి కేర్ టొయోటా కిర్లోస్కర్ మోటర్ (టికెఎం) పరిచయం చేసింది. టి కేర్ ఒకే బ్రాండ్ క్రింద, విలువ ఆధారిత ప్రతిపాదనతో అనేక రకాల మద్దతులను అనుసంధానిస్తుంది. కస్టమర్‌తో చేసే ప్రతి సంభాషణ విశ్వసనీయత, నాణ్యత, అసాధారణమైన సంరక్షణ అనే టొయోటా యొక్క ప్రధాన విలువలను ప్రతిబింబిస్తుందని నిర్ధారిస్తుంది. కస్టమర్ సెంట్రిక్ విధానం ద్వారా నడిచే టి కేర్, కస్టమర్ ఆనందాన్ని మెరుగుపరచడానికి, దీర్ఘకాలిక సంబంధాలను పెంపొందించడానికి కంపెనీ అంకితభావాన్ని ప్రదర్శిస్తూ సమగ్రమైన సేవలను అందిస్తుంది. ప్రీసేల్స్ నుండి ఆఫ్టర్ సేల్స్, పునః కొనుగోళ్ల వరకు ప్రతి దానిని కవర్ చేస్తూ, టి కేర్ ఈ ఆఫర్‌లను ఒక ఏకీకృత బ్రాండ్‌తో అనుసంధానిస్తుంది.

## వరద బాధితులకు హెచ్‌సిసిబి సహాయం





**విజయవాడ,సెప్టెంబరు 6 (ఆంధ్రపత్రిక ):** ఎన్టీఆర్, గుంటూరు జిల్లాల్లో సంభవించిన వినాశకరమైన వరదలకు ప్రతిస్పందనగా, హిందుస్థాన్ కోకాకోలా బెవరేజెస్ (హెచ్‌సిసిబి) బాధితులకు అవసరమైన సహాయాన్ని అందించడానికి వనరులను సమీకరించింది. వరద సహాయ బాధితులకు తాగునీటిని అందించడానికి రాష్ట్ర మంత్రి నారా లోకేష్‌తో కలిసి హెచ్‌సిసిబి పని చేసింది. కమ్యూనిటీ ఔట్రీచ్ కోసం కొనసాగుతున్న నిబద్ధతలో భాగంగా, హెచ్‌సిసిబి ఒక్కొక్కటి 1000 మిల్లీ లీటర్లు పరిమాణం కలిగిన 60 వేల కిన్లీ వాటర్ బాటిళ్లను ఏపీ స్టేట్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ ఫైర్ సర్వీసెస్ డిపార్ట్‌మెంట్‌కు సరఫరా చేసింది.

## ఓజోన్, ఓజెన్ బ్రాండ్ అనధికారిక వినియోగంపై నిషేధాజ్ఞను జారీ చేసిన ఢిల్లీ హైకోర్టు

**విజయవాడ,సెప్టెంబరు 6 (ఆంధ్రపత్రిక):** ప్రముఖ ఆర్కిటెక్చరల్ హార్డ్‌వేర్ ఫిట్టింగ్‌లు, సెక్యూరిటీ సొల్యూషన్స్ ప్రదాత ఓజోన్ ఓవర్సీస్ ప్రైవే ట్ లిమిటెడ్, తమ ట్రేడ్‌మార్క్, డిజైన్, కాపీరైట్ ఉల్లంఘన సంఘటనలను ఢిల్లీ హైకోర్టుకు నివేదించటంతో పాటుగా చట్టపరమైన చర్యలను తీసుకోవాల్సిందిగా అభ్యర్థించింది. ఆగస్టు 9న ఢిల్లీ హైకోర్టు ఓజోన్ కు అనుకూలంగా మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. కంపెనీ అనుమతి లేకుండా ట్రేడ్‌మార్క్ ఓజోన్, ఓజెన్ సంబంధిత మెటీరియల్‌లను ఉపయోగించరాదని స్పష్టం చేసింది. మరొక కేసులో, హార్డ్‌వేర్ ఉత్పత్తుల కోసం ట్రేడ్‌మార్క్ ప్లస్ ఓజెన్ ను ఉపయోగించడాన్ని నిషేధిస్తూ, హైదరాబాద్‌లోని క్లాసిక్ గ్లాస్ అండ్ హార్డ్‌వేర్‌పై ఢిల్లీ కోర్టు శాశ్వత నిషేధాన్ని విధించింది

## పబ్లిక్ నోటీసు

నా క్లయింటు అయిన కృష్ణాజిల్లా, బాపులపాడు మండలం, అంపాపురం శివారు సీతారామపురం గ్రామ కాపురస్థురాలు ఈదుపల్లి శ్రీనివాసరావు గారి భార్య ఈదుపల్లి కనకమణి గారి సంజాయిషీపై యావన్మందికి తెలియజేయునది ఏమనగా !
నా క్లయింటుకు తన భర్త గారు అయిన ఈదుపల్లి శ్రీనివాసరావు గారు రిజిస్టరు దఖలు దస్తావేజు ద్వారా కొంత స్థిరాస్థిని దఖలుపర్చియున్నారు. సదరు దఖలాస్థికి సంబంధించిన లింకు దస్తావేజు అనగా ఈదుపల్లి కురిమినాయుడు గారి కుమారుడు శ్రీనివాసరావు గారి పేరున ఈదుపల్లి కురిమినాయుడు గారి కుమారుడు ఈదుపల్లి నారాయణరావు గారు వ్రాయించి, ది. **08-03-2004**వ తేదీన కానుమోలు సబ్ రిజిస్ట్రారు వారి కార్యాలయము నందు దస్తావేజు నెంబరు: **94/2004**గా రిజిస్టరు కాబడిన విక్రయ దస్తావేజు ను నా క్లయింటు తనకు గల మిగిలిన దస్తావేజులతో కలిపి ఒక సంచి నందుంచి, నూజివీడులోని స్టేట్ బ్యాంకు వద్దకు బ్యాంకు పనిమీద ది. **14-08-2024**వ తేదీన తన భర్త గారి మోటారు సైకిలుపై వచ్చి, తిరిగి తన స్వగ్రామం వెళ్లుచుండగా, మర్రిబంధం, మొర్సపూడి గ్రామాల మధ్యలో సదరు దస్తావేజుల గల సంచి జారిపడిపోయినది. దర్మిలా వాటి కొరకు నా క్లయింటు ఆ పరిసర ప్రాంతాలలో వెదికిననూ ఆచూకీ తెలియరాలేదు. సదరు దస్తావేజులు దొరికిన వారు నాకు కానీ, నా క్లయింటుకు కానీ అందజేయగలరు. అలా అందజేసిన వారికి తగిన పారితోషికం కూడా యివ్వబడును.

నూజివీడు
తేదీ : 06-09-2024

ఇట్లు,
(పల్లగాని రాంబాబు)
న్యాయవాది, సెల్ : 9848153188



నేడు వినాయక చవితి కావటంతో పూజా సామాగ్రిని కొనుగోలు చేస్తున్న ప్రజలు..



వరద బాధితుల కోసం ఆహార ధాన్యాలు పంపిణీకి వచ్చిన సివిల్ సప్లై వ్యాన్లు, లారీలు..

ఆంధ్రపత్రిక ఫోటోలు: సిహెచ్.విజయభాస్కర్







బుడమేరు వరద ప్రభావిత ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తున్న ఎన్‌డిఆర్ఎఫ్ సిబ్బంది..




సింగ్ నగర్‌లో డ్రోన్‌ను ఉపయోగించి శానిటైజ్ చేస్తున్న దృశ్యం..



అయోధ్యనగర్‌లో రోడ్లను శుభ్రం చేస్తున్న ఫైర్ సర్వీస్, వీఎంసీ సిబ్బంది...



ముంపునకు గురైన సింగ్ నగర్‌లో సేవలందించిన వైద్య సిబ్బంది..
















విజయవాడ సమీపంలోని వరదల కారణంగా బుడమేరు వాగు మరమత్తులకు సంబంధించిన పనులు జరుగుతున్న దృశ్యం..

# తెలుగు రాష్ట్రాలకు శుభవార్త

(మొదటిపేజీ తరువాయి)

ప్రకటించింది. ఏపీ, తెలంగాణకు రూ.3,300 కోట్లు విడుదల చేసింది.తక్షణ సహాయక చర్యల కోసం ఈ నిధులు విడుదల చేసినట్టు ప్రకటించింది. ఇప్పటికే కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌తో పాటు, కేంద్ర బృందం తెలుగు రాష్ట్రాల్లో పర్యటించి వరదల కారణంగా జరిగిన నష్టాన్ని పరిశీలించింది.

# జగన్‌కు పాస్‌పోర్టు కష్టాలు

**అమరావతి,సెప్టెంబరు 6 (ఆంధ్రపత్రిక):** ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ లండన్ వెళ్లడానికి వేసిన పిటిషన్‌పై హైకోర్టు విచా రణ జరిపింది. జగన్ 20 రోజులపాటు కుటుంబంతో కలిసి లండన్ వెళ్లేందుకు సీబీఐ కోర్టు అనుమతి ఇచ్చినట్టు కోర్టుకు జగన్ తరఫు న్యాయవాది తెలిపారు.విజయవాడ ప్రజా ప్రతినిధుల కోర్టులో కేసు పెండింగ్‌లో ఉందని పాస్ పోర్ట్ కార్యాలయం తెలిపింది.ఎన్వోసీ తీసుకోవాలని జగన్‌కు పాస్ పోర్ట్ కార్యాలయం లేఖ రాసింది. పాస్‌పోర్ట్‌కు సీబీఐ కోర్టు అనుమతి ఇచ్చినా ప్రజా ప్రతినిధుల కోర్టు అనేక షరతులను విధించినట్టు కోర్టుకు జగన్ తరఫు న్యాయవాది తెలిపారు. ఇలా చేయటం చట్టవిరుద్ధమని కోర్టులో వాదనలు వినిపించారు. ఎన్వోసీ ఇచ్చేలా ఆదేశాలు ఇవ్వాలని జగన్ కోరారు. వాదనలు విన్న హైకోర్టు తదుపరి విచారణను సోమవారానికి వాయిదా వేసింది.కాగా, జగన్ 20 రోజులపాటు కుటుంబంతో కలిసి లండన్, యూకే వెళ్లేందుకు అనుమతి ఇవ్వాలని అనుమతి కోరిన విషయం తెలిసిందే. లండన్‌లో కూతురురి చూడటా నికి వెళ్లాలని జగన్ అన్నారు. జగన్ ఈ ఏడాదిలో విదేశీ పర్యటనకు అనుమతి కోరడం ఇది రెండో సారి. ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికలు ముగిశాక కూడా 15 రోజులు పాటు జగన్ విదేశాలకు వెళ్లి వచ్చారు.

# ప్రజలకు అందుబాటులో ఇసుక

(మొదటిపేజీ తరువాయి)

ప్రతి రోజు ప్రజలకు అందుబాటులో ఉంచుతున్నామని వాణిజ్య పన్నుల శాఖ ఛీఫ్ కమీషనర్, గనులు, ఆబ్కారీ శాఖ ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా తెలిపారు. సీఎం సూచనల మేరకు బుకింగ్ కేంద్రాలను ప్రత్యేకంగా నిర్వహిస్తున్నామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలు, వరదల నేపథ్యంలో ఇసుక నిల్వలు తగ్గుముఖం పడుతున్నాయన్నారు. వర్షాకాలం ముగిసిన తురువాత ఇసుక నిల్వలకు కొరత ఉండబోదన్నారు. వర్షాలు తగ్గి, రవాణా పరిస్థితులు మెరుగైన తరువాత వివిధ రీచ్ ల నుండి పూర్తి స్థాయిలో సరఫరా అందుబాటులోకి వస్తుందన్నారు. శనివారం నాటికి 28 ఇసుక నిల్వ కేంద్రాలలో 14,35,957 మెట్రిక్ టన్నులు అందుబాటులో ఉందన్నారు. శుక్రవారం 12,893 మెట్రిక్ టన్నుల ఇసుక కోసం రాష్ట్ర వ్యాప్తంగా 1,009 మంది ధరఖాస్తు చేసుకోగా, 952 ధరఖాస్తుదారులకు 11,739 మెట్రిక్ టన్నుల ఇసుకను సరఫరా చేసామన్నారు. కొన్ని చోట్ల అననుకూల వాతావరణ పరిస్థితుల కారణంగా దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని, వినియోగదారులు తమవంతు సహకారం అందించాలని ముఖేష్ కుమార్ మీనా తెలిపారు.

# ఆర్టికల్ 370 ఒక చరిత్ర..

(మొదటిపేజీ తరువాయి)

పునరుద్ధరణను ఆయన తోసిపుచ్చారు.ఆర్టికల్ 370 చరిత్ర అయిందని, తిరిగి రాదని స్పష్టం చేసింది. ఆర్టికల్ 370 రద్దు, జమ్మూ కాశ్మీర్‌ని రెండు కేంద్రపాలిత ప్రాంతాలుగా మార్చిన తర్వాత తొలిసారిగా ఎన్నికలు జరగబోతున్నాయి. ఇదిలా ఉంటే, జమ్మూ కాశ్మీర్‌లో ప్రధాన పార్టీలైన నేషనల్ కాన్ఫరెన్స్ (ఎన్సీ), పీడీపీలు తమ మేనిఫెస్టోలో ఆర్టికల్ 370 పునరుద్ధరణ హామీలు ఇచ్చిన నేపథ్యంతో అమిత్ షా నుంచి ఈ వ్యాఖ్యలు చేశారు. 2019లో బీజేపీ ప్రభుత్వం ఆర్టికల్ 370ని రద్దు చేసింది.రెండు రోజుల పర్యటన కోసం ఆయన జమ్మూ కాశ్మీర్‌లో ఉన్నారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి బీజేపీకి జమ్మూ కాశ్మీర్ ముఖ్యమైందని అన్నారు. అప్పటి నుంచి ఈ ప్రాంతాన్ని భారత్‌తో కలపాలని అనుకుందని ఆయన అన్నారు. "2014 వరకు జమ్మూ కాశ్మీర్ వేర్పాటువాదులు, ఉగ్రవాదుల నీడలో ఉండేది. వివిధ రాష్ట్ర, జాతీయ నాయకులు దానిని అస్థిరపరిచేందుకు ప్రయత్నించారు. ప్రభుత్వాలు బుజ్జగించే విధానాలను అవలంభించాయి. కానీ, 2014-2024 మధ్య జమ్మూ కాశ్మీర్ అభివృద్ధి సువర్ణాక్షరాలతో లిఖించబడింది" అని ఆయన అన్నారు.ఆర్టికల్ 370 నీడలో వేర్పాటువాదులు, హురియత్ వంటి సంస్థల డిమాండ్లకు ప్రభుత్వాలు తల వంచడం చూశాం. ఆగస్టు 5, 2019న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హయాంలో ఆర్టికల్ 370, 35-ఏ అంశాలు రద్దు తర్వాత ఈ ప్రాంతంలో అభివృద్ధి వేగం పెరిగిందని అన్నారు. నేషనల్ కాన్ఫరెన్స్ మేనిఫెస్టోకి కాంగ్రెస్ మద్దతు ఇస్తుందని అమిత్ షా దుయ్యబట్టారు. "నేను దేశానికి స్పష్టం చేయాలనుకుంటున్నాను: ఆర్టికల్ 370 చరిత్రగా మారింది, ఇది ఎప్పటికీ తిరిగి రాదు మరియు దానిని తిరిగి రావడానికి మేము ఎప్పటికీ అనుమతించము. ఎందుకంటే ఆర్టికల్ 370 కాశ్మీర్‌లో యువతకు తుపాకులు మరియు రాళ్లను అప్పగించడానికి దారితీసింది." అని అన్నారు.

# 2026 కల్లా భోగాపురం పూర్తి

(మొదటిపేజీ తరువాయి)




ఇస్తోందని వివరించారు. 2026, జూన్ కల్లా భోగాపురం ఎయిర్‌పోర్టు పూర్తి చేసే లక్ష్యంతో పనులు వేగంగా జరుగుతున్నాయని చెప్పారు.శుక్రవారం విజయనగరం జిల్లాలో కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు పర్యటించారు. ఈ సందర్భంగా రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ... భోగాపురం ఎయిర్ పోర్టు పనులు ఇప్పటి వరకు 40 శాతం పూర్తయ్యాయని చెప్పారు. ఏపీలో భారీ వర్షాలతో ఇబ్బందులు ఎదురైనా...పట్టుదలతో నిర్మాణ పనులు జరుగుతు న్నాయని చెప్పారు. ఉత్తరాంధ్రలో వలసలు అరికట్టేందుకు ఈ ప్రాజెక్ట్ మంచి అవకాశమని అన్నారు. భూములిచ్చిన రైతులందరికీ న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. విజయవాడ వరద బాధితులను ఆదుకునేందుకు శాయశక్తులా కష్టపడుతున్నామని అన్నారు.కానీ, బాధ్యతతో ఉండాల్సిన ప్రతిపక్ష నాయకుడు జగన్ రాజకీయం చేస్తున్నారని విమర్శలు చేశారు. అసత్య ప్రచారంతో విషయాన్ని తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు.కూటమి ప్రభుత్వం వచ్చి మూడు నెలలు కూడా కాలేదు..ఇంత పెద్ద విపత్తు వచ్చిందని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు వెల్లడించారు.

# తప్పిన వాయుగుండం ముప్పు

**విశాఖపట్నం,సెప్టెంబరు 6 (ఆంధ్రపత్రిక):** నాలుగు రోజుల క్రితం కురిసిన అతి తీవ్ర వర్షాలతో ముంచెత్తిన వరదల ప్రభావంతో అతలాకుతలం అయిన ఆంధ్రప్రదేశ్‌కు విశాఖపట్నం వాతావరణ కేంద్రం గుడ్‌న్యూస్ చెప్పింది. ఏపీకి వాయుగుండం ముప్పు తప్పిందని వెల్లడించింది. దీంతో ఏపీ వాసులు ఊపిరి పీల్చుకున్నట్టు అయింది. కాగా మధ్య బంగాళాఖాతం, ఉత్తర బంగాళాఖాతంలో అల్పపీడనం కొనసాగుతోందని, ఇది ఉత్తర దిశగా పయనిస్తోందని తెలిపింది. 9వ తేదీ నాటికి ఇది ఒడిశా-పశ్చిమ బెంగాల్ తీరాలకు అనుకోని వాయువ్య బంగాళాఖాతంలో వాయుగుండంగా మారే అవకాశం ఉందని చెప్పింది. వాయుగుండం ముప్పు తప్పినప్పటికీ రాగల 24 గంటల్లో కోస్తాంధ్ర జిలాల్లో విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని విశాఖపట్నం వాతావరణ కేంద్రం అప్రమత్తం చేసింది. అల్లూరి, పార్వతీపురం మన్యం, అనకాపల్లి, కాకినాడ జిల్లాలో కొన్ని చోట్ల భారీ వర్షాలు అవకాశం ఉందని హెచ్చరించింది. శనివారం ఏలూరు, శ్రీకాకుళం, అల్లూరి పార్వతీపురం జిల్లాలలో అక్కడక్కడ వర్షాలు పడే ఛాన్స్ ఉందని తెలిపింది. తీరం వెంబడి బలమైన గాలులు వీస్తాయని, మత్స్యకారులు వేటకు వెళ్లరాదని హెచ్చరించింది.

# తెలంగాణ పిసిసి చీఫ్‌గా మహేశ్‌కుమార్ గౌడ్




**హైదరాబాద్,సెప్టెంబరు 6 (ఆంధ్రపత్రిక):** తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్ నియామకం అయ్యారు. ఈ విషయాన్ని శుక్రవారం ఐఏసీసీ అధికారికంగా ప్రకటించింది.రెండు వారాల క్రితమే ప్రక్రియ పూర్తిగా.. ఇవాళ అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. అయితే వివిధ సామాజిక కోణాల్లో అధ్యక్షుడి ఎంపికపై చర్చలు జరిగాయి. ఇటీవల ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీలు.. సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిలతో ఇటీవల ఢిల్లీ వేదికగా ప్రత్యేకంగా చర్చించారు. ఈ చర్చలో బీసీ సామాజిక వర్గానికి చెందిన నేతకు పీసీసీ పదవిని కట్టబెట్టాలనే తుది నిర్ణయానికి వచ్చి.. మహేశ్ కుమార్కు బాధ్యతలు అప్పగించారు.

# సాధారణ పరిస్థితులు రావాలి

(మొదటిపేజీ తరువాయి)

పూడ్చాలి.. అదే మా లక్ష్యం. బుడమేరు మూడో గండిని పూడ్చేందుకు సైన్యం కూడా వచ్చారు. మూడో గండిని ఇవాళ రాత్రికి పూడ్చాలని సర్వశక్తులు ఒడ్డు తున్నాం. సహాయక చర్యలు యుద్ధప్రాతిపదికన చేపట్టాం. 149 అర్బన్, 30 రూరల్ సచివాలయాల నుంచి పనులు చేపట్టాం. 3.12 లక్షల ఆహార పొట్లాలు, 11.5 లక్షల వాటర్ బాటిళ్లు, పాలు, బిస్కెట్లు, కొవ్వొత్తులు పంపిణీ చేశాం. నీరు నిల్వ ఉన్న చోట తప్ప మిగతా ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా పునరుద్ధరించాం. గ్రామీణ ప్రాంతాల్లో మొత్తం విద్యుత్ కనెక్షన్లు ఇచ్చాం. వరద ప్రాంతాల్లో 72శాతం పారిశుద్ధ్య పనులు పూర్తి చేశాం. 7,100 మంది పారిశుద్ధ్య సిబ్బంది పనిచేస్తున్నారు. 1,300 పీడీఎస్ వాహనాలు తిరుగుతున్నాయి. ప్రతి కుటుంబానికి నిత్యావ సరాల కిట్ ఇస్తున్నాం. మూడ్రోజుల్లో అందరికీ అందుతాయని సీఎ చంద్రబాబు వివరించారు. విజయవాడలోన వరద ముంపు ప్రాంతాల్లో సీఎం చంద్రబాబు శుక్రవారం ఏరియల్ సర్వే చేశారు. వరదలకు మూల కారణమైన బుడమేరు డ్రైన్, కొల్లేరు ప్రాంతాలను ఆయన పరిశీ లించారు. వరద ప్రవాహం, ముంపు, గండ్లు పడిన ప్రాంతాలను సర్వే చేశారు. ప్రకాశం బ్యారేజీ దిగువన కృష్ణా నదీ ప్రవాహాన్ని పరిశీ లించారు. అంతకుముందు నగరంలో కొనసాగుతోన్న వరద సహాయక చర్యలపై మంత్రులు, అధికారులతో సీఎం టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. కొన్ని ప్రాంతాల్లో వరద తగ్గగా పారిశుద్ధ్య పనులు కొనసాగుతున్నాయి. వీటిపై పూర్తి వివరాలను అధికారులు సీఎంకు వివరించారు, కాలనీలు, ఇళ్లు, షాపుల్లో బురదను తొలగించాలని.. చెత్తా చెదారాన్ని ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని ఆదేశించారు. వరదలకు ఇళ్లల్లో చెడిపోయిన ఎలక్ట్రిక్ వస్తువులను రిపేర్ చేయించేందుకు నిపుణులను పిలిపించాలని సూచించారు. అటు, బుడమేరుకు పడిన గండ్ల పూడ్చివేత పనులను అధికారులు సీఎంకు తెలిపారు. మరోవైపు, బుడమేరు గండ్ల పూడ్చివేతలో భారత ఆర్మీకి చెందిన టాస్క్ ఫోర్స్ విభాగం పనిచేస్తోంది. ఇప్పటికే పనులు చేపట్టి యుద్ధ ప్రాతిపదికన రెండు గండ్లను పూడ్చివేశారు. ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం కొండపల్లి కవులూరు వద్ద గండిని పూడ్చివేత పనులను ఆర్మీ ఇంజినీరింగ్ టాస్క్ ఫోర్స్ వింగ్, రాష్ట్ర ప్రభుత్వం ఇంజినీరింగ్ అధికారులు పర్యవేక్షిస్తున్నారు. ప్రత్యేక పరికరాలతో రంగంలోకి దిగగా.. శుక్రవారం సాయంత్రం వరకూ గండిని పూడ్చే అవకాశాలున్నట్లు తెలుస్తోంది. గండ్ల పూడ్చివేతతో విజయవాడకు వరద ప్రవాహం తగ్గనుంది.అటు, వరద ప్రభావిత ప్రాంతాల్లో బాధితులకు నిత్యావసర కిట్లను ప్రభుత్వం అందిస్తోంది. దాదాపు 2 లక్షల కుటుంబాలకు వీటిని అందించేలా చర్యలు చేపట్టింది. మొదటి రోజు 50 వేల కుటుంబాలకు కిట్లు అందించారు. ఒక్కో కుటుంబానికి 25 కేజీల బియ్యం, కిలో కందిపప్పు, కిలో పంచదార, 2 కిలోల ఉల్లి, 2 కిలోల బంగాళదుంపలు, లీటర్ నూనె అందజేస్తున్నారు. ఈ పోస్ మిషన్ ద్వారా వీటిని పంపిణీ చేస్తున్నారు. రేషన్ కార్డు లేని వారికి.. ఆధార్, బయోమెట్రిక్ ద్వారా కిట్ ఇస్తున్నారు.విజయవాడ నగరం ఇప్పుడిప్పుడే వరద నుంచి కోలుకుంటోంది. అయితే, కొన్ని ప్రాంతాల్లో ఇంకా వరద తగ్గలేదు. అజిత్ సింగ్ నగర్‌లోని పలు ప్రాంతాల్లోకి గురువారం కంటే శుక్రవారం మరో అడుగు నీరు చేరింది. దీంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. రామకృష్ణాపురం, రాజరాజేశ్వరిపేట ప్రాంతాల్లో వరద ప్రవాహం కొనసాగుతుండగా స్థానికులు బంధువులు ఇళ్లకు వెళ్తున్నారు. పునరావాస కేంద్రాల్లో బాధితులకు ఆహారం, తాగునీరు పంపిణీ చేస్తున్నారు. వరద తగ్గిన ప్రాంతాల్లో అంటువ్యాధులు ప్రబలకుండా పారిశుద్ధ్య కార్యక్రమాలు వేగవంతం చేశారు. వైద్య శాఖ బాధితులకు మందులు పంపిణీ చేస్తోంది. మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో వరద బాధితులకు తక్కువ ధరకే కూరగాయలు అందిస్తున్నారు.

# ముంబై ప్రాపర్టీ నుంచి లక్షల్లో అద్దె

## సెబీ ఛైర్‌పర్సన్ మాధవీ పురి బుచ్‌పై ఆరోపణలు

**న్యూఢిల్లీ,సెప్టెంబరు 6 :** సెబీ ఛైర్‌పర్సన్ మాధవీ పురి బుచ్‌పై మరోసారి సంచలన ఆరోపణలు చేసిన కాంగ్రెస్.. ముంబయిలో ఓ ప్రాపర్టీ నుంచి అద్దెగా రూ.లక్షలు పొందుతున్నారని పేర్కొంది. సెబీ దర్యాప్తు చేస్తున్న ఓ సంస్థకు ఆ కార్యాలయం అనుబంధంగా ఉందని తెలిపింది. సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డు ఛైర్‌పర్సన్ మాధవీ పురి బుచ్‌పై కాంగ్రెస్ మరోసారి సంచలన ఆరోపణలు చేసింది. ముంబయిలో మాధవికి చెందిన ఓ ప్రాపర్టీని సెబీ దర్యాప్తు చేస్తున్న ఓ సంస్థకు అద్దెకి ఇచ్చినట్లు పేర్కొంది. దాన్నుంచి ఆమె ఆదాయం పొందుతున్నట్లు ఆరోపించిన కాంగ్రెస్.. ఇది అవినీతికి సంబంధించిన వ్యవహారమని దుయ్యబట్టింది. దీనిపై ప్రధాని మోదీ ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించింది. 'ఇది కేవలం సొంత ప్రయోజనాలకు సంబంధించిన అంశం కాదు. అవినీతికి సంబంధించిన కేసు. సెబీ సభ్యురాలిగా ఉన్న బుచ్.. ముంబయిలోని ఓ ప్రాపర్టీని 2018-19లో క్యారల్ ఇన్ఫో సర్వీసెస్ అనే సంస్థ అద్దెకు ఇచ్చారు. ఇన్‌సైడర్ ట్రేడింగ్ సహా అనేక కేసుల్లో సెబీ దర్యాప్తు చేస్తున్న ఓ కంపెనీకి క్యారల్ ఇన్ఫో అనుబంధ సంస్థగా ఉంది. ఆ రెండు కంపెనీల ప్రమోటర్లు కూడా ఒకరే. 2018-19 నుంచి 2023-24 వరకు అద్దె రూపంలో మాధవీ మొత్తంగా రూ.2.16 కోట్లు పొందారు' అని మాధవీ పురి బుచ్‌పై కాంగ్రెస్ నేత పవన్‌ఖేడా ఆరోపణలు చేశారు. సెబీకి సమగ్రత, జవాబుదారీతనం పతనమైందనడానికి ఇంతకంటే ఏం ఆధారాలు కావాలని కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేష్ ప్రశ్నించారు. ఈ వ్యవహారంపై ప్రధాని మోదీ ఎందుకు చర్యలు తీసుకోవడం లేదన్నారు. 2017 నుంచి 2021 వరకు సెబీ సభ్యురాలిగా ఉన్న మాధవి, 2022 మార్చి 2న సెబీ ఛైర్‌పర్సన్‌గా నియమితులయ్యారు. 2017లో ఆమె సెబీలో చేరినప్పటినుంచి, ఇప్పటివరకు ఐసీఐసీఐ బ్యాంకు అధికారి హోదాలో జీతభత్యాలు అందుకున్నారని తెలిపింది. సెబీ సభ్యురాలిగా ఉన్నప్పుడు ఐసీఐసీఐ బ్యాంకుపై వచ్చిన ఫిర్యాదులపై విచారణ జరుపుతూనే, అదే బ్యాంకు నుంచి ఆదాయం పొందారన్న విషయం ప్రధాని మోదీకి తెలుసా అని కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే ప్రశ్నించారు. అయితే 2013 అక్టోబరు 31న బుచ్ పదవీవిరమణ చేసిన తర్వాత నుంచి ఆమెకు పదవీవిరమణ ప్రయోజనాలు మినహా ఎటువంటి వేతన చెల్లింపులు చేయలేదని ఐసీఐసీఐ బ్యాంక్ స్పష్టంచేసింది.

# శరవేగంగా బుడమేరు గండి పూడ్చివేత

**విజయవాడ,సెప్టెంబరు 6 (ఆంధ్రపత్రిక):** బుడమేరుకు గండి పడిన ప్రాంతంలో కుండపోతగా వర్షం కురుస్తోంది. అయితే వర్షం కురుస్తున్నప్పటికీ గండి పూడ్చివేత పనులు కొనసాగుతున్నాయి. గండి పూడ్చుతూనే మరోవైపు నీటిని కట్టడి చేసేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నారు. మచిలీపట్నం నుంచి వచ్చిన బోట్లను బుడమేరు గండి పడిన ప్రాంతానికి తరలించారు. తాత్కాలికంగా రేకుల ద్వారా వరద నీటికి అడ్డుకట్ట వేయాలని అధికారులు భావిస్తున్నారు. మరోవైపు గండి పడిన ప్రాంతానికి పెద్ద స్థాయిలో మిలిటరీ అధికారులు చేరుకున్నారు. 6వ మద్రాస్ మిలిటరీ బెటాలియన్ నుంచి వచ్చిన 120 మంది అధికారులు, జవాన్లు వచ్చారు. మరికొద్ది సేపట్లోనే మిలిటరీ ఆధ్వర్యంలో గండి పూడ్చివేత కార్యక్రమం మొదలుకానుంది. తాత్కాలికంగా రాడ్డులతో వంతెనల్లాగా నిర్మాణం చేసి దాంట్లో రాళ్లు వేసి పూడుస్తామని మిలిటరీ అధికారులు చెబుతున్నారు. ప్రణాళికలో భాగంగా మరి కొద్ది సేపట్లో బుడమేరు గండి పడిన ప్రాంతానికి మిలిటరీ అధికారుల సామాగ్రి చేరనుంది. మరోవైపు బుడమేరులో వరద ఉధృతి కొనసాగు తోంది. ఉదయం నుంచి రెండు మేర పెరిగిన నీటి ప్రవాహం మధ్యాహ్నానికి మరో రెండు అడుగులు పెరిగింది. దీంతో దాదాపు ఆరు కిలోమీటర్ల మేర రోడ్లు మునిగిపోయాయి. ఎగువ నుంచి భారీగా వస్తున్న వరద నీటితో నందివాడ మండలంలోని 12 గ్రామాలు జలదిగ్బంధంలో మునిగిపోయాయి. బుడమేరు వరద కాస్త తగ్గుముఖం పట్టడంతో గురువారం ప్రజలు తమ నివాసాల్లోకి వెళ్లి బురదను శుభ్రం చేస్తున్నారు. అయితే ఈరోజు మళ్లీ వరద నీరు ఇంట్లోకి రావడంతో ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# వరదల వల్ల సుమారు 5,438 కోట్ల నష్టం

## విపత్తు నిర్వహణ నిధి నుంచి రూ.3,448 కోట్ల సాయం

## సుమారు 5,438 కోట్ల నష్టం జరిగినట్టు సిఎం రేవంత్ వెల్లడి



**హైదరాబాద్,సెప్టెంబరు 6 (ఆంధ్రపత్రిక):** ఇటీవల కురిసిన భారీ వర్షాలతో అతలాకుతలం అయిన తెలుగు రాష్ట్రాలు ఆంధ్రప్రదేశ్, తెలంగాణలకు కేంద్ర ప్రభుత్వం భారీ సాయం ప్రకటించింది. విపత్తు నిర్వహణ నిధి నుంచి రూ.3,448 కోట్లను కేంద్రం కేటాయించింది. తక్షణ సహాయం అందించడానికి పక్రియ జరుగుతోందని, ఈ నిధుల్లో కేంద్రం వాటా కూడా ఉందని కేంద్ర వ్యవసాయ శాఖా మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ప్రకటించారు. రెండు రాష్ట్రాల్లో సంభవించిన వరదల సహాయ కార్యక్రమాలకు నిధులు విడుదల చేయనున్నట్లు ఆయన తెలిపారు. కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఇవాళ శుక్రవారం తెలంగాణలోని వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించారు. సామాన్య ప్రజలు, రైతులతో సమావేశమై సమస్యలపై చర్చించారు. అంతకు ముందు ఆయన ఆంధ్రప్రదేశ్‌లో కూడా పర్యటించారు. చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సమర్థతతో పని చేస్తోందని ఆయన వ్యాఖ్యానించారు. కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌కి పూర్తి మద్దతు ఇస్తుందని ప్రకటనలో శివరాజ్ సింగ్ చౌహాన్ స్పష్టం చేశారు. రాష్ట్రంలో వరద నష్టం తీవ్రంగా ఉందని, తక్షణ సాయంతో పాటు శాశ్వత పునరుద్ధరణ పనులకు తగిన నిధులు కేటాయించాలని కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివ్‌రాజ్‌సింగ్ చౌహాన్‌ను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కోరారు. రాష్ట్రంలో వరదల వల్ల సుమారు 5,438 కోట్ల నష్టం జరిగినట్టు ప్రాథమికంగా అంచానా వేసినట్టు వివరించారు. ఎస్‌డీఆర్‌ఎఫ్ నిధుల విడుదల విషయంలో మార్గదర్శకాలను సడలించాలని కోరారు. సచివాలయంలో కేంద్ర మంత్రికి వరద ప్రభావం, నష్టాన్ని ముఖ్యమంత్రి, అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఆంధప్రదేశ్‌కు ఎలాంటి సాయం చేస్తారో తెలంగాణకూ అదే స్థాయిలో చేయాలని, రెండు రాష్ట్రాలనూ ఒకే విధంగా చూడాలని సీఎం కోరారు. పలు జిల్లాల్లో ఒక్క రోజే 40 సెం.మీ వర్షం కురిసిందని, వరద ప్రభావిత జిల్లాల్లో పరిస్థితి దారుణంగా ఉందని సీఎం చెప్పారు. రహదారులు, ఇళ్లు, బ్రిడ్జిలు పూర్తిగా దెబ్బతిన్నాయని.. రాకపోకలు స్తంభించాయని సీఎం తెలిపారు. ప్రభావిత ప్రాంతాల్లో తీవ్ర పంట నష్టం జరిగిందని.. పొలాలన్నీ రాళ్లు, ఇసుక మేటలతో నిండిపోయాయని వివరించారు. తక్షణ సాయంగా రాష్ట్ర ప్రభుత్వం తరపున బాధిత కుటుంబాలకు రూ.10వేలు పంపిణీ చేస్తున్నట్లు కేంద్ర మంత్రికి సీఎం చెప్పారు. కేంద్ర మంత్రి బండి సంజయ్, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీఎస్ శాంతికుమారి వివిధ శాఖల ఉన్నతాధికారులు సమావేశంలో పాల్గొన్నారు. ఇవాళ తెలంగాణలో వరద నష్టంపై సచివాలయంలో కేంద్రమంత్రి శివరాజ్ చౌహాన్‌తో సీఎం రేవంత్ రెడ్డి, అధికారుల సమావేశం ముగిసింది. రాష్ట్రంలో జరిగిన వరద ప్రభావిత ప్రాంతాల దృశ్యాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్, ఫోటో ఎగ్జిబిషన్ ద్వారా వివరించారు.

# ప్రచారంలో దూసుకుపోతున్న కమలా హ్యారిస్

**వాషింగ్టన్,సెప్టెంబరు 6 :** అమెరికా అధ్య క్ష ఎన్నికల్లో డెమోక్రట్, రిపబ్లికన్ అభ్యర్థుల మధ్య తీవ్ర పోటీ కొనసాగుతోంది. ప్రచారంలో దూసుకెళ్తున్న ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నకు గట్టి పోటీ ఇస్తున్నారు. ఈ క్రమంలో ఆమెకు భారీ స్థాయిలో మద్దతు వస్తున్నట్లు తెలుస్తోంది. ఆగస్టులో ట్రంప్‌నకు వచ్చిన విరాళాల కంటే హారిస్ రెట్టింపు విరాళాలు సేకరించడం గమనార్హం.డెమోక్రట్ తరఫున అభ్యర్థిత్వం ఖరారైన తర్వాత కమలా హారిస్ పూర్తి స్థాయి ప్రచారాన్ని మొదలుపెట్టారు. ఇందులో భాగంగా ఆగస్టులో 30లక్షల మంది దాతల నుంచి 36.1కోట్ల డాలర్ల విరాళాలను సేకరించారు. సెప్టెంబర్‌లో న్యూయార్క్, అట్లాంటా, లాస్ ఏంజిల్స్, శాన్ ఫ్రాన్సిస్కోలలో పలు కార్యక్రమాలు నిర్వహించేందుకు హారిస్ బృందం ఏర్పాట్లు చేస్తోంది. ట్రంప్ మాత్రం ఆగస్టులో 13కోట్ల డాలర్లను మాత్రమే సేకరించినట్లు ఆయన బృందం వెల్లడించింది. నవంబర్‌లో జరగనున్న అధ్యక్ష ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా డెమోక్రటిక్, రిపబ్లికన్ పార్టీలు ముమ్మర ప్రచారం చేస్తున్నాయి. ఇందుకోసం మొత్తంగా 1 బిలియన్ డాలర్లు ఖర్చు చేయనున్నట్లు అంచనా. ప్రకటనలు, ఆయా రాష్ట్రాల్లో ప్రచారానికయ్యే ఖర్చుల కోసం నిధులను సేకరిస్తున్నాయి.

# వరద బాధితులకు విఐటి విశ్వవిద్యాలయం విరాళం

## వరద బాధితుల కొరకు ముఖ్యమంత్రి సహాయ నిధికి 1 కోటీ 57 లక్షల 50 వేలు విరాళాన్ని అందించిన విఐటి విశ్వవిద్యాలయం



**విజయవాడ,సెప్టెంబరు 6 (ఆంధ్రపత్రిక):** ఇటీవల సంభవించిన వరదల కారణంగా నష్టపోయిన ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వానికి అండగా ఉండేందుకు, శుక్రవారం నాడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని విజయవాడ లోని కలెక్టర్ ఆఫీస్ నందు కలిసి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ.1,57,50,000/- (1 కోటీ 57 లక్షల 50 వేలు) విరాళాన్ని అందించిన డా.. జి. విశ్వనాథన్ (విఐటి విశ్వవిద్యాలయ వ్యవస్థాపకుడు), శంకర్ విశ్వనాథన్ (విఐటి వైస్ ప్రెసిడెంట్). ఇందులో రూ.1,50,00,000/- (1 కోటి 50 లక్షలు) విఐటి విశ్వవిద్యాలయం ద్వారా, మిగిలిన రూ.7,50,000/- (7 లక్షల యాభై వేలు) విఐటి-ఏపి విశ్వవిద్యాలయ అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు స్వచ్ఛందంగా అందించినవి. ఈ కార్యక్రమంలో డా.. ఎస్.వి. కోటా రెడ్డి (వైస్ ఛాన్సలర్), డా.. జగదీష్ చంద్ర ముదిగంటి (రిజిస్ట్రార్) పాల్గొన్నారు.

# హరియాణా ఎన్నికల వేళ..

## - కాంగ్రెస్‌లో చేరిన రెజ్లర్లు వినేశ్ ఫొగాట్, బజరంగ్ పునియా



**న్యూఢిల్లీ,సెప్టెంబరు 6 :** హరియాణా ఎన్నికల వేళ కీలక పరిణామం చోటుచేసుకుంది. భారత స్టార్ రెజ్లర్లు వినేశ్ ఫొగాట్, బజరంగ్ పునియా కాంగ్రెస్ పార్టీలో చేరారు. దిల్లీలో పార్టీ ప్రధాన కార్యాలయంలో సీనియర్ నేతల సమక్షంలో వీరిద్దరూ హస్తం కండువా వేసుకున్నారు. దీనికి ముందు ఈ రెజ్లర్లు అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నివాసానికి వెళ్లి ఆయనను కలిశారు. మరోవైపు, పార్టీలో చేరడానికంటే ముందే.. భారత రైల్వేలో తమ ఉద్యోగాలకు వినేశ్, పునియా రాజీనామా చేశారు. హరియాణా అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల కమిటీ ఇటీవల భేటీ అయ్యింది. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులపై చర్చ జరిపిందని పార్టీ వర్గాలు వెల్లడించాయి. ఈ నేపథ్యంలోనే రెండు రోజుల క్రితం వినేశ్ ఫొగాట్, బజ్‌రంగ్ పునియా. కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీతో భేటీ అయ్యారు. ఆ ఫొటోను కాంగ్రెస్ పార్టీ తమ 'ఎక్స్' ఖాతాలో షేర్ చేసింది. దాంతో వారు కాంగ్రెస్‌లో చేరడం దాదాపు ఖాయమంటూ వచ్చిన వార్తలు.. తాజాగా నిజమయ్యాయి. ఇదిలాఉంటే.. నేడో, రేపో కాంగ్రెస్ అభ్యర్థుల జాబితాను విడుదల చేసే అవకాశాలున్నాయి. అందులో వీరికి టికెట్లు దక్కే సంకేతాలు కన్పిస్తున్నాయి.అధిక బరువు కారణంగా అనర్హత వేటు పడటంతో స్టార్ రెజ్లర్ వినేశ్ ఫొగాట్ ఒలింపిక్స్ కల చెదిరింది. దాంతో ఆమె భవిష్యత్తు ప్రయాణంపై సర్వత్రా ఆసక్తి నెలకొన్న తరుణంలో ఈ పరిణామం చోటుచేసుకుంది. ఇటీవల ఆమె ఒలింపిక్స్ ముగించుకొని స్వదేశానికి చేరుకున్న సమయంలో.. ఎయిర్‌పోర్టు వద్ద కాంగ్రెస్ (అనీనిణస।బబ) ఎంపీ దీపిందర్ హుడా ఆమెకు స్వాగతం పలికారు. అంతకుముందు కూడా వినేశ్‌ను రాజ్యసభకు పంపాలంటూ కొంతమంది కాంగ్రెస్ నేతలు అభిప్రాయం వ్యక్తంచేసిన సంగతి తెలిసిందే. భారత రెజ్లింగ్ సమాఖ్య మాజీ అధ్యక్షుడు బ్రిజ్‌భూషణ్ శరణ్ సింగ్‌పై పలువురు మహిళా రెజ్లర్లు లైంగిక వేధింపుల ఆరోపణలు చేసిన సంగతి తెలిసిందే. ఆ క్రమంలో జరిగిన ఆందోళనల్లో వినేశ్, పునియా కీలకంగా వ్యవహరించిన సంగతి తెలిసిందే. గత హరియాణా అసెంబ్లీ ఎన్నికలకు ముందు వినేశ్ సోదరి బబితా 2019లో భాజపాలో చేరిన సంగతి తెలిసిందే. ఆ ఏడాది జరిగిన ఎన్నికల్లో దాద్రి స్థానం నుంచి పోటీ చేసిన ఆమె.. ఓటమి పాలయ్యారు. త్వరలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో మరోసారి ఆమెకు కమలం పార్టీ టికెట్ ఇవ్వనున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఇప్పుడు అదే స్థానం నుంచి వినేశ్‌ను దించాలని కాంగ్రెస్ ప్రణాళికలు రచిస్తున్నట్లు సమాచారం. ఇదే నిజమైతే ఈసారి హరియాణా అసెంబ్లీ ఎన్నికల్లో ఫొగాట్ సిస్టర్స్ పోరు దేశవ్యాప్తంగా ఆసక్తికరంగా మారనుంది. ఈ రాష్ట్రంలో అక్టోబరు 5న అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. 8న ఫలితాలు వెల్లడికానున్నాయి.

# ప్రజల కోసం ఎంత కష్టమైన చేయాలి



**బాపట్ల సెప్టెంబర్ 6 (ఆంధ్రపత్రిక) :** మీకోసం కంటి మీద కునుకు లేకుండా రాత్రి పగలు ఇక్కడే ఉన్నా... మీకు ఎలాంటి సమస్యలు రానివ్వకుండా చర్యలు తీసుకుంటున్నానని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి భరోసా ఇచ్చారు. భట్టిప్రోలు, రేపల్లె మండలాలలోని లంక గ్రామాలలో జిల్లా కలెక్టర్ శుక్రవారం విస్తృతంగా పర్యటించారు. లంక గ్రామాలలో ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. జిల్లా కలెక్టర్ వాహనం చూడగానే గ్రామస్తులు అక్కడకు చేరుకుని చేతు లెత్తి దండం పెట్టారు. మీరు అందించిన సహాయం వెలకట్టలేని దంటూ గ్రామస్తులు పొగడ్తలతో ముంచెత్తారు. దేవునితో సమానం గా మాకు సహాయం చేస్తున్నారంటూ దండం పెట్టిన లంక గ్రామాల ప్రజలు జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి కి హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలిపారు. ప్రకృతి వరదతో ముం చితే దేవుడిలా మాకు సహాయక చర్యలు అందించారని చేతులెత్తి మొక్కారు. వరద ముంపు తో నిరాశ్రయులైన మాకు కొండంత అండగా నిలిచి ఆహార పదార్థా లు, మినరల్ వాటర్ సమృద్ధిగా ఇచ్చి ఆదుకున్నారని కలెక్టర్ ను ప్రశంసించారు. గతంలో ఎన్నో వరదలు చూశాము, అధికారులు సక్రమంగా స్పందించేవారు కాదు, ఇప్పుడైతే అలాంటి పరిస్థితి కనిపించ లేదని గ్రామస్తులు పదే పదే చెప్పారు. ప్రస్తుతం అత్యంత వేగంగా సహాయం అందుతుందని అడుగడుగునా గ్రామస్తులు నిరాజనం పలికారు. ఏ కలెక్టర్ చేయలేనంతగా సహాయక చర్యలు గొప్పగా చేశారని వందల మంది గొంతుకలు గల మెత్తాయి. ఇప్పుడైతే సర్వం కోల్పోయిన వారిని ఆదుకుంటామంటూ భరోసా ఇవ్వడం మాకు ఎంతో ఆత్మస్థైర్యాన్ని నింపిందని గ్రామస్తులు తెలిపారు. సేవకుల్లా యంత్రాంగమంతా మీకోసం పనిచేస్తుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. రేషన్ షాప్ వద్ద నిత్యవసర సరుకులను గ్రామస్తులకు పంపిణీ చేశారు. ఆధార్, రేషన్ కార్డులు వరదలో కొట్టుకు పోయాయని చింతమోటు గ్రామస్తులు కలెక్టర్ కు విన్నవించారు. స్పందించిన కలెక్టర్ రేషన్ కార్డు లేని 20 కుటుంబాలకు నిత్యవసర సరుకులు ఇవ్వాలని తహసిల్దార్ ను కలెక్టర్ ఆదేశించారు. ఐదెకరాలలో జామ తోట వేశానని, ఈ క్రాప్ లో నమోదు కాలేదని కౌలు రైతు చెప్పడంతో తక్షణమే నమోదు చేస్తామని హామీ ఇచ్చారు. పశువులకు దాణా లేక ఇబ్బందులు పడుతున్నామని పశుపోషకులు కలెక్టర్ కు వివరించారు. బాపట్ల జిల్లాలో 90 రైస్ మిల్లులు ఉండగా వారితో మాట్లాడి 20 టన్నుల పశువుల దాణా కింద తౌడు అందిస్తామని చెప్పారు. అది గాకుండా సంగం డెయిరీ నుంచి ఒక్కొక్కరికి 25 కేజీలు చొప్పున పశువుల దాణా వచ్చేలా చర్యలు తీసుకుంటా మన్నా రు. గృహాలు నష్ట పోయిన వారికి తక్షణమే పరిహారం అందిస్తామని కలెక్టర్ వెంకట మురళి చెప్పారు. గృహం పూర్తిగా నష్టపోతే రూ.1,25,000లు పరిహారం వస్తుందన్నారు. పెదలంకలో 427 కుటుంబాలు ఉండగా, 1276 మంది ప్రజలు జీవనం సాగిస్తు న్నారని నష్టపో యిన కుటుంబాలకు సహాయం అందించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారన్నారు. మీ అందరికీ నాణ్యమైన భోజనం, తాగునీరు, అల్పాహారం, కేకులు, బిస్కెట్లు వచ్చాయా అంటూ ఆరా తీశారు. పోలేరు వద్ద మురికివాగు దిగువకు వెళ్లకుండా మట్టితో పూడ్చడంతో వరద నీరు గ్రామం నుంచి బయటకు వెళ్లడం లేదని గ్రామస్తులు ఆయన దృష్టికి తెచ్చారు. తక్షణమే తొలగించాలని ఆర్డీవోను ఆదేశించారు. భారీ వర్షాలు వరదతో ఈనెల పింఛన్ 33 మందికి రాలేదని లబ్ధిదారులు విన్నవించడంతో ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్తానని కలెక్టర్ హామీ ఇచ్చారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాలతోనే యుద్ధ ప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టామని కలెక్టర్ తెలిపారు. వరద బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ఓలేరు పల్లెపాలెంలో కృష్ణానది వరద ప్రవాహంతో 50 మీటర్ల వెడల్పున 50 ఎకరాలు కోతకు గురయ్యాయని గ్రామస్తులు తెలిపారు. కోతకు గురైన భూములను పరిశీలించారు. నది ఒడ్డున పూర్తిగా దెబ్బతిన్న వల్లభనేని నాంచారమ్మ నాగేశ్వరరావు గృహాన్ని పరిశీలించారు. ఆ కుటుంబానికి తక్షణమే నివేశ స్థలం కేటాయించాలని తహసిల్దార్ ను ఆయన ఆదేశించారు. దెబ్బతిన్న మొక్కజొన్న, బొప్పాయి తదితర పంటలను ఆయన పరిశీలించారు.

నష్టపోయిన వారందరికీ పరిహారం వస్తుందని భరోసా ఇచ్చారు. లంకలోని గ్రామస్తులకు అంటువ్యాధు లు సంక్రమించకుండా వైద్యాధికారులు నాణ్యమైన వైద్యం అందించాలని కలెక్టర్ ఆదేశించారు. రేపల్లె మండలం పెను మూడి వారధి పక్కనే ఉన్న పల్లెపాలెంలో పర్యటించారు. పల్లెపాలెం లో పూర్తిగా నేలకొరిగిన సుబ్బారావు సుజాత గృహాన్ని కలెక్టర్ పరిశీలించారు. మీకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. నష్ట పరిహారం ఇస్తామని, నూతన గృహ నిర్మాణానికి నగదు ఇస్తామని కలెక్టర్ తెలిపారు. పైపులైన్ ద్వారా వచ్చే తాగునీటిని కాచి వడ కట్టుకొని తాగాలని సూచించారు. డయేరియా వంటి ప్రాణాంతక వ్యాధుల రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. తెలిపారు. బోట్లు, వలలు దెబ్బతిన్న వారికి పరిహార చెల్లిస్తామని వారికి హామీ ఇచ్చారు.ఆయన వెంట ఆర్డిఓ హేలా షారోన్, గృహ నిర్మాణ శాఖ పిడి ప్రసాద్, పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ హనుమంతరావు, తదితరులు ఉన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధికి 10 లక్షలు
# విరాళం ఇచ్చిన పెద్దిరెడ్డి గోపాల్ రెడ్డి



**తాడేపల్లి ,సెప్టెంబరు, 6 (ఆంధ్రపత్రిక):** శర్వాణి ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ చైర్మన్ మరియు మేనే జింగ్ డైరెక్టర్ పెద్దిరెడ్డి గోపాల్ రెడ్డి, జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి తో కలిసి ఈనెల 6వ తేదీన విద్యుత్ శాఖ మాత్యులు గొట్టి పాటి రవికుమార్ ను తాడే పల్లి లోని వారి గృహంలో కలిసి 10 లక్షల రూపాయల చెక్కును వరద బాధితుల సహాయం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయనిధికి అందించారు. ఈ సందర్భంగా జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి ప్రసంగిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రులు, అధికార యంత్రాంగం ,ప్రజా ప్రతినిధులు అహర్నిశలు కృషి చేస్తూ వరద బాధితులకు యుద్ధ ప్రాతిపదికన సహాయం అందించటం హర్షనీయమన్నారు. మానవతా దృక్పథంతో సినీ రంగ ప్రముఖులు, స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి వరద బాధితులను ఆదుకోవటం అభినందనీయమన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు ఒకరోజు వేతనాన్ని ప్రకటించడం, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ 6 కోట్ల రూపాయలు అందించడం హర్షనీయమన్నారు. కేంద్ర ప్రభుత్వం వరద వలన వచ్చిన నష్టాన్ని అంచనా వేసి త్వరలో ఆర్థిక సహకారాన్ని అందిస్తుందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

## జిల్లా ఉత్తమ వైజ్ఞానిక పురస్కారానికి కృషి చేసిన ఉపాధ్యాయుడికి జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి సన్మానం



**కలిదిండి, సెప్టెంబర్ 6 ( ఆంధ్రపత్రిక):** ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గం కలిదిండి మండలం జడ్పీ ఉన్నత పాఠశాల వైజ్ఞానిక పురస్కారానికి కృషి చేసిన గురువు మేడం రామకృష్ణ ఉపాధ్యాయుడు కి జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి, జిల్లా ఉత్తమ వైజ్ఞానిక పురస్కారం అవార్డు, ప్రశంసపత్రాన్ని, అందజేసి సన్మానించారు. గురువారం ఏలూరు జడ్పీ హాల్లో గురుపూజోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మేడం రామకృష్ణ మాస్టారును, కలెక్టర్, ఎస్పీ కెపి శివ కిషోర్, జిల్లా అధికారులు,పలువురు ఉపాధ్యాయులు అభినందించారు.

## ఆనందోత్సాహాలతో వినాయక చవితి జరుపుకోవాలి



**బాపట్ల ,సెప్టెంబర్ 6 ( ఆంధ్రపత్రిక):** ప్రజలు ఆనందోత్సాహాలతో వినాయక చవితి జరుపుకోవాలని జిల్లా ఎస్పి జిల్లా ఎస్పీ తుషార్ డూడి అన్నారు. వినాయక చవితి సందర్భంగా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. పండుగను భక్తి సమరస్యాలతో, ఆనందోత్సాహల మధ్య జరుపుకోవాలన్నారు. ప్రజలందరికీ సకల శుభాలు కలిగే విధంగా గణనాథుడు అన్నివేళలా దీవించాలని, ఏ పని మొదలు పెట్టినా ఎలాంటి విఘ్నాలు లేకుండా పూర్తయ్యేటట్లు చూడాల ని, సుఖ సంతో షాలతో ఉండాలని ఎస్పీ ఆకాంక్షించారు.పోలీస్ శాఖ సూచించిన నిబంధనలు కమిటీ వారు తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. పోలీస్ శాఖ సూచించే సూచ నలు, విధించే నిబంధనలు, ఏటువ ంటి అవాంఛనీయ ఘటనలు తావులేకుండా సంతోషకరమైన వాతావ రణంలో వినాయక చవితి పండుగను ప్రజలు జరుపుకొనుట కొరకేన న్నారు. కనుక జిల్లాలో వినాయక చవితి పందిళ్లు/మండపాల ఏర్పాట్ల లో ఉత్సవ కమిటీ వారు, పోలీసు వారి సూచనలు తప్పనిసరి పాటించాలన్నారు. ప్రశాం తమైన వాతావరణంలో పండుగ నిర్వహించుకోవాలని సూచించారు. ఎక్కడైనా ఏవైనా అవాంఛనీయ సంఘటన లు తలెత్తితే వెంటనే సంబంధిత పోలీస్ అధికారులకు (లేదా) డయల్ 100, 112 లకు కాల్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు.

## మట్టి వినాయక ప్రతిమలు పంపిణీ



**పొన్నూరు ,సెప్టెంబర్ 6 ( ఆంధ్రపత్రిక):** మన పొన్నూరు బ్లడ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మట్టి గణపతి ప్రతిమలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పొన్నూరు పురపాలక సంఘ కమిషనర్ ముప్పాల రమేష్ బాబు, విశిష్ట అతిథిగా జాగర్లమూడి సుధీర్, కర్ర మహేష్ చల్లపల్లి సోమరాజు హాజరయ్యారు. ఈ సంద ర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పొన్నూరు పుర ప్రజలు మట్టి విగ్ర హాలని వినియోగించి పర్యావరణాన్ని కాపాడండి అని పిలుపు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు తిరుమల శెట్టి ఉమా శంకర్, సభ్యులు భాస్కర్, గోపి, రామకృష్ణ, శ్రీను, విజయ కుమార్, మణి, వర్మ, పద్మజ, నాగేంద్రం తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు అండగా దాసరి కుల సంఘీయులు



**పెనుగంచిప్రోలు, సెప్టెంబర్ 6 ( ఆంధ్ర పత్రిక):** వరద ముంపునకు గురై ఇబ్బందులు పడుతున్న జగ్గయ్య పేట మండలం బోద వాడ గ్రామంలోని ముంప బాధితులకు తక్షణ అవసరాలు తీర్చేందుకు పెనుగంచి ప్రోలు దాసరి కుల సంఘం ముందుకొచ్చింది. వరద బాధితులకు భోజనాలు అందించేంచాలని దాసరి కుల సంఘీయులు నిర్ణయి ంచారు. శుక్రవారం మధ్యాహ్నం 500 మందికి భోజనాలను సిద్ధం చేసి వాహనంలో పెనుగంచిప్రోలు నుంచి బోదవాడ గ్రామానికి తీసుకువెళ్లి వరద బాధితులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వరద బాధితులు మాట్లాడుతూ మా ఆకలి తీర్చేందుకు విపత్కర సమయంలో ముందుకు వచ్చిన దాసరి కుల సంఘం ధన్యవాదములు తెలిపారు.

## మట్టి వినాయక విగ్రహాల పంపిణీ చేసిన జనసేన



**నూజివీడు, సెప్టెంబర్ 6,(ఆంధ్రపత్రిక ):** పర్యావరణ పరిరక్షణ కోసం జనసేన పార్టీ అధినేత రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పర్యావరణ శాఖ మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ పిలుపుమేరకు నూజివీడు నియోజకవర్గ సమన్వయకర్త బర్మా ఫణి బాబు సూచాలన మేరకు నూజివీడు నియోజకవర్గం లోని జనసేన పార్టీ కార్యాలయం వద్ద నూజివీడు టౌన్ జనసేన పార్టీ నాయకులు తోట వెంకట్రావు, బొబ్బిలి శ్రీకాంత్ కలిసి 200 మట్టి వినా యక విగ్రహాలను అందచేశారు అనంతరం వారు మాట్లాడుతూ ప్రకృతిని కాపాడుతూ ప్లాస్టిక్ తగ్గించి పర్యావరణాన్ని పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరూ ప్రయత్నం చేయాలని అందులో భాగంగా జనసేన సిద్ధాంతాలలో ముఖ్యమైన పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి వినాయక విగ్రహాలను అందచేశామని తెలిపారు ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు పాశం నాగ బాబు, వీర మహిళ నిట్ల ఉమా మహేశ్వరి,బజారు దుర్గ ప్రసాద్, మల్లికార్జునరావు, గొంగడా ఉమామహేశ్వరరావు, షేక్ ఇమ్రాన్, గొల్లపల్లి శ్రీకాంత్ ,విశ్వనాథం ,దిలీప్ పాల్గొన్నారు.

## కలిదిండి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్
# ఆధ్వర్యంలో అన్నార్తులకు అప్పన హస్తం



**కలిదిండి, సెప్టెంబర్ 6,(ఆంధ్రపత్రిక):** కొద్దిరోజులుగా వరద నీటిలో చిక్కుకున్న విజయవాడలోని బాధితులకు పలువురు బాసటగా నిలుస్తున్నారు. విజయవాడ వరద బాధితులు పడుతున్న కష్టాలను చూసి కలిదిండి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ యాజమాన్యం చలంచి పోయి యాజమాన్యం వరద బాధితులకు తమ వంతు సాయం అందించటానికి ముందడుగు వేసింది. యాజమాన్యం చేయూత ఉపాధ్యాయ దినోత్సవాన్ని వినూత్వంగా జరుపుకొనటానికి ఏర్పాట్లు చేసుకున్నారు. కానీ వారి హృదయాలలో ఒక చిన్నపాటి బాధ చోటు చేసుకుంది. పొరుగు ప్రాంతాలలో వరదలు తాకిటికి అక్కడ ప్రజలు పడుతున్న ఇబ్బందులు చూసి వారు హృదయాలు చెల్లించిపోయి ఉపాధ్యాయుల దినోత్సవం కూడా వదులుకొని వరద బాధితులకి స్వయంగా తమే ఆహార పదార్థాలను అందజేయాలని సంకల్పతో విజయవాడకు బయలుదేరి వెళ్లారు. కలిదిండి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ కరస్పాండెంట్ సాన వెంకట రామారావు, చైర్మన్ సానా మీనా సరస్వతి, ప్రిన్సిపాల్ జయ పాండురంగారావు, ఉపాధ్యాయుల బృందం మరియు జనసేన సైనికులు స్వయంగా కలిదిండి నుంచి విజయవాడ వరద బాధి తుల వద్దకు వెళ్లి వెయ్యి మందికి ఆహారం పదార్థాలు, నిత్యవసర సరుకులు, పాలు, వాటర్ బాటిల్స్ స్వయంగా అందించి వారికష్టాల లోపాలు పంచుకున్నారు. స్వయంగా బాధితుల వద్దకు వెళ్లి కావలసిన నిత్యవసర వస్తువులు అందించి వారికి కష్టాలలో వారి కష్టాలలో పాలు పంచుకున్నందుకు భాదితులందరు కూడా వారి యొక్క సంతోషాన్ని ఆనంద భాష్పాలు రూపంలో వ్యక్తం చేశారు.

## మైలవరం సిఐటియు ఆధ్వర్యంలో వరద బాధితులకు దుప్పట్ల పంపిణీ




**మైలవరం, సెప్టెంబర్ 6: (ఆంధ్రపత్రిక):** మైలవరం మండల కేంద్రంలోని వరద బాధితులకు సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ కార్యకర్తలు ఉమ్మడిగా 50 కుటుంబాలకు శుక్రవారం దుప్పట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. వరదల్లో నివాసాలు కోల్పోయి ప్రభుత్వ ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాల వద్దకు వెళ్లి దుప్పట్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మైల వరం మండల కార్యదర్శి సిహెచ్ సుధాకర్, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్ట్ అధ్యక్ష కార్యదర్శులు ఆర్.ఆర్.వి పుష్ప కుమారి, సిహెచ్ శారద, ఎస్ సుధా, వి రాజేశ్వరి, ఆశ వర్కర్స్ యూనియన్ నాయకురాలు పి జ్యోతి తదితర అంగన్వాడి మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# నష్టపోయిన రైతులను ఆదుకోవాలి
## రైతు, కౌలురైతు సంఘాలు డిమాండ్



**వత్సవాయి,సెప్టెంబర్ 6: (ఆంధ్రపత్రిక):** వత్సవాయి మండలం లోని పొలంపల్లి గ్రామంలో రైతు కౌలు, రైతు, సిఐటియు సంఘాల ఆధ్వర్యంలో అధిక వర్షాల వలన నీట మునిగిన పంట పొలాలను రైతులతో కలిసి పరిశీలించారు. అనంతరం పోలంపల్లి మున్నేరు డ్యామ్ ను పరిశీలించడం జరిగింది . ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా నాయకులు సిహెచ్ హనుమంతరావు మాట్లాడుతూ పోలంపల్లి మున్నేరు చెక్ డ్యామ్ కాలువ ద్వారా 26 వేల ఎకరాల ఆయకట్టు సాగు అవుతుందని కాలువకు పడిన గండ్లను ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన వెంటనే పూడ్చి ఆయకట్టు రైతాం గాన్ని ఆదుకోవాలని ఇప్పటికే ప్రకృతి విలయం వల్ల రైతులు నష్టపోయారని ఇటువంటి ప్రకృతి విపత్తు వలన నష్టపోయిన పంటని ఎన్యుమరేషన్ చేసి రైతులు తాలూకా వాస్తవ పంట నష్టాన్ని అధికారులు అంచనా వేయాలి, పంట నష్టాన్ని అంచనా వేసేటప్పుడు రైతులు కౌలు రైతులను భాగస్వామ్యం చేయాలి. పంట నష్టాన్ని అంచనా వేసి తయారుచేసిన లిస్టును సచివాలయాల్లో డిస్ప్లే ఉంచాలి.

ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి టి రాంబాబు, కౌలు రైతు సంఘం మండల అధ్యక్షులు కే.జాన కోటయ్య సిఐటియు నాయకులు బి.రాము నాయకులు కొండయ్య, రైతులు కాటేపల్లి వెంకటేశ్వర్లు జయరాజు కోటేశ్వరరావు వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

# 150 కుటుంబాలకు నిత్యావసర సరుకుల కిట్లు అందజేత
### నెహ్రూపేట యువజన సంఘాన్ని అభినందించిన రాష్ట్రమంత్రి కొలుసు పార్థసారథి




**నూజివీడు, సెప్టెంబరు, 6.(ఆంధ్రపత్రిక ):** విజయవాడ వరద బాధితుల సహాయార్థం నూజివీడు పట్టణ నెహ్రూపేట యువజన సంఘం ధాతృత్వాన్ని రాష్ట్ర గృహనిర్మాణ శాఖ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అభినందించారు.ఆపద సమయంలో తోటివారికి అండగా నిల వడం స్ఫూర్తిదాయకమన్నారు. వరద బాధితులను ఆదుకునేందుకు రాష్ట్ర మంత్రి అందించిన స్ఫూర్తి తో నెహ్రూపేట యువజన సంఘం ద్వారా 150 కుటుంబాలకు నిత్యావసర సరుకుల కిట్లు పంపిణీ చేసినట్లు యువజన సంఘం యువత తెలిపారు. ఒకోక్క కుటుంబానికి 5 కేజీల బియ్యం, కేజీ పంచదార, కేజీ ఉల్లిపాయలు, కేజీ సేమియా, కేజీ వంటనూనెతో కలిపిన కిట్లను అందజేయడం జరిగిందన్నారు.

# రాష్ట్రమంత్రి పార్థసారథి స్ఫూర్తితో విజయవాడకు 130 కేజీల బియ్యం 20 కేజీల కందిపప్పు
### చాట్రాయి మండలం చనుబండకు చెందిన శ్రీ కోదండ రామ ఆటో యూనియన్ సభ్యులు..




**నూజివీడు, సెప్టెంబరు, 6.(ఆంధ్రపత్రిక ):** రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి కొలుసు పార్థసారథి పిలుపుతో చాట్రాయి మండలం చనుబండ గ్రామం నుండి శుక్రవారం 130 కేజీల బియ్యం 20 కేజీల కందిపప్పును నూజివీడు మంత్రి వర్యుల ఆఫీసు నుండి విజయవాడ నగరంలో వరద బాధితులకు పంపిణీ నిమిత్తం పంపించారు. విజయవాడలో ప్రకృతి సృష్టించిన విలయంనకు స్పందించిన రాష్ట్రమంత్రి పార్థసారథి తన స్వంత నగదుతో 3 వేల మందికి అల్పాహారాన్ని అందించిన స్ఫూర్తితో తాము కూడా బాధితులకు బాసటగా ఈ కార్యక్రమం చేపట్టినట్లు ఆటో యూనియన్ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులను రాష్ట్రమంత్రి పార్థసారథి అభినందించారు. ఆపద సమయంలో తోటివారిని ఆదుకోవలసిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని, ప్రజలు, నాయకులు వచ్చి వరద బాధితులను ఆదుకునేందుకు స్వచ్ఛందంగా ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. నియోజక వర్గం నుండి మరింత మంది స్వచ్ఛందగా ముందుకు వచ్చి విజయవాడ వరద బాధితులకు చేయూత నివ్వాలని సహాయక చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

# ఉచితంగా వినాయకుడు విగ్రహాలు పంపిణీ
### తెదేపా మండల పార్టీ అధ్యక్షుడు పోకల జోగిరాజు



**కలిదిండి,సెప్టెంబరు,6.(ఆంధ్రపత్రిక):**ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గం కలిదిండి మండలంలోని అన్ని గ్రామాలకు డాక్టర్ ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ ఆర్థిక సహాయంతో ఉచితంగా అందించిన వినాయకుడి విగ్రహాలను ఎన్డీఏ కూటమి నాయకులు నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లోపంపిణీ చేశారు. నియోజకవర్గం లో వెయ్యికి పైగా విగ్రహాలను ప్రజలు కు అందించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు పోకల జోగిరాజు, ఏఎంసీ మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ వల్లభనేని శ్రీనివాస్ చౌదరి (నాని ) మాజీ జెడ్పిటిసి నున్న రమాదేవి,జనసేన పార్టీ రాష్ట్ర మహిళా కార్యదర్శి మరియు కోరుకొల్లు గ్రామ సర్పంచ్ బట్టు లీలా కనకదుర్గ మహేష్, డిసీమాజీ చైర్మన్ ముద్దం భోగేశ్వరరావు,పేటిటి సత్యనారాయణ ,మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడుకూరెళ్ల ఏడుకొండలు, వెంకటాపురం విద్యా కమిటీ చైర్మన్ వేములవాడ రామకృష్ణ, మాజీ ఎంపిటిసి లంక రత్న రావు, ఎన్డీఏ కూటమి నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం చంద్రబాబు చొరవతోనే వేగంగా కేంద్రం సాయం



**సీఎం ఆదేశాల మేరకు ఆఖరి బాధితుడికి కూడా సహాయం చేరేలా చూస్తున్నాం-విజయవాడలో సహాయ చర్యలు పర్యవేక్షించిన ప్రత్తిపాటి పుల్లారావు**

**చిలకలూరిపేట సెప్టెంబర్ 6 (ఆంధ్రపత్రిక):** సీఎం చంద్రబాబు చొరవ, ప్రయత్నంతోనే శరవేగంగా కేంద్రం నుంచి రాష్ట్రానికి సాయం అందుతో ందన్నారు మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారా వు. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం, కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వానిదే ఈ ఘనత అని స్పష్టం చేశారు. విజయవాడ వరద విలయం జరిగిన మొదటిరోజు నుంచి ముఖ్యమంత్రి కేంద్రంతో సమన్వ యం చేసుకుంటూ అవసరమైన సాయాన్ని తీసుకుంటున్నారని, ఇప్పుడు స్వల్ప వ్యవధిలోనే కేంద్రమంత్రులు పర్యటించడం, కేంద్రం ఆర్థికసాయం కూడా ప్రకటించడం అన్నీ మరొకరికి సాధ్యమయ్యేవే కావన్నారు ఎమ్మెల్యే ప్రత్తిపాటి. విజయవాడ పశ్చిమ నియోజకవర్గం 45వ డివిజన్ పరిధిలో 4వ రోజూ ఆయన వరద పరిస్థితి, పునరావాస కార్యక్రమాలు పర్యవేక్షించారు. క్షేత్రస్థాయిలో అధికార యంత్రాంగానికి సూచనలు, సలహాలు ఇస్తూ బాధితులకు సకాలంలో సాయం అందేలా చూశారు. నరసరావుపేట ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు, మాజీ ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి, తెలుగు రైతు రాష్ట్ర అధ్యక్షుడు మర్రెడ్డి శ్రీనివాసరెడ్డితో కలిసి వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయ చర్యల్ని పర్యవేక్షించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు శుక్రవారం విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని సితార జంక్షన్, జోజినగర్, కబేళా సెంటర్, రోటరీనగర్, దాశరథి వీధి, మిల్క్ ఫ్యాక్టరీ రోడ్డు, తదితర ప్రాంతాల్లో బాధితులకు అందుతున్న సాయాన్ని అడిగి తెలుసుకున్నారు. అవసరమైన చోట్ల బాధితులకు ఆహారం, నీళ్లు అందేలా దిశానిర్దేశం చేస్తూ ముందుకు సాగారు. ముంపు ప్రాంతాల్లో ట్రాక్టర్‌పై తిరుగుతూ బాధితుల నుంచి సమస్యలు, అందుతున్న సాయాన్ని అడిగి తెలుసుకున్నారు. వరద బాధితుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వైద్యశిబిరాలను పరిశీలించి వైద్యులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. బాధితుల నుంచి అందుతున్న ఫిర్యాదులు ఎప్పటికప్పుడు సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేశారు. వరద బాధితులకు ఆహారం, తాగునీటి ప్యాకెట్లు అందుతున్న తీరుపై స్వయంగా పర్యవేక్షించారు. ప్రతి ఇంటికి నిత్యావసర సరుకులు అందేలా చూస్తామని బాధితులకు భరోసా కల్పించారు. ప్రజలకు ఏ అవసరం వచ్చినా అందుబాటులో ఉండాలని సీఎం ఆదేశించారని.. సహాయ చర్యల్లో అలసత్వం వహిస్తే ఎవర్నీ ఉపేక్షించవద్దనీ చెప్పారన్నారు. అనంతరం కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ పర్యటనపై మీడియాతో మాట్లాడిన ప్రత్తిపాటి దేశంలో అత్యంత సీనియర్ నేతగా ఉన్న చంద్రబాబు సమకాలీకులు ఆయన్నారు. వీరిద్దరూ ఈరోజు దేశంలో అనుభవజ్ఞులైన నేతలని, శివరాజ్‌సింగ్ చౌహాన్ 3సార్లు మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రిగా చేసి ప్రస్తుతం కేంద్రమంత్రిగా ఉంటే, ఇక్కడేమో చంద్రబాబు నాలుగోసారి ముఖ్యమంత్రిగా ఉన్నారన్నారు. చంద్రబాబు ఆ అనుభవం మొత్తాన్ని కష్టాల్లో ఉన్న ప్రజల కోసమే వెచ్చిస్తున్నారని, క్షణం తీరికలేకుండా నిద్రహారాలు మానేసి కలెక్టరేట్‌లో బస్సులోనే ఉంటూ పేద ప్రజల గురించి ఆలోచిస్తున్నారన్నారు. విపక్ష జగన్‌రెడ్డి మాత్రం ఇందుకు పూర్తి విరుద్ధంగా సాక్షి పత్రిక, ఛానెల్ ద్వారా దుష్ప్రచారం, విమర్శలు చేస్తున్నారని మండి పడ్డారు. విమర్శించడానికే సాక్షి పత్రిక, ఛానెల్ పెట్టుకున్నట్లు కనబడు తోంది తప్ప వాస్తవాలు ప్రచురించడం లేదన్నారు. కానీ జగన్‌రెడ్డి, ఆ పార్టీలో ఉండే ఒకరిద్దరు విమర్శలు చేస్తున్నారు తప్ప ప్రజలంతా చాలా సంతోషంగా ఉన్నారన్న ప్రత్తిపాటి ప్రజలే తమకు అన్ని సేవలు అందుతు న్నాయని చెబుతున్నా రన్నారు. జరిగిన నష్టంపై ఆదుకోవాలనే వారు అడుగుతున్నారని, ఆ దిశగా కూడా చంద్రబాబు చర్యలు చేపట్టారన్నారు. బీమా కంపెనీల ద్వారా, ప్రభుత్వపరంగా ఎలా వీలైతే అలా ఆర్థిక సాయం చేయాలనే ఆలోచన చేస్తున్నారన్నారు. దాతలూ స్వచ్ఛందంగా ముందుకొస్తున్నారని, ఏదొక విధంగా సహాయపడాలనే ఆలోచన ప్రతిఒక్కరిలో కలుగుతుందన్నారు. జగన్ రెడ్డి వారి చూసైనా కాస్త బుద్ధి మార్చుకుంటే మేలని హితవు పలికారు ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు.

## ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ చిలకలూరిపేట ఆధ్వర్యంలో మట్టి వినాయకుల పంపిణీ: గట్టు సరోజిని



**చిలకలూరిపేట సెప్టెంబర్ 6 (ఆంధ్రపత్రిక):** పర్యావరణానికి హాని కలగ కుండా పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయకులానే పూజించాలని ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ చిలకలూరిపేట అధ్యక్షురాలు గట్టు సరోజిని చెప్పారు. వినాయక చవితి సందర్భంగా గురువారం పట్టణంలోని రజక కాలనీ ఎం పి ఎల్ పాఠశాలలో నూట యాభై మందికి ఇన్నర్ వీల్ క్లబ్ ఆధ్వర్యంలో మట్టి వినాయకుని ప్రతిమలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మట్టి వినాయకుని పూజించడం అంటే మన ప్రకృతిని పూజించడంతో సమానమని. మనకు జీవాన్ని జీవితాన్ని మనుగడని ఇస్తున్న ప్రకృతిని పూజించే అవకాశం మనకు వినాయక చవితి ద్వారా లభిస్తుంద న్నారు. అలాంటి మంచి అవకాశాన్ని వినియోగించుకొని మట్టి వినాయకుడిని పూజించాలన్నారు. కార్యక్రమానికి క్లబ్ కార్యదర్శి ఎన్ జయలక్ష్మి , పాస్ట్ ప్రెసిడెంట్ ఇందిరా,నాగరాజ కుమారి ,అనంతలక్ష్మి, పి.రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మట్టి వినాయక విగ్రహాలకు పూజించాలి

### చైర్మన్ నాగిడి రాంబాబు



**మొగల్తూరు, సెప్టెంబర్ 6 (ఆంధ్రపత్రిక):** మట్టి వినాయక విగ్ర హాలను పూజిం చాలని ముత్యాల పల్లి ఆరోగ్య వర్షిని ట్రస్టు చైర్మన్ నాగిడి రాంబాబు అన్నారు. శుక్రవారం మొగల్తూరు మండలం ముత్యాలపల్లి గ్రామ ంలో ట్రస్ట్ ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాలని ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సభ్యులు బంధన విజయ్ కుమార్, దొంగ శ్రీను, దొంగ బాపురాజు, కొల్లాటి మూలస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# ముంపు ప్రాంతాల్లో పెమ్మసాని విస్తృత పర్యటన





**కొల్లిపర, తెనాలి మండలాల్లో పెమ్మసాని విస్తృత పర్యటన నీటి మునిగిన పంటలు, దెబ్బతిన్న ఇళ్ల పరిశీలన- కేంద్ర ప్రభుత్వ సహకారంతో బాధితులను ఆదుకుంటామని భరోసా**

**గుంటూరు , సెప్టెంబర్ 6( ఆంధ్రపత్రిక ):** నీట మునిగిన పంటలను ప్రభుత్వపరంగా అండగా నిలుస్తాం. బీమా, సబ్సిడీ, ప్రభుత్వ పథకాల ద్వారా ఆదుకుంటాం. అన్నవరం - అన్నవరపు లంక మధ్యన వంతెన నిర్మాణానికి గల సాధ్యాసాధ్యాలపై మా వంతు ప్రయత్నం చేస్తాం.' అని గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో బాధితులకు భరోసా ఇస్తున్న పెమ్మసాని చంద్రశేఖర్ మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ తో కలిసి కొల్లిపర మండలంలోని అన్నవరపు లంక, కొత్తూరు లంక, తెనాలి మండలంలోని బుర్రిపాలెం, చక్రాయపాలెం, కొలకలూరు ఖాజీపేట, హాఫ్ పేట గ్రామాల్లో శుక్రవారం విస్తృతంగా పర్యటించారు. పర్యటనలో భాగంగా తొలుత అన్నవరపు లంక, కొత్తూరులంక గ్రామాల్లో వరద ప్రభావంతో ముంపునకు గురైన పంట పొలాలను పరిశీలించారు. అన్నవరపు లంక, అన్నవరం వరకు 2.5 కిలోమీటర్ల మేర రిటైనింగ్ వాల్ నిర్మిస్తే లంక గ్రామాలు భద్రంగా ఉంటాయని రైతులు పెమ్మసాని దృష్టికి తీసుకొచ్చారు. నీటిలో ఉన్న మొక్కలు దెబ్బతింటాయని, ఇదే వరద కొనసాగితే తమ గ్రామం మునిగిపోయే ప్రమాదం ఉందని కొత్తూరు లంక వాసులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇళ్ల నిర్మాణానికి సహకారం అందించాలని కోరారు. ప్రతి ఐదేళ్లకోసారి వరదలు రావడంతో తీవ్రంగా నష్టపోతున్నామని వివరించారు.

**దెబ్బతిన్న ఇళ్ల పరిశీలన :**బుర్రిపాలెం గ్రామంలో వరద బాధితులకు పెమ్మసాని ఫౌండేషన్ ఆధ్వర్యంలో కొద్దీ రోజులుగా సుమారు రూ.10 లక్షలు విలువ చేసే నిత్యావసరాలు పంపిణీ చేశారు. కాగా ప్రస్తుత పర్యటనలో బుర్రిపాలెం శివారు ప్రాంతాల్లో వరద కారణంగా ఇళ్లు నీట మునిగాయని, ఆదుకోవాలని పెమ్మసానిని స్థానిక మహిళలు కోరారు. స్పందించిన పెమ్మసాని స్థానిక నాయకులతో కలిసి పెమ్మసాని దెబ్బతిన్న ఇళ్లను పరిశీలించారు. ఆ ఇళ్ల నిర్మాణాలకు అధికారులతో కలిసి ప్రణాళిక రూపొందిస్తామని బాధితులకు హామీ ఇచ్చారు. తెనాలి మండలంలోని ఖాజీపేట, కొలకలూరు, హాంపేట గ్రామాల్లో పెమ్మసాని పర్యటించారు. స్థానిక రైతులు పెమ్మసాని వద్ద తమ ఆవేదనను వ్యక్తం చేశారు. ఎక్కువ మంది రైతులు కౌలుకు భూములు తీసుకుని సాగు చేసుకుంటున్నామని, తీవ్రంగా నష్టపోయామని వివరించారు. కౌలు రైతులనూ ఆదుకునేందుకు చర్యలు తీసుకుంటామని పెమ్మసాని హామీ ఇచ్చారు. దెబ్బతిన్న ఇళ్లకు నష్టపరిహారం అందిస్తామన్నారు.

**శాశ్వత పరిష్కారానికి చర్యలు** లంక గ్రామాల్లో పర్యటించిన అనంతరం ఆలపాటి రాజా, కలెక్టర్ నాగలక్ష్మి గార్లతో కలిసి పెమ్మసాని గారు విలేకర్లతో మాట్లాడారు. ఈ ప్రాంత సమస్యలను కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ను ఆదుకునేందుకు కేంద్రం సుముఖంగా ఉందని వెల్లడించారు. నష్టపోయిన రైతులకు బీమా అందేలా చూస్తామన్నారు. వరద ప్రభావంతో జరిగిన నష్టాన్ని నివారించేందుకు తక్షణ చర్యలు తీసుకుంటున్నామని, అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేశామని పెమసాని వివరించారు.

# ఆక్రమణలతోనే ముంపు సమస్య

## ఐదేళ్ల వైసీపీ పాలనలో పెరిగిన అక్రమ నిర్మాణాలు

## పేట ముంపు నివారణకు ఎమ్మెల్యే ప్రత్తిపాటి చర్యలు బేష్







**చిలకలూరిపేట, సెప్టెంబర్ 6 (ఆంధ్రపత్రిక):** నిబంధనలను అతిక్రమించి నిర్మించే కట్టడాలను అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని, తద్వారా భవిషత్తు లో సంబవించే పెను ప్రమాదాలను నివారించే అవకాశం ఉం దని జనసేన పార్టీ సెంట్రెల్ ఆంధ్ర కో కన్వీనర్ పెంటేల బాలాజి కోరారు. శుక్రవారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బాలాజి మాట్లాడుతూ విజయవాడలో వరద కు ప్రధాన కారణం బుడమేరు మొత్తం ఆక్రమణలతో నిండిపోవడటమేనని, భవిష్య త్తులో ఇటువంటి విపత్తులు సంబవించకుండా ఇప్పటి నుంచే అధికారులు అన్ని నగర, మున్సిపల్, పంచాయితీ పరిధిలో చర్యలు తీసుకోవాలన్నారు. బుడ మేరు నిత్యం ప్రవహిస్తూ వర్షాలు, వరదలు వచ్చినప్పుడు నీరంతా నేరుగా వెళ్లి కొల్లేరులో కలవాల్సి ఉందగా, . అయితే, కొల్లేరు అంతా ఆక్రమణ లకు గురైన నేపథ్యంలో నీరంతా పోటెత్తి ఈ పరిస్థితి తలెత్తిందన్నారు.

**ఐదేళ్ల వైసీపీ పాలనలో పెరిగిన అక్రమ నిర్మాణాలు:** వైసీపీ ఐదేళ్ల పాలన అనుమతుల్లేకుండానే లేఔట్లు, ప్లాట్లు, బహుళ అంతస్తుల భవన నిర్మాణాలు రాత్రికి రాత్రే వెలిసేవని, అధికారులు సైతం రాజకీయ పలుకుపడికి భయ పడి చర్యలు తీసుకోలేదన్నారు. నగరాలు, పట్టణాల్లో ఆక్రమణల పర్వం కొనసాగిందని., కొందరు ఫుట్‌పాత్‌లు,ఇంకొందరు మురుగునీటి కాల్వలు ఆక్రమించి కట్టడాలు నిర్మించారని వెల్లడించారు లేఔట్లు, అపార్ట్‌మెంట్లకు సంబంధించీ నిబంధనలు పాటించడం లేదన్నారు. వైసీపీ హయాంలో నిర్మించిన పార్టీ కార్యాలయాలకు అనుమతులు లేకుండానే అక్రమ కట్టడాలు నిర్మించారని ఆరోపించారు. నాటి ఆక్రమణల ఫలితంగానే చిన్నపాటి వర్షాలకు సైతం పట్టణాలు, గ్రామాలు ముంపుకు గురి అవుతున్నాయని తెలిపారు. చిలకలూరిపేట పట్టణంలో సైతం ఓగేరువాగు వైసీపీ పాలన కాలంలో ఆక్రమణకు గురైందన్న విషయాన్ని గుర్తు చేశారు. పేట ముంపు నివారణకు ఎమ్మెల్యే ప్రత్తిపాటి చర్యలు బేష్ పట్టణంలో చిన్నపాటి వర్షాలకే రోడ్లపై మురుగునీరు కాల్వలపై చేరేదని, శివారు కాలనీలు ముంపు గురయ్యేవని బాలాజి గుర్తు చేశారు. అటువంటి పరిస్థితిని గమనించిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు ముందుచూపుతో వ్యవహరించబట్టే భారీవర్షాలు కురిసినా పట్టణంలో ఎటువంటి నీరు నిలబడలేదన్నారు. కాల్వలపై ఆక్రమణలను తొలగించటానికి రాజకీయా లకు అతీతంగా పట్టణాభివృద్ధిని కాంక్షిస్తూ ప్రత్తిపాటి చేపట్టిన సత్ఫలితాలు ఇచ్చాయని వెల్లడించారు. అధికారులు అక్రమ కట్టడాల విషయంలో కఠినంగా వ్యవహరిస్తే భవిష్యత్తు తరాలకు ముంపు లేకుండా చేయవచ్చని పేర్కొన్నారు.

# శాంతి నిలయం - ప్రార్థనా శక్తి ఆధ్వర్యంలో విజయవాడ వరద బాధితులకు సాయం

### శాంతినిలయం అధ్యక్షుడు బ్రదర్ నందమూరి క్రిస్టర్






**చిలకలూరిపేట, సెప్టెంబర్ 6 (ఆంధ్రపత్రిక):** రాష్ట్రంలో గత కొన్ని రోజులుగా కురిసిన వర్షాల కారణంగా విజయవాడ పట్టణం వరదలతో జలమయం అవ్వడం జరిగింది. ఈ వరదలతో ఇబ్బందులు పడుతున్న విజయవాడ నగర పాలిత వరద బాధిత కుటుంబాలకు తమ వంతు సహా యంగా పురుషత్తమపట్నం లో ఉన్న దివ్య శాంతి నిలయం, ప్రార్ధనాశక్తి మినిస్ట్రీస్ హైదరాబాద్ వారి ద్వారా పన్నెండువేల వాటర్ బాటిల్స్, పులి హోర, బిస్కెట్స్, బ్రెడ్, పాలు, క్యాండిల్స్ పంపిణీ చేసిన్నట్టు శాంతి నిలయం అధ్యక్షుడు బ్రదర్ నందమూరి క్రిస్టర్ తెలియజేసారు. ఈ సం దర్భంగా బ్రదర్ నందమూరి క్రిస్టర్ మాట్లాడుతూ విజయవాడ నగరపాలిత ప్రజలందరూ ధైర్యంగా ఉండాలని ఆ దేవతి దేవుడైన ఏసుప్రభు మీ అందరికీ తోడుగా ఉంటాడని మరల విజయవాడ నగరాన్ని మొత్తం ఆ దేవత దేవుడు ఎంతో బలంగా తయారు చేస్తాడని ఆయన ప్రార్థన చేశారు.




తదనంతరం ఈ కార్యక్రమానికి సహకరించిన ప్రార్థనా శక్తి అధినేత చిక్కం ఇస్సాకు కృతజ్ఞతలు తెలియయజేశారు. ఈ కార్యక్రమంలో దివ్య శాంతి నిలయం యూత్ సభ్యులు రాఫా అఖిల్ ఆడమ్స్, బ్రదర్ జె. చక్రవర్తి, బ్రదర్ జోసెఫ్, బ్రదర్ టి. రత్నకుమార్, విజయవాడ పాస్టర్లు దానియేలు, లూథర్ పాల్, ఎలీషా పాల్గొన్నారు.

## బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న పల్నాడు జిల్లా ఓబీసీ మొర్చ ప్రధాన కార్యదర్శి ఆదిములం గురుస్వామి





**చిలకలూరిపేట ,సెప్టెంబర్ 6 (ఆంధ్రపత్రిక):**పట్టణంలో ఎన్టీర్ కాలని నూట నలభై ఒకటవ బూత్, ఆరవ వార్డు నందు భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కర్య క్రమాన్ని ప్రారంభించిన పల్నాడు జిల్లా ఓబీసీ మొర్చ ప్రధాన కార్యదర్శి ఆదిములం గురుస్వామి. ఈ సందర్భంగా వార్డు ప్రజలకు సభ్యత్వ నమోదు విధివిధానాలను పూర్తిగా అర్థమయ్యే విధంగా విశ్లేషిం చారు. ఈ కార్యక్రమంలో షైక్ సుభాని, లీలా కృష్ణ ,భ్రమరాంబా, శ్రీలక్ష్మీ, యలగల పార్వతి,కరసాల నాగలక్ష్మి, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధితులకు సాయంగా కదిలిన బీసీవై పార్టీ

### మొదటి దశలో నిత్యావసరాలు..

### రెండో దశలో నేడు వేలాది మందికి బియ్యం పంపిణీ



**విజయవాడ,సెప్టెంబర్ 6 (ఆంధ్రపత్రిక):** నగరంలోని వరద ముంపు బాధితులకు తన వంతు సాయంగా.. బీసీ యువజన పార్టీ కదిలింది.. అధి నేత రామచంద్ర యాదవ్ ఆదేశాలతో వరద ముంచెత్తిన ఓల్డ్ పేట , న్యూ పేట, బసవతారకం నగర్, భవాని పురం, డబ్బాకొట్ల సెంటర్ ప్రాం తాల్లో పార్టీ ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు సహాయ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.. ఈ నేపథ్యంలో మొదటి దశలో మొన్న నిత్యావసరాలు పంపిణీ చేయగా.., ఈరోజు రెండో దశలో భావానిపురం, సింగ్ నగర్ ప్రాంతాల్లో దాదాపు 2 వేల కుటుంబాలకు బియ్యం పంపిణీ జరిగింది.ఇదే కాదు, మరో దశలో కూడా బాధితులకు కావాల్సిన సాయం అందించడానికి పార్టీ సిద్ధంగా ఉందని, ఏమి అవసరమో గుర్తించి, త్వరలోనే మరో మారు సాయం అందిస్తామని అధినేత రామచంద్ర యాదవ్ ప్రకటించారు.. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# పర్యావరణమిత్ర గణపతి ప్రతిమలు పంపిణీ



**కె.కోటపాడు,సెప్టెంబర్ 6(ఆంధ్రపత్రిక):** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పర్యావరణ శాఖ మంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు పర్యావరణహితమైన మట్టి వినాయకుడిని ప్రతిమలను జనసేన పార్టీ మాడు గుల నియోజకవర్గం సమన్వయకర్త రాయపురెడ్డి కృష్ణ కె.కోటపాడులో ఎస్.వి.అర్.షాపింగ్ మాల్ వద్ద శుక్రవారం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మండల జనసేన పార్టీ ప్రధానకార్యదర్శి కుంచా అంజి బాబు, మండల సీనియర్ నాయకులు ఉగ్గిన త్రినాథ్, గౌరవ అధ్యక్షులు నారాయణమూర్తి, మండల నాయకులు గోపి నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కడుపుట్ల గంగునాయుడు, సీనియర్ నాయకులు కొమార అర్జునరావు, అప్పారావు, రాజి రాజు(చౌడువాడ), ఉమామహేష్, శ్రీను, గణేశ్, వెంకట్, మణికుమార్, సతీష్, జనసైనికులు పాల్గొన్నారు.

# గోదావరి ఉధృతికి ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసిన ప్రత్యేక అధికారి



**అయినవిల్లి,సెప్టెంబర్ 6(ఆంధ్రపత్రిక):** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అయినవిల్లి మండలంలో లంక గ్రామంలో గోదావరి వరద వచ్చే ప్రమాదం ఉంది కాబట్టి మండల స్థాయి అధికారులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసిన ప్రత్యేక అధికారి డిఆర్డిఏ పిడి శివ శంకర్ ప్రసాద్. భద్రా చలంలో గోదావరి వరద పెరుగుతుంది

కావున దిగువ ప్రాంతములకు వరద వచ్చును అందువలన లంక గ్రామంలో అధికారులందరూ జాగ్రత్తగా ఉండి పల్లపు ప్రాంతంలో ఉన్న ప్రజలను మరియు పశుసంపదకు ఎటు వంటి నష్టము లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, అధికారులందరూ కూడా బాధ్యతాయుతంగా పనిచేయాలని తెలిపినారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో తాడి శ్రీ వెంకటా చార్య, తాసిల్దార్ నాగలక్ష్మమ్మ, మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు , రెవిన్యూ కార్యదర్శులు పాల్గొన్నారు.

# మట్టి గణపతే మహా గణపతి

## పర్యావరణాన్ని కాపాడుకోవటం ప్రతి ఒక్కరి బాధ్యత- వేద సీడ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తులసి ధర్మచరణ్



**గుంటూరు,సెప్టెంబర్ 6 ఆంధ్రపత్రిక ):** ప్రపంచ వ్యాప్తంగా పర్యా వరణాన్ని పరిరక్షించుకోవటం ప్రతి ఒక్కరి బాధ్యత అని, మట్టి గణపతిని పూజించి, పర్యావ రణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని వేద సీడ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తులసి ధర్మచరణ్ అన్నారు. స్థానిక అమరావతి మెయిన్ రోడ్ లో ఉచిత మట్టి వినాయక ప్రతిమల పంపిణీ కార్యక్రమానికి ధర్మ చరణ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రజలకు ప్రతిమలను అందచేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు ధర్మచరణ్ వినాయక చవితి శుభాకాంక్షలు తెలియ జేశారు. అనంతరం మాట్లాడుతూ మట్టి గణపతులను పూజిద్దాం, పర్యావరణాన్ని కాపాడుదామన్నారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్, మెర్క్యూరీ సీసం, బ్రోమిన్, వంటి విష రసాయనాల చేత తయా రు చేసిన విగ్రహాలు నీటిని కలుషితం చేయడంతో పాటు ఎన్నో రోగాలకు కారణం అవుతాయని తెలియ జేశారు. రసాయన విగ్రహాల వల్ల కాలుష్యం పెరిగిపో తోందని, వినాయకచవితి ప్రకృతి తో ముడిపడి ఉంద న్నారు. రసాయనిక రంగులు అద్దిన విగ్రహాలు నిమజ్జనం చేయడం వల్ల చెరువులు విషతుల్యం అవుతున్న అంశాన్ని ప్రజలు గుర్తించాలని కోరారు. చెరువుల్లో ఆమ్లాలు పెరగడం ద్వారా అందు లో నివసిస్తున్న జీవరాసులు మృతి చెందుతున్నాయని తెలిపారు. చేపలు పట్టడం ద్వారా కొన్ని కుటుంబాలు జీవిస్తున్న విషయాన్ని మరువరాదన్నారు. మట్టి విగ్రహాలు నిమజ్జనం అనంతరం కొన్ని గంటల్లోనే కరిగిపోయి చెరువు అడుగు భాగానికి చేరుకుంటాయని వాటికి సహజమైన రంగులు అద్దడం వల్ల ఎలాంటి హానీ జరగదన్నారు.

బంకమట్టి విగ్రహాలు నీటిలో కలిసిపోయి జీవరాశులకు ఆహారంగా ఉపయోగపడు తుందని, ప్రతీ ఒక్కరు మట్టి వినాయక విగ్రహాలనే పూజించాలని కోరారు. మట్టి విగ్రహాల వాడకం కోసం ప్రజాప్రతినిధులు, యువకులు, విద్యార్థులు ముందుకు వచ్చి ప్రజల్లో చైతన్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఓలేటి అరవింద్, మైలవరపు చంద్ర, గుళ్ళపల్లి కుమార్, కోటగిరి అనిల్, గాజుల సాయిరాం, ఆది, శంకర్, అయ్యప్ప, సుబ్బు, కిరణ్, స్థానికులు పాల్గొన్నారు.

## జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోండి

### ఆన్ లైన్ ద్వారా తమ పేర్లను నమోదు చేసుకోవాలన్న ఎమ్మెల్యే గళ్ళా మాధవి.



**గుంటూరు , సెప్టెంబర్ 6( ఆంధ్రపత్రిక ):** గుంటూరు జిల్లాలో మొట్ట మొదటి సారిగా ఈ జాబ్ మేళాను నిర్వహించబోతున్నామని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. శుక్రవారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో మెగా జాబ్ మేళా బ్రోచర్ ను హెచ్ ఆర్ , కో ప్రతినిధులు మరియు ఎన్డీయే కూటమి నేతల తో కలిసి ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గళ్ళా మాధవి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆకాంక్షలకు అనుగుణంగా చదువుకున్న ప్రతి యువతకు ఉద్యో గం కల్పించటం లక్ష్యంగా పెట్టుకున్నామని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. ఇందులో భాగంగా హెచ్ ఆర్ , కో కంపెనీ సహకారంతో గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో మెగా జాబ్ మేళా నిర్వహించ నున్నామనీ, విద్యార్హతతో సంబంధం లేని వ్యక్తి దగ్గర నుండి ఉన్నత చదువులు చదువుకున్న ప్రతి ఒక్కరికీ ఉపాధి కలిపించటమే ఈ మెగా జాబ్ మేళా లక్ష్యమన్నారు. ఈ జాబ్ మేళా లో పాల్గొనదలచిన నిరుద్యోగు లు తమ పేర్లను ఆన్ లైన్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలనీ సూచించారు. ఎన్డీయే కూటమి నేతలు తమ డివిజన్ లలో చదువుకున్న యువతను గుర్తించి,వారిని ఈ మెగా జాబ్ మేళాలో భాగ స్వామ్యం చేయాలన్నారు. ఈ మెగా జాబ్ మేళా కు ఏటువంటి రుసుము వసూలు చేయబడదని,ఇది మొత్తం తాను సొంత ఖర్చులతో నిర్వహించనున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బోనబోయిన శ్రీనివాస్ యాదవ్, కోవెలమూడి రవీంద్ర, వనమా నరేంద్ర, చెరుకూరి తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆచార్య మధు బాబుకు యుడోక్సియా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు



**గుంటూరు, సెప్టెంబర్ 6( ఆంధ్రపత్రిక ):** యుడోక్సియా అమెరికా, భారత్ సంయుక్త గా నిర్వహిస్తున్న ప్రతిష్టాత్మకమైన అంతర్జాతీయ సంస్థ ప్రకటించిన ఉత్తమ ఉపాధ్యాయ అవా ర్డులలో ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయం, ఎకనామిక్స్ విభాగధిపతి ఆచార్య కడిమి మధుబాబుకు స్థానం లభించింది. ఈ మేరకు యుడోక్సియా సంస్థ నుండి ప్రశంసా పత్రం ఆయ నకు అందింది. యుడోక్సియా సంబం ధిత రంగాలకు వారి అసాధా౦ణమైన సహకారానికి అత్యుత్తమ వ్యక్తులను గుర్తిస్తుంది. తన లైఫ్‌టైమ్ ఫెలో మెంబర్‌షిప్ మరి యు ఇంటర్నేషనల్ రాయల్ గోల్డెన్ అవార్డ్ ద్వారా, యుడో క్సియా వారి నైపుణ్యం ఉన్న రంగాలలో గణనీయమైన ప్రభావం చూపిన వారిని సత్కరి స్తుంది. ఆచార్య మధుబాబు బోధన, పరిశోధన తదితరం శాలలో చూపిన గణనీయమైన ప్రగతిని గుర్తించి, ఆయనకు బెస్ట్ టీచర్ అవార్డు ను ప్రకటించింది. ఈ సందర్భంగా ఆచార్య మధుబాబును వర్సిటీ అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు అభినందించారు.

## డిసెంబర్ 17న విజ్ఞాన్‌లో అంతర్జాతీయ సదస్సు



**గుంటూరు , సెప్టెంబర్ 6( ఆంధ్రపత్రిక ):** చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో డిసెంబర్ 17 నుంచి రెండు రోజుల పాటు అంత ర్జాతీయ సదస్సును నిర్వహిస్తున్నట్లు వర్సిటీ వైస్ చాన్స్‌లర్ కల్నల్, ప్రొఫెస ర్ పీ.నాగభూషణ్ శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అంతర్జాతీయ సదస్సుకు సంబంధించిన బ్రౌచర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వైస్ చాన్స్‌లర్ మాట్లాడుతూ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ అండ్ ఫుడ్ టెక్నాలజీ విభాగంలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ అగ్రికల్చరల్ అండ్ హార్టికల్చరల్ సైన్సెస్, అపారి ( ఆసియా-పసిఫిక్ అసోసియేషన్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ ఇనిస్టిట్యూట్స్) మరియు యూరోపియన్ ప్లాంట్ హెల్త్ రీసెర్చ్ అండ్ కోఆర్డినేషన్‌ల సంయుక్త ఆధ్వర్యంలో " ప్లాంట్ హెల్త్ ఇన్ ఆసియా : రీసెర్చ్ ప్రయారిటీస్ అండ్ పార్టనర్‌షిప్స్" అనే అంశంపై సదస్సును నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా అపారి ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ డాక్టర్ రవి ఖేతర్‌పాల్, ఇక్రిశాట్ డైరక్టర్ జనరల్ డాక్టర్ జాక్వెలైన్ డీఆరోస్ హుగెస్, ఐసీఆర్ఏఎఫ్ వరల్డ్ ఆగ్రోఫారెస్ట్రీ డైరక్టర్ జనరల్ డాక్టర్ రవి ప్రభు, ఆంగ్రూ వైస్ చాన్స్‌లర్ డాక్టర్ ఆర్.శారద జయలక్ష్మి దేవి, డాక్టర్ వైఎస్ఆర్‌హెచ్‌యూ వైస్ చాన్స్‌లర్ డాక్టర్ కే.గోపాల్, పీపీఏఐ ప్రెసిడెంట్ డాక్టర్ బీ.శరత్‌బాబులు విచ్చేస్తున్నారని తెలియజేసారు. ఈ కాన్ఫరెన్స్‌లో అగ్రి ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్స్ అండ్ పబ్లిక్ ప్రైవేట్ ఫార్మర్ పార్టనర్‌షిప్ ఫర్ ప్లాంట్ హెల్త్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ ఐవోటీ ఫర్ ప్లాంట్ హెల్త్ మేనేజ్‌మెంట్, ప్లాంట్ హెల్త్ అడ్వొకసీ ఇన్ ఆసియా, చేంజింగ్ పెస్ట్ సినారియో, ఎపిడిమాలజీ, ఫోర్‌కాస్టింగ్ అండ్ మోనిటరింగ్ ఇన్ రిలేషన్ టు క్లైమేట్ చేంజ్ అనే ఇతివృత్తంతో ఈ ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్‌ను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో వర్సిటీ వైస్ చాన్స్‌లర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, పరిశోధన విద్యార్థులు పాల్గొన్నారు.

## దేశ నిర్దేశికులకు రోటరీ ఆధ్వర్యంలో నేషనల్ బిల్డర్ అవార్డులు



**అద్దంకి సెప్టెంబర్6( ఆంధ్రపత్రిక):** జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో మాజీ సర్పంచ్ చెన్నుపల్లి వెంకటేశ్వర్లు సౌజన్యముతో స్థానిక గీతామందిరంలో ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా జరిగినది15 మంది ఉపాధ్యాయులను నేషనల్ బిల్డర్ అవార్డు తో సత్కరించారు తొలుత సర్వేపల్లి రాధాకృష్ణ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు ముఖ్య అతిథి ఆర్టీసీ డిపోమేనేజర్ బెల్లం రామమోహనరావు మాట్లాడుతూ థామస్ ఎడిసన్ విద్యుత్ బల్బ్ కనుక్కొని వెలుతురిస్తే గురువు మనలోని అజ్ఞానతిమిరాల్ని తొలగించి విజ్ఞాన జ్యోతుల్ని వెలిగిస్తాడని అన్నారు అవార్డ్స్ కమిటీ ఛైర్మెన్ విద్వాన్ జ్యోతిచంద్రమౌళి మాట్లాడుతూ రోటరీ సంస్థ గత 10 సంవత్సరాలనుండి అవార్డులిస్తున్నదని తెలిపారురోటరీ అధ్యక్షులు చప్పిడి వీరయ్య మాట్లాడుతూ రోటరీ ప్రాముఖ్యతనిచ్చే ఏడు అంశాలలో ప్రముఖమైనది విద్యా రంగమని దానిలో భాగంగా ఉపాధ్యాయులకు నేషనల్ బిల్డర్ అవార్డ్స్ ఇస్తున్నామని అన్నారుడాక్టర్ దేవపాలన మాట్లాడుతూ ఉపాధ్యాయుడు సమస్త జాతి భవిష్యత్ దార్శనీకూడని పేర్కొన్నారు శ్రీ రామచంద్రమూర్తి మాట్లాడుతూ మన భారతీయ సంస్కృతిలో గురువుకి చాలా ప్రాముఖ్యత ఉందని అన్నారు. అవార్డు పొందిన ఉపాధ్యాయులు గురవయ్య దేగ రాజశేఖర్ పోతురాజు పోతు రాజు చంద్రశేఖర్ పద్మావతి ప్రభావతి వాణి శివ నాగలక్ష్మి షేక్ మస్తాన్ వలి కోటేశ్వరకుమార్ జాకబ్ భవాని శంకర్ శ్రీనివాసులు తిరుపతి రెడ్డి ఈ కార్యక్రమంలో రోటరీ సభ్యులు పాల్గొన్నారు.

## మట్టి గణపతే మహా గణప పర్యావరణహిత వినాయక చవితి జరుపుకుందాం



**గుంటూరు, సెప్టెంబర్ 6( ఆంధ్రపత్రిక ):** మట్టి గణపతే మహా గణపతి అని ప్రతి ఒక్కరూ పర్యావరణహిత వినాయక చవితి వేడుకలకు కంకణ బద్దులు కావాలని, ప్రధానంగా యువత కాలుష్యరహిత పండుగల నిర్వహ ణలో ముందుభాగాన ఉండాలని గుంటూరు నగర కమీషనర్ పులి శ్రీనివా సులు ఐఏఎస్ శుక్రవారం ఒక ప్రకటన లో కోరారు. ఈ సందర్భంగా కమీషనర్ గుంటూరు నగర ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలుపుతూ నగర ప్రజలనిద్దేశించి మాట్లాడుతూ వివిధ రకాల రసాయ నాలు, ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారు చేసే విగ్రహాల వల్ల ఏర్పడిన కాలుష్య ంతో పర్యావరణానికి పెను ముప్పు వాటిల్లుతోందన్నారు. మన భక్తి వల్ల మరొకరికి ముప్పు వాటిల్లడం మంచిది కాదని ప్రతి ఒక్కరూ ఈ చిన్న విషయాన్ని అర్థం చేసుకోవాలన్నారు. కనుక వినాయక చవితి పండుగను పర్యావరణ హితంగా జరుపుకోవడం ద్వారా భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణంను అందించగలమని పేర్కొన్నారు. యువత పర్యావరణానికి ప్రమాదం వాటిల్లని విధంగా పండుగలు జరుపుకోవడంలో ముందుకు రావాలని కోరారు.

## హన్విక ఆర్గానిక్ ఇన్నోవేషన్ ప్రైవేట్ లిమిటెడ్ నూతన ఉత్పత్తుల ఆవిష్కరణ




**గుంటూరు , సెప్టెంబర్ 6( ఆంధ్రపత్రిక ):** హన్విక ఆర్గానిక్ ఇన్నోవేషన్ ప్రైవేట్ లిమిటెడ్ హైదారాబాద్ వారు నూతన వ్యవసాయ ఉత్పత్తులను హొటల్ అట్లాంటిస్ నందు గుంటూరు పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లా డుతూ నేటి పోట్టి ప్రపంచంలో వ్యవసాయం చాలా ఇబ్బందికర పరిస్థితులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో రైతులకు మేలు చేకూర్చాలని ఉద్దేశంతో ఒక మంచి వ్యవసాయ ఉత్పత్తులను మార్కెట్లోకి విడుదల చేయడం శుభ పరిణామం అని అన్నారు. ముఖ్యంగా ఈ దేశానికి వెన్నెముక లాంటి రైతు అభివృద్ధికి తోడ్పాటునందించే కంపెనీలను ప్రొత్సహించలిసిన అవసరత ఎంతైనా ఉందని ఆమె అన్నారు. మొక్క కు అవసరమైన అన్ని మైక్రొన్యుట్రియన్స్ నీ కలిపి 12 ఇన్ 1 SLS NUTRIKIT అనే పేరుతో 25 కేజీ ల బస్తా మరియు 3.05 కేజీ డ్రిప్ పద్ధతి లో వాడటానికి అనుకూలంగా తయారు చేయడం జరిగింది అని అన్నారు.

ఇండియా లో మొదటి సారి రైతులకు ఏంతో ఉపయోగపడే ప్రొడక్ట్ ను అందరు రైతులు వాడి పంటలో అదిక దిగబడులు పొందాలని రైతులకు సూచించారు. ముఖ్యంగా రైతుకు పూర్తిస్థాయిలో దిగుబడిని అందించే విధంగా రైతు అభివృద్ధి లక్ష్యంగా నూతన ప్రోడక్ట్ లను ఆవిష్కరించటం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హన్విక కంపెనీ యండి బి.నాగేశ్వర రావు, మరియు కంపెనీ జనరల్ మేనేజర్ శౌంతి సూర్యనారాయణ, గుంటూరు సీనియర్ రీజనల్ మేనేజర్ కోరంపల్లి ఆనంత శివ, కర్నాటక రీజనల్ మేనేజర్ కులకర్ణి, మరియు ఈస్ట్ గోదావరి రీజనల్ మేనేజర్ మురళీ వివిధ ప్రాంతాలకు చెందిన ఎరువులు, మరియు పురుగు మందుల డీలర్లు పాల్గొన్నారు.

## గాలికుంటు వ్యాధితో పశు పోషకులు అప్రమత్తంగా ఉండాలి :డిప్యూటీ డైరెక్టర్ కె ప్రసూన




**అద్దంకి సెప్టెంబర్ 6(ఆంధ్రపత్రిక):** పశువుల్లో గాలికుంటు వ్యాధి ప్రబల కుండా పశుపోషకులు అప్రమత్తంగా ఉండాలని ముందస్తు వాక్సిన్లు వేయించుకోవాలని పశుసంవర్థక శాఖ డిప్యూటీ డైరెక్టర్ కె ప్రసూన కోరారు శుక్రవారం మండలం లోని రామయపాలెం తిమ్మాయపాలెంలో జరిగిన గాలికుంటు వ్యాధి టీకాల కార్యక్రమాన్ని డిప్యూటీ డైరెక్టర్ పరిశీలించారు పశుపోషకలతో డిప్యూటీ డైరెక్టర్ మాట్లాడుతూ గాలి కుంటి వ్యాధి నివారణకు తప్పనిసరిగా టీకాల వేయించాలని సూచించారు ఈ సందర్భంగా డాక్టర్ మోహన్ రావు ఏడి మాట్లాడుతూ టీకాల వలన వ్యాధి సోకిన పాడి పశువుల్లో తగ్గే పాల ఉత్పత్తిని శాశ్వతంగా నివారించవచ్చు మగా పశువుల్లో తగ్గే పని సామర్థ్యాన్ని పూర్తిగా నివారించవచ్చని దూడల్లో మరణాలను తగ్గించి ఆరోగ్యంగా ఎదగడానికి ఉపయోగపడతాయి అన్నారు ఈ కార్యక్రమంలో పశు వైద్యులు గోపాల మిత్రులు పశు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## నీట మునిగిన పొలాలు సందర్శన



**పొన్నూరు,సెప్టెంబర్ 6( ఆంధ్రపత్రిక ):** ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నీట మునిగిన వరి పొలాలను శుక్రవారం జిల్లా వ్యవసాయ అధికారి నున్న వెంకటేశ్వర్లు సందర్శించడం జరిగింది. పొన్నూరు మండలంలోని వెల్లలూ రు, మునిపల్లి, బ్రాహ్మణ కోడూరు, జూపూడి, దొప్పలపూడి మన్నవ గ్రామాల్లో ఆయన అధికారులతో కలసి పొలాలు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ పొలాల్లో ఉన్న నీటిని బయటికి పంపి ఎకరాకు బూస్టర్ డోస్ గా 30 కిలోల యూరియా 10 కిలోల పొటాషియం చల్లుకోవాలని తెలిపారు. అలాగే కార్బన్డిజం , మ్యాంగోజబ్ కలిగి ఉన్న శిలీంద్ర నాశిని మందును 400 గ్రాముల ఫార్ములేషన్ నెంబర్ 4 తో కలిపి 200 లీటర్ల నీటిలో కలిపి పైరు పైన పిచికారి చేయాలని తసూచించారు. ప్రతి రైతు తను సాగుచేసిన పంటను ఈ పంటలో నమోదు చేసుకోవాలని ఈ కేవైసీ పూర్తి చేసుకోవాలని తెలియజేశారు. రైతు సేవా కేంద్రాల సిబ్బందికి పంట నష్ట పరిహారాల అంచనాలు తయారు చేయాల్సిం దిగా అదేశించారు. చాలాచోట్ల మురుగు కాలవలు పూర్తిగా పాడైపోయి నందున నీరు ముందుకు వెళ్లక పొలాల్లో నీరు కాలువ ద్వారా బయటికి పోలేదు అని తెలియజేశారు. మురుగునీటి వ్యవస్థను సరి చేసుకోవాల్సిన అవసరం ఉందని తెలియజేశారు. ఆయనతో పాటు స్థానిక సహాయ వ్యవసా య సంచాలకులు వి. రామకోటేశ్వరి , మండల వ్యవసాయ అధికారి దేగల వెంకట్రామయ్య, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు బండ్లమూడి బాబురావు రైతు సేవ కేంద్రాల సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## విపత్తులో తెలుగు యువత నిరంతర సహాయక సేవలు అభినందనీయం

### రావిపాటి సాయి కృష్ణను దుశ్శాలువాతో సత్కరించిన రాష్ట్ర టిడిపి పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాస రావు.



**గుంటూరు , సెప్టెంబర్ 6( ఆంధ్రపత్రిక ):** విపత్తుల్లో పార్టీ పిలుపుతో విస్తృత సహాయక కార్యక్రమాలతో ధైర్యంగా ముందుకొచ్చి సత్తాచాటి ప్రజ లు కష్టాలలో భాగస్వామ్యం అవడం అభినందనీయమని గుంటూరు జిల్లా తెలుగు యువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణను రాష్ట్ర తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాస రావు దుశ్శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేసి తెలుగుయువత స్ఫూర్తితో ప్రతి యువకుడు ముందుకు రావాలి అన్నారు. ఇటీవల విజయవాడలో వరదలకారణంగా సంభవించిన భారీ ముంపు వల్ల మాన్య ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో జరుగుతున్న సహాయక కార్యక్రమాలలో యువనేత నారా లోకేష్ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు ఆదేశాల మేరకు గుంటూరు జిల్లా తెలుగు యువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ ఆధ్వర్యంలో మూడు రోజులు పాటు అక్కడే ఉండి విస్తృతంగా నిరంతర సహాయక కార్యక్రమంలో వరద నీటిలో సైతంగా 45,45,47 డివిజన్లలో మరియు పూర్తిగా 5 అడుగుల మేర మునిగిన చిట్టచివరి ప్రదేశాలైన వైఎస్సార్ కాలనిలో సైతం సేవలందించినందుకుగాను మంగళగిరిలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు వరద సహాయక చర్యలో పాల్గొన్న బృందాలతో ప్రత్యేక సమీక్ష నిర్వహించి అభినందించారు. ఈ సందర్భంగా రావిపాటి సాయి కృష్ణ మాట్లాడుతూ ప్రజలే దేవుళ్ళు సమాజమే దేవాలయం అనే సిద్ధాంతానికి కట్టుబడి ఉండే పార్టీ తెలుగుదేశం పార్టీ అని అధికారంలో ఉన్నా ప్రతిపక్షములో ఉన్నా నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో తెలుగుప్రజల శ్రేయస్సు కోసం పని చేసే పార్టీ తెలుగుదేశం పార్టీ ఒక్కటే అని ఎప్పుడూ విపత్తులో ఉన్నా పార్టీ యువతగా కార్యకర్తలు గా నిత్యం అధినేతకు యువనేత కు అండగా రాష్ట్ర టిడిపి అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు నేతృత్వంలో సేవచేసేందుకు ఎప్పుడూ సిద్దంగానే ఉంటామని ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పని చేయడమే తమ లక్ష్యం అని తెలియజేసారు. గత పాలకులు జెసిబి యంత్రాలను ని వినాశనానికి వాడితే నేడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జెసిబి ని విపత్తులకు బాగుచేయడానికి ఎలా వాడాలో చూపించారు. టెక్నాలజీని చెడుకు కాదు మంచికి వాడాలని అందులోభాగమే 6అడుగుల నీటిలో సైతం ట్రాక్టర్లు జెసిబి లు సమర్ధవంతంగా పనిచేశాయని వాటితో పాటు హెలికాప్టర్లు భారీ డ్రోన్లు ఆహారాన్ని వాహనాలు వెళ్లలేని ప్రదేశాలకు తీసుకెళ్లగలిగాయని అన్నారు. గడచిన మూడు రోజులుగా 100 మందికి పైగా తెలుగుయువత విద్యార్థులు పెద్దసంఖ్యలో పాల్గొని పార్టీ నిర్దేశించిన వివిధ ప్రాంతాలలో సమర్థవంతంగా సేవ చేశామని ఎంతో ఆత్మసంతృ తో పాటు రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు సేవలను గుర్తించి సత్కరించడం జ్ఞాపికను అందుకోవడం సంతోష దయకమని అన్నారు.

## రోటరీ ఆధ్వర్యంలో మట్టి వినాయక ప్రతిమల పంపిణీ



**అద్దంకి సెప్టెంబర్6( ఆంధ్రపత్రిక):** వినాయక చవితి సందర్భంగా రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో రొటేరియన్ కాకాని రాధాకృష్ణమూర్తి సౌజన్యంతో అద్దంకి శ్రీ ప్రకాశం బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థినులకు 200 అలాగే రోటరీ ఆఫీస్ వద్ద ప్రజలకు 300 మట్టి వినాయక విగ్రహాలు మొ త్తం 500 ప్రతిమలు పంపిణీ చేశారు ఈ సందర్భంగా రోటరీ అధ్యక్షులు చప్పిడి వీరయ్య మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ మట్టి వినాయక విగ్రహాలను వినియోగించాలని కోరారు ఈ కార్యక్రమంలో కార్యదర్శి మురళీ సుధాకర్ రావు ట్రెజరర్ మలాది శ్రీనివా సరావు అసిస్టెంట్ గవర్నర్ షేక్ మహమ్మద్ రఫీ అళహరి హరిప్రసాద్ కొల్లా భువనేశ్వరి పుట్టంరాజు శ్రీరామచంద్ర మూర్తి పసుపులేటి ఆంజనేయులు కొల్లిపర నాగయ్య గురుశేఖర్ ఏ జి పి యర్ర మోతు రమేష్ బాబు శాయి తదితరులు పాల్గొన్నారు .

## ఎస్ఐగా పట్టాభి రామయ్య బాధ్యతలు స్వీకరణ



**సంతమాగులూరు, సెప్టెంబర్ 6 (ఆంధ్రపత్రిక):** మండల ఎస్సైగా పట్టాభి రామయ్య గురువారం రాత్రి బాధ్యతలు స్వీకరించారు. ఆయన నాగార్జున సాగర్ ఎస్ఐగా పని చేస్తూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సాధారణ బదిలీల్లో భాగంగా సంతమాగులూరు ఎస్సైగా నియమితులయ్యారు. ఇక్కడ పనిచేసిన ఎస్సై సురేష్ బాపట్ల వి ఆర్ కు వెళ్ళగా అప్పటినుంచి ఈ పోస్ట్ ఖాళీగా ఉంది. నూతన బాధ్యతలు స్వీకరించిన పట్టాభి రామయ్యను స్టేషన్ సిబ్బంది మర్యాదపూర్వకంగా స్వాగతించారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతలను పరిరక్షణకు కృషి చేస్తానని పేర్కొన్నారు.

## వెంకటేష్ యాదవ్‌లు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన శంకర్



**బాపట్ల, సెప్టెంబర్ 6 (ఆంధ్రపత్రిక) :** తెలుగు దేశం నాయకులు తాళ్ళ. వెంకటేష్ యాదవ్ జన్మదినం సందర్భంగా యానాది హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు,తెదేపా నాయకులు తిరువీధుల శంకర్ శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం ఆయన్ను కలసి శాలువాతో ఘనంగా సత్కరించారు. గిరిజనులకు, ఎస్సీ, బీసీ, లకు ఎల్లవేళలా అందుబాటు లో వుండి సహాయ సహకారాలు, అందగ వుండే మా గురు తుల్యులు తాళ్ల వెంకటేష్ యాదవ్ మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని కోరారు. ఆయురా రోగ్యాలు , అష్ట ఐశ్వర్యాలు, భోగ భాగ్యాలతో ఉన్నత స్థితిలో ఉండాలని అన్నారు. రాజకీయాల్లో ఉన్నత స్థితికి చేరుకొని మరింతగా ప్రజలకు సేవ చేయాలనీ ఆకాంక్షించారు.

## జిల్లాస్థాయి ఉత్తమ టీచరుగా "త్రినాధరావు"కు అవార్డు



**కె.కోటపాడు, సెప్టెంబర్ 6 (ఆంధ్రపత్రిక):** మండలంలోని ఆర్లి గ్రామ మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో సెకండరీ గ్రేడ్ టీచరుగా పనిచేస్తున్న మేడిచర్ల గ్రామానికి చెందిన రావాడ త్రినాధరావు జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడుగా అవార్డు అందుకున్నారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని అనకాపల్లిలో గురువారం నిర్వహించిన టీచర్స్ డే వేడుకల్లో జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్, అనకాపల్లి శాసనసభ్యులు, రాష్ట్ర మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ, జిల్లా విద్యాశాఖ అధికారిణి వెంకటలక్ష్మమ్మ చేతుల మీదుగా త్రినాధరావు ప్రశంసాపత్రం, జ్ఞాపిక అందుకున్నారు. త్రినాధరావు జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడుగా అవార్డు అందుకోవడం పట్ల పలువురు ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

## అర్.ఎస్.పాలెంలో పౌష్టికాహార మాసోత్సవం



**కె.కోటపాడు, సెప్టెంబర్ 6 (ఆంధ్రపత్రిక):** పౌష్టికాహార మహోత్సవంలో భాగంగా స్థానిక ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో మండలంలోని గ్రామ, గ్రామాన ఈ నెల ఒకటవ తేదీ నుంచి పోషకాహార అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారు. శుక్రవారం మండలంలోని రొంగలినాయుడుపాలెం గ్రామం అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించిన అవగాహనా సదస్సులో కె.కోటపాడు సెక్టార్ సూపర్వైజర్ ఎల్.బి.సుశీల పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోషక విలువలు ఉండి స్థానికంగా లభిస్తున్న ఆహారాన్ని తీసుకొని ఆరోగ్యవంతంగా జీవించవచ్చు అన్నారు. పోషకాహారం భుజించడం వల్ల పలురోగాలు దరి చేరవని సూపర్వైజర్ సుశీల పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు చెల్లయమ్మ,సత్యవతి, ఈశ్వరమ్మ పాల్గొన్నారు.

## పర్యావరణ రక్షణకు మట్టి గణపతి ప్రతిమలను పూజించాలి



**కె.కోటపాడు, సెప్టెంబర్ 6 (ఆంధ్రపత్రిక):** పర్యావరణ రక్షణకు మట్టి గణపతి ప్రతిమలను పూజించాలని స్థానిక అయ్యన్న విద్యా సంస్థల అధినేత డాక్టర్ ఖాశీం కోరారు. ప్రతీ ఏటాలాగే ఈ వినాయక చవితికి కూడా అయ్యన్న విద్యాసంస్థల విద్యార్థులు విద్యాసంస్థ తరపున ప్రభుత్వ కార్యాలయాల్లో గణపతిదేవుడి మట్టి ప్రతిమలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టరు ఖాశీం మాట్లాడుతూ శ్రీ వినాయక చవితికి పర్యావరణ మిత్ర ప్రతిమలను పూజించడం వలన జలవనరులు కాలుష్య మవకుండా స్వచ్ఛంగా ఉంటాయన్నారు. కాగా విద్యార్థులు మండల విద్యా శాఖ, తహశీల్దార్, పోలీస్ స్టేషన్, మండల పరిషత్, సచివాలయం తదితర కార్యాలయాల్లో ఉపతహసీల్దార్ రమేష్ బాబు, ఎ.ఎస్.ఐ.అప్పారావు తదితరులకు ఎకో ఫ్రెండ్లీ ఐడోల్స్‌ను పంపిణీ చేశారు. పర్యావరణ పరిరక్షణకు తమ వంతు కృషి చేస్తున్న అయ్యన్న విద్యా సంస్థల యాజమాన్యంను, విద్యార్థులను అధికారులు, ఉద్యోగులు ప్రశంసించారు.

## పర్యావరణం పరిరక్షణకే మట్టి విగ్రహాలు

- సరస్వతీ విద్యానికేతన్ కరస్పాండెంట్ పెనకటి శివాజీ



**కోరుకొండ, సెప్టెంబర్ 6 (ఆంధ్రపత్రిక):** వినాయక చవితి పర్వదినం సందర్భంగా ప్రతి ఒక్కరూ మట్టి వినాయకుని విగ్రహాలు మాత్రమే ఉపయోగించాలని, దీనివల్ల పర్యావరణ పరిరక్షణకు ఎంతో దోహదపడుతుందని కోరుకొండ మండలం శ్రీరంగపట్నం సరస్వతీ విద్యానికేతన్ కరస్పాండెంట్ పెనకటి శివాజీ అన్నారు. శనివారం జరిగిన వినాయక చవితి సందర్భంగా సరస్వతీ స్కూల్ విద్యార్థులు మట్టి వినాయక విగ్రహాలు తయారు చేశారు. వీటిని గ్రామస్తులకు అందించడం జరిగిందన్నారు.

మట్టి అయితే భూమిలో కలుస్తుందని, దీనివల్ల పర్యావరణానికి ఏవిధమైన ముప్పు ఉండదన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం జి.రాజా, ఎం పోసియ్య, లావణ్య, తేజస్విని, సురేఖ, రేవతి, నందిని, వరలక్ష్మి కుమారి తదితరు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## కొమ్మారెడ్డి స్కూల్లో ఘనంగా గణనాధుడి పూజ



**బంటుమిల్లి, 6 (ఆంధ్రపత్రిక):** స్థానిక కొమ్మారెడ్డి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు శుక్రవారం నాడు ముందస్తుగా వినాయక చవితి వేడుకలను ప్రీ ప్రైమరీ ఇన్చార్జ్ వి.వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో విద్యార్థులచే ఘనంగా నిర్వహించారు. వివిధ రకాల పండ్లు, ఫలహారాలు తీసుకుని వచ్చి వినాయకుని పూజించారు. మట్టి వినాయకుని పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం అని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ కొమ్మారెడ్డి కిషోర్ మాట్లాడుతూ విద్యార్థులు తల్లిదండ్రులు విధిగా మట్టి వినాయకుని పూజించాలని యువత అత్యంత ఉత్సాహంగా వినాయక చవితి వేడుకల్లో పాల్గొన్న గాని, నిమజ్జన సమయంలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు. విద్యార్థులు ప్రతి పండుగ ఆంతర్యాన్ని గ్రహించాలని మన సంస్కృతి సాంప్రదాయాలనుతెలుసుకోవాలని చెప్పారు. వినాయక చవితి శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో ప్రీ ప్రైమరీ ఇన్చార్జి వెంకటలక్ష్మి, స్కూల్ డైరెక్టర్ కొమ్మారెడ్డి కిషోర్ స్కూల్ సెక్రెటరీ మరియు కరస్పాండెంట్ కెఎస్‌విజి.శోభ, స్కూల్ హెడ్మాస్టర్ ఎన్ శ్రీనివాసరావు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## బి.ఎల్.ఓ.విధుల నుంచి విముక్తి కల్పించాలని వినతి

-వి.అర్.ఎ.ల సంఘం జిల్లా అధ్యక్షుడు రవికుమార్



**కె.కోటపాడు, సెప్టెంబర్ 6 (ఆంధ్రపత్రిక):** బి.ఎల్.ఒ.(బూత్ లెవెల్ ఆఫీసర్స్)విధుల నుండి వి.ఆర్.ఎ.ల కు విముక్తి కలిగించాలని డి.ఆర్.ఒ.(జిల్లా రెవిన్యూ అధికారి) దయానిధికి గురువారం వినతి పత్రం అందచేశామని గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం జిల్లా అధ్యక్షుడు కె.రవికుమార్ తెలిపారు. గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం నర్సీపట్నం డివిజన్ అధ్యక్షులు వి.అప్పారావు, రావికమతం మండల అధ్యక్షుడు అప్పారావు, కార్యదర్శి రామకృష్ణ, కె.కోటపాడు మండల అధ్యక్షుడు ఎన్.పోలీస్, రావిక మతం వి.ఆర్.ఎ.లతో కలసి జిల్లా రెవిన్యూ అధికారి దయానిధికి వినతి పత్రం ఇచ్చామని గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం జిల్లా అధ్యక్షులు రవికుమార్ చెప్పారు.

## ఎంఈఓలను సన్మానించిన మాడుగుల ఎమ్మెల్యే



**కె.కోటపాడు, సెప్టెంబర్ 6 (ఆంధ్రపత్రిక):** సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం టీచర్స్ డే వేడుకగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మాడుగుల శాసనసభ్యులు, రాష్ట్ర మాజీ మంత్రి బండారు సత్యనారాయణ మూర్తి, ప్రత్యేక అతిథిగా పాల్గొన్న ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం విశ్రాంత వైస్ ఛాన్సర్ ఆచార్య ముర్రు ముత్యాలనాయుడు, ఉపాధ్యాయులు ఎంఈఓలు కూనిరెడ్డి సత్యనారాయణ, డి.వి డి.ప్రసాద్‌లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు రొంగలి మహేష్, నాయకులు జూరెడ్డి రాము, దాడి ఎరుకునాయుడు, వి.ఎస్.నాయుడు, దోకల నరసింహమూర్తి ఉపాధ్యాయ సంఘాల నాయకులు సూరెడ్డి శ్రీను, బి.లలితాప్రసాద్, పోతల నాయుడుబాబు, ఇమంది ప్రవీణ్, సురేష్, అశోక్ కుమార్, జిల్లా, మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలు రావాడ త్రినాథ్, వీరాంజనేయులు, గురన్నాఆచారి, సత్యనారాయణ, నరసింహమూర్తి, అప్పలనాయుడు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## వినాయక మట్టి ప్రతిమలు పంపిణీ



**కాకినాడ, సెప్టెంబర్ 6 (ఆంధ్రపత్రిక):** కాకినాడలోని సాలగ్రామ చారిటబుల్, లయన్స్ క్లబ్ కాకినాడ శ్రేయస్ ఆధ్వర్యంలో వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం వినాయక ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం కాకినాడ నగరంలోని 36వ డివిజన్ మాజీ కార్పొరేటర్ సాలగ్రామ లక్ష్మీ ప్రసన్న ఆధ్వర్యంలో నిర్వహించారు. పర్యావరణానికి మేలు చేయాలనే ఉద్దేశంతో తాము ఎనిమిదేళ్ళ నుంచి ట్రస్ట్ ద్వారా అందిస్తున్నామని ఈసారి తమకు లయన్స్ క్లబ్ కాకినాడ సహకరించిందన్నారు. వినాయక చవితి పండుగను తొలి పండగ భావించి అందరూ సంప్రదాయంగా శుభ కార్యక్రమాలను ప్రారంభిస్తారని లక్ష్మీప్రసన్న చెప్పారు. అందరికీ శుభాలు కలగాలని ఆమె ఆకాశించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ సాలగ్రామ వెంకట సర్వేశ్వరరావు, పి.మాధవి, ఆశిష్, రోహిత్, గౌతమ్, శంకర్, ప్రణీత్, సరిపెల్ల శ్రీరామమూర్తి, చీమలకొండ మారుతి తదితరులు పాల్గొన్నారు.

## వాడీవేడిగా జడ్పీ సమావేశం

**21 నెలల వేతనాలు చెల్లించాలని జడ్పిటిసిల పట్టు**

**రోడ్ల గుంతలు మూయించండి..**





**కాకినాడ, సెప్టెంబర్ 6 (ఆంధ్రపత్రిక):** ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా సర్వసభ్య సమావేశం కాకినాడలోని దివంగత జిఎంసి బాలయోగి సమావేశ మందిరంలో శుక్రవారం జరిగింది. ఈ సమావేశాన్ని జిల్లా పరిషత్ చైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సభ ప్రారంభమైన కొద్దిసేపటికి పిఠాపురం జడ్పిటిసి బుర్ర అనుబాబు మాట్లాడారు. గత 21 నెలల కాలం నుండి తమ జడ్పీటీసీలకు గౌరవ వేతనం విడుదల చేయలేదని దాన్ని వెంటనే విడుదల చేసేలా తీర్మానం చేయాలని చెప్పారు. ఈ సమస్యపై రాజ్యసభ సభ్యుడు పిల్లి సుభాష్ చంద్రబోస్ స్పందిస్తూ వేతనాలు ఇవ్వకుండా వారిని భావించడం సరికాదని తక్షణమే 50 శాతంపైనే చెల్లించి వారికి సహకరించాలని బోస్ సూచించారు. దీనిపై మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వర రావు కలగజేసుకొని వీరి వేతనాలు 50% కాదని పూర్తిగా చెల్లించాలని పట్టుబట్టారు. తాము వాకౌట్ చేసేందుకు సిద్ధంగా ఉన్నామని ఆ జడ్పిటిసిలు చెప్పగా దీంతో జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి స్పందిస్తూ తాను ఈ విషయమే ఒక వారం రోజుల్లో నిర్ణయం తీసుకుంటానని వేతనాల కోసం రాష్ట్ర ప్రభుత్వానికి నివేదించిన సంగతిని కలెక్టర్ సమావేశం దృష్టికి తీసుకొచ్చారు. అయినా ఆ జడ్పిటిసిలు అసంతృప్తి వ్యక్తం చేయడంతో రాజనగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ, అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డిలు కలగజేసుకొని ప్రభుత్వం ఏర్పడి కేవలం మూడు నెలలు మాత్రమే అయిందని వాకౌట్ చేసుకోవడం జడ్పీటీసీలకు మంచిది కాదంటూ హితవు పలికారు. ఇంతకాలం ఎందుకు గౌరవ వేతనం అడగలేదని ఎదురు ప్రశ్నిస్తూ రానున్న కాలంలో జడ్పీటీసీలు అందరూ కలిసి పనిచేద్దాం అంటూ సమస్యను సామరస్యంగా వివరించారు. తమ ఎన్డిఏ కూటమి ప్రభుత్వంలో స్థానిక సంస్థల నాయకులకు తగిన గౌరవం గుర్తింపు లభిస్తుందని అందుకు సహకరించాలని బలరామకృష్ణ చెప్పారు. దీనిపై సీఈవో ఏ శ్రీరామచంద్రమూర్తి స్పందిస్తూ వేతనంపై ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వాన్ని దగ్గర విషయం పెండింగ్లో ఉందని అవకాశం ఇచ్చేందుకు కొద్దిగా ఓపిక పట్టాలని సూచించారు. జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ స్పందిస్తూ జిల్లాలో రోడ్ల పరిస్థితి చాలా దారుణంగా ఉందని తక్షణం పూర్తి స్థాయిలో కాకపోయినా గుంతలను పూర్తిచేయాలని చెప్పారు. తమ ప్రభుత్వ హయాంలో గ్రామ పంచాయతీలకు 15వ ఆర్థిక సంఘం ద్వారా 1450 కోట్ల రూపాయలు విడుదల చేసి స్థానిక నాయకులకు గౌరవం పెంచిందన్నారు. ఆయన చురకలంటించారు. రాష్ట్ర వ్యాప్తంగా గత ప్రభుత్వం 95 వేల కోట్లు బకాయి పడింద న్నారు. జిల్లాలో సుమారు ఈరోజు మంది కాంట్రాక్టర్లు ఆత్మహత్య చేసుకున్న సంగతిని సభ దృష్టికి నల్లమిల్లి తీసుకొచ్చారు. వాకౌట్ చేస్తామని జడ్పిటిసిలు చెప్పడం సరికాదని కలెక్టర్ అడిగిన గడువును ఇవ్వాలని సూచించారు. జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ స్పందిస్తూ జిల్లాలో రోడ్ల దుస్థితి రోడ్ల పరిస్థితి చాలా దారుణంగా ఉందని తక్షణం పూర్తిస్థాయిలో కాకపోయినా పడ్డ గుంతలను పూర్తిచేయాలని చెప్పారు. ఆ రోడ్లపై వెళ్లే కార్లుకు నష్టం జరగగా మోటార్ బైకులపై వెళ్తున్నవారు ప్రమాదాలకు గురై మరణిస్తున్నారని నెహ్రూ రోడ్డు భవనాల శాఖ అధికారుల దృష్టికి తెచ్చారు. ఇంకా జిల్లా పరిషత్ సమావేశంలో జిల్లా సంబంధించి పలు సమస్యలపై సమావేశం నిర్వహించారు. ఇంకా ఈ సమావేశంలో ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు, కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ, తూర్పుగోదావరి జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## మట్టి విగ్రహాలనే పూజిద్దాం.. పర్యావరణాన్ని రక్షిద్దాం

- బొబ్బిలిలంకలో విద్యార్థులు ర్యాలీ



**కోరుకొండ/సీతానగరం, సెప్టెంబరు 6 (ఆంధ్రపత్రిక):** మట్టి వినాయకుని పూజిద్దాం.. పర్యావరణాన్ని రక్షిద్దాం అనే నినాదంతో బొబ్బిలంక హైస్కూల్ హెడ్మాస్టర్ కోలా సత్యనారాయణ ఆధ్వర్యంలో బొబ్బిలంక హైస్కూల్ విద్యార్థులు శుక్రవారం గ్రామంలో మట్టి విగ్రహాలతో ర్యాలీ నిర్వహించారు. పాఠశాల విద్యార్థులు మట్టి విగ్రహాలు తయారుచేసి, తయారుచేసిన విగ్రహాలను గ్రామ వీధుల్లో ఊరేగిస్తూ, మట్టి విగ్రహాల పూజిద్దాం, పర్యావరణాన్ని పరిరక్షిద్దాం అని నినాదాలు చేస్తూ, గ్రామ పెద్దలకు, కమిటీ సభ్యులకు తల్లిదండ్రులకు మట్టి విగ్రహాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఎస్ సుందర్‌రావ్, జె.మోహన్ రావు, ఎస్.వీరబాబు,మాచారమ్మ తదితరులు పాల్గొన్నారు.



## రేపు ఛాంబర్ ఆఫ్ కామర్స్ నూతన భవన ప్రారంభోత్సవం, వజ్రోత్సవ వేడుకలు



**రాజమహేంద్రవరం, సెప్టెంబర్ 6 (ఆంధ్రపత్రిక):** ఈనెల 8న ఆదివారం సాయంత్రం 4.30 ని..లకు ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ బిల్డింగ్ ట్రస్ట్ వారి నూతన భవన ప్రారంభోత్సవం మరియు వజ్రోత్సవ వేడుకలు నిర్వహించనున్నట్లు ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ బిల్డింగ్ ట్రస్ట్ అధ్యక్షులు లక్ష్మీనారాయణ జవ్వార్, గౌరవ అధ్యక్షులు మద్దుల మురళీ కృష్ణ, ట్రస్ట్ బోర్డు కార్యదర్శి కనకాల రాజా పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ఛాంబర్ ఆఫ్ కామర్స్ లో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. రెండు కోట్ల రూపాయలతో అత్యాధునిక వసతులతో కంప్యూటరైజ్డ్ రీతిలో నిర్మించడం జరిగిందన్నారు. కమిటీ సభ్యులందరికీ సముచిత స్థానం కల్పిస్తూ ముందుకు సాగుతున్నమన్నారు. ఈ కామర్స్ భవనంలో కేవలం ఛాంబర్ ఆఫ్ కామర్స్ వారికే కాకుండా కులమతాలకు, వర్గాలకు అతీతంగా, అతితక్కువ ధరలో ఇతరులుకూడ పలు శుభ కార్యక్రమాల కోసం వినియోగించు కోవచ్చని అన్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, నగర ప్రముఖులు పాల్గొంటారన్నారు. 2019-24 పాలకవర్గ, కార్యవర్గ సభ్యులు ఉపాధ్యక్షులు వంటెద్దు సూరిబాబు, మండవిల్లి శివన్నారాయణ (శివ), గ్రంథి సత్య గోపాలకృష్ణ (ఎక్స్ అఫీషియో), గౌరవ కార్యదర్శి మద్దుల మురళీకృష్ణ, గౌరవ సంయుక్త కార్యదర్శి వెత్సా వెంకట సుబ్రహ్మణ్యం (బాబ్జీ), బలభద్ర వెంకట్రాజు (రాజా), ట్రస్ట్ బోర్డు కార్యదర్శి కనకాల రాజా, డైరెక్టర్లు మద్దు సతీష్, చలువాది ప్రభాకరరావు, వెత్సా వెంకటేశ్వరరావు, బాలనాగు సుధీర్, వలవల దుర్గాప్రసాద్ (చిన్ని), రాయుడు వెంకటస్వామి (బాబీ), తోట లక్ష్మీనారాయణ (కన్న), సరాఫ్ బెరూలాల్, అల్లంకి నాగి రావు, మామిడిపల్లి రామకృష్ణ, యక్కల వీర నాగేశ్వరరావు, కోటంశెట్టి సత్యనారాయణ (కె.ఎస్.బాబు), పుచ్చల రామకృష్ణ, పొట్లూరి రామమోహనరావు, యలమర్తి వెంకటేశ్వరరావు (బాబు),ట్రస్ట్ బోర్డ్ డైరెక్టర్లు మామిడి వెంకటరాజు, పచ్చిగోళ్ళ సురేష్ కుమార్, ట్రస్ట్ బోర్డ్నామినేటెడ్ ట్రస్టీ దొండపాటి జయసింహ తదితరులు పాల్గొన్నారు.

- విజయవాడ వరద బాధితులకు రూ.25 లక్షలు
- విరాళం ప్రకటించిన రాజానగరం ఎమ్మెల్యే బత్తుల రామకృష్ణ, వెంకటలక్ష్మి దంపతులు....
- భారీ విరాళంతో పెద్దమనసును చాటుకున్న బత్తుల కుటుంబం....
- సేవకు ఎల్లలు లేవని నిరూపించిన రాజానగరం శాసన సభ్యులు....
- 1986 వరదల్లో వంగవీటి మోహన్ రంగా సేవలు
- 2024లో బత్తుల సకుటంబ సపరివారంగా సేవలు
- మా మంచి సేవకుడు దొరికాడు అంటూ బత్తుల సేవలను కొనియాడుతున్న రాజానగరం వాసులు....

# బెజవాడ ఆత్మబంధువు బత్తుల






**రాజమహేంద్రవరం, సెప్టెంబర్ 6 (ఆంధ్రపత్రిక):**కృష్ణా జిల్లాలో వచ్చినటువంటి భారీ వరదల కారణంగా విజయవాడ పరిసర ప్రాంతాల్లో ప్రజలు చాలా ఇబ్బందులుపడుతున్న నేపథ్యంలో తూర్పు గోదావరి జిల్లాలోని రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ తన ఆపన్న వస్తానందించారు. వరద బాధితులు ఆదుకునేందుకు రూ. 25లక్షల రూపాయలు భారీ విరాళం ప్రకటించారు. విరాళం ప్రకటించి చేతులు




దులుపుకోవడమే కాకుండా తన కుటుంబం మొత్తం ఐదు రోజులపాటు వరద నీటిలో తిరుగుతూనే సేవలందించారు. దీంతో బెజవాడ వాసులు కూడా బత్తుల అందించిన సేవలకు ఫిదా అయిపోయారు. 1986లో వచ్చిన వరదలకు ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాలో రంగ అందించిన సేవలకు గుర్తుగా విజ్జేశ్వరం ప్రాంతంలో రంగా భారీ విగ్రహాన్ని ఏర్పాటు చేసి స్థానికులు ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు. అప్పుడు రంగా అందించిన సేవలను ఇప్పుడు బత్తుల బలరామకృష్ణ కుటుంబం అందించిన నేపథ్యంలో అప్పటి జ్ఞాపకాలను బెజవాడ వాసులు నెమరువేసుకుంటున్నారు. విజయవాడ నుండి సుమారు 200 కిలోమీటర్ల దూరంలో ఉన్న రాజానగరం నియోజక వర్గానికి శాసనసభ్యులుగా ఎన్నికైన బత్తుల బలరామకృష్ణ రామకృష్ణకి విజయవాడకి ఎటువంటి సంబంధం లేకపోయినప్పటికీ, ఆపదలో ఉన్న వాడిని ఆదుకోవాలని, సేవకి పరిధి అనేది ఏదీ లేదని బెజవాడ వాసులకు సేవలు అందించి సేవకు ఎల్లలు ఉండవని నిరూపించారు బత్తుల.

**ఐదు రోజులు.... అయిదుగురు సేవలు...**

విజయవాడలో సంభవించిన భారీ వరదల కారణంగా జరిగిన తీవ్ర నష్టంలో ఐదు రోజులు బాటు బత్తుల కుటుంబంలోని ఐదుగురు కూడా వరద నీటిలో తడుస్తూనే సేవలందించారు. ఎమ్మెల్యే బత్తుల బలరామ కృష్ణ, మీ సతీమణి వెంకటలక్ష్మి, పెద్ద కుమార్తె అల్లుడు, చిన్న కుమార్తె వెరసి ఐదుగురు కూడా బాధితుల సేవలోనే మునిగి తేలారు.



**శిరస్సు వంచి పాదాభివందనాలు తెలియజేస్తున్నాను: బత్తుల..**

ఎన్డీయే ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, జనసేన పార్టీ అధ్యక్షులు ఉపముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్, తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి మరియు రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ మరియు ఇతర మంత్రులు, ఎమ్మెల్యేలు పంచాయతి సెక్రటరీ స్థాయి నుండి చీఫ్ సెక్రటరీ స్తాయి వరకు అన్ని శాఖల అధికారులు రేయింబవళ్ళు కష్టపడి బాధితులకు పాలు, త్రాగునీరు, ఆహారం, వైద్యం వివిధ పదార్థాలు అందజేస్తూ వృద్ధులను, గర్భిణీ స్త్రీలను చంటి బిడ్డ తల్లులను గోవులను సురక్షిత ప్రాంతాలకు తరలించి వారికి నాణ్యమైన ఆహారం మంచివైద్య సదుపాయాలు ఏర్పాటు చేస్తూ ప్రజలను కంటికిరెప్పలా కాపాడుకుంటూ వస్తుంది. చాలా మంది దాతలు, సినీ తారలు, వ్యాపార సంస్థలు వారు, స్వచ్ఛంద సేవా సంస్థలు, ప్రభుత్వ ఉద్యోగులు, ప్రైవేట్ ఉద్యోగులు, చిరు వ్యాపారులు ముఖ్యంగా యువత, తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు, వీరమహిళలు స్వచ్ఛదంగా పాల్గొని భోజనాలు, పాలు, బిస్కట్స్, త్రాగునీరు, బట్టలు, దుప్పట్లు వరద బాధితులకు అందిస్తూ ఆపదలో ఉన్న వారిని రక్షిస్తూ ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. వారందరికీ నా శిరస్సు వంచి పాదాభివందనాలు తెలియజేస్తున్నాననీ రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ ఒక ప్రకటన తెలియజేశారు.

> గత 5 రోజులుగా నేను కూడా నా వంతు వరద బాధితులకు నిరంతర సేవ చేస్తూ భోజనాలు, మంచినీరు, పాలు, బిస్కట్స్, దుప్పట్లు అందజేస్తూ ఎవరు ఏ ఆపదలో ఉన్నా తక్షణమే స్పందించి మన రాజానగరం నియోజకవర్గం తరపున ఉడతా భక్తితో సేవ చేస్తున్నాను. నా మనసు చలించిపోయి నా వంతుగా వరద బాధితులకు
>
> **సిఎం రిలీఫ్ ఫండ్‌కు రూ.25 లక్షల రూపాయలు..**
>
> సహాయంగా ఉండాలని నా కుమార్తెలు, నా శ్రీమతి, నా అల్లుడు అభీష్టం మేరకు ఆర్థికంగా నేను కూడా కష్టాల్లో ఉన్నా నా కంటే ఎక్కువ కష్టాల్లో ఉన్నారు కాబట్టి మా కుటుంబం నుంచి రూ25 లక్షల రూపాయలను సిఎం రిలీఫ్ ఫండ్‌కి వరద బాధితుల సహాయార్ధం విరాళంగా ఇవ్వదలిచాను.



**రాజానగరం నియోజకవర్గం ప్రజలకు విజ్ఞప్తి....**

మీలో ఎవరైనా సహృదయంతో ఈ యొక్క వరద బాధితుల సహాయార్థం విరాళాలు ఇవ్వదలిస్తే చెక్కు ద్వారా గానీ, డిడి ద్వారా గానీ ఇవ్వవలసిందిగా కోరుచున్నాను, నగదు తీసుకోబడదు. మీరు ఇచ్చిన చెక్కును డిడిలు అన్నీ కలిపి జనసేన పార్టీ అధ్యక్షులు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ద్వారా మరియు తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి మంత్రి నారా లోకేష్ ద్వారా ముఖ్యమంత్రి సహాయ నిధికి అందజేయబడుతుంది.

# ఇది కదా సేవంటే..

- అతడే ఒక సైన్యం.
- అతడే అన్నార్తులకు దైవం.
- అతడే ఒక ధైర్యం.
- ఉత్సాహంలో మూడు పదులే వీరి వయస్సు.
- నిరంతర సేవే వీరి లక్ష్యం.
- తండ్రి అడుగుజాడల్లో విస్తృత సేవా కార్యక్రమాలు.





**మచిలీపట్నం, సెప్టెంబర్ 6 (ఆంధ్రపత్రిక):** తండ్రి బట్లంకి సత్యనారాయణ అడుగుజాడల్లో నిరంతర సేవా కార్యక్రమాల్లో దూసుకుపోతున్న బెరాకా మినిస్ట్రీస్ అధినేత డాక్టర్ బిఎస్.కిరణ్ పాల్ అంటే తెలియని వారెవ్వరూ ఉండరు. చెరగని చిరునవ్వు అతడి విజయ రహస్యం. మిత,స్మితభాషి. ఏ పని సాధించాలన్నా పట్టుదలతో దీక్షా దక్షతలతో ఆ పని పూర్తి అయ్యేవరకు విశ్రమించని పోరాటయోధుడు. ఎవరిని నొప్పింపక చక్కగా మాట్లాడడంలో సవ్యసాచి. తన బెరాకా మినిస్ట్రీస్ సంస్థ ద్వారా విస్తృత సేవా కార్యక్రమాలు చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా ఎనలేని పేరు గడించారు. కిరణ్ పాల్‌ది కపటమెరుగని మనస్సు. అందుకే అంతటి యశస్సు. ఉత్సాహంలో మూడు పదులే వీరి వయస్సు. అందుకే అంతటి యశస్సు. బెరాకా మినిస్ట్రీస్ సంస్థ అనే గొడుగులో అన్నార్తులకు, సాయం కోరి వచ్చిన ప్రమాద బాధితులకు, దివ్యాంగులకు, విద్యార్థులకు ఆపన్న హస్తం అందిస్తూ 'నేనున్నాను' అనే భరోసా ఇస్తారు కిరణ్ పాల్. బెరాకా మినిస్ట్రీస్ సంస్థ ద్వారా డాక్టర్ బి.ఎస్. కిరణ్ పాల్ చేసే సేవలు వెలకట్టలేనివి. ఎవరైనా వారి ఇంటి తలుపు తడితే చాలు, తక్షణం స్పందించి సేవాగుణంలో కర్ణుడిలా ముందడుగులు వేసి ఆపన్నులను, అభాగ్యులను, ఆదుకోవడంలో చొరవ చూపిస్తారు. సేవా కార్యక్రమాలు చేసి వచ్చిన తర్వాత ఇంటికి వెళితే ప్రశాంతమైన నిద్రను పొందుతానని, అదే తనకు చక్కని అనుభూతి అని కిరణ్ పాల్ అంటుంటారు. అంతటి ఆత్మస్థైర్యం, ధైర్యంతో, ధైన్యంతో ఉన్న పేద ప్రజలను ఆదు కోవాలనే సంకల్పంతో దాదాపు 22 సంవత్సరాలకుపైగా తమ సంస్థ ద్వారా ఇప్పటికే వేలాది కార్యక్రమాలు చేసి కృతకృత్యుల య్యారు. వీరి సేవా కార్యక్రమాల ద్వారా అధికారుల, అనధికారుల రాజకీయ నాయకుల, ప్రముఖుల ప్రశంసలు పొందారు. చిరు వ్యాపారం చేసే వారికి గొడుగులు సరఫరా చేయడంలో గాని, ప్లాట్ఫారంలపై నిద్రిస్తున్న వారికి, బట్టలు, దుప్పట్లు పంపిణీ చేయ డంలో గాని, చదువు నిమిత్తం సాయం చేయడంలో గాని, ప్రమాద బాధితులకు అండగా నిలబడడంలో గాని, వారికి అవసరమైన పరికరాలు అందించడంలో గాని కిరణ్ పాల్ తన బెరాకా మినిస్ట్రీస్ సంస్థ ద్వారా ముందు వరుసలో ఉంటారు. వారి బెరాకా మినిస్ట్రీస్ హాస్టల్లో విద్యార్థులకు ఉచిత విద్య అందించడమే కాక, తల్లిదండ్రులు లేని విద్యార్థులను, అనాధలను, అక్కున చేర్చుకుని వారికి ఉచితంగా విద్యాబుద్ధులు నేర్పించడంలో నిరంతర కృషివలు డి లా పలువురి ప్రశంసలు పొందు తున్నారు. ఇటీవల కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక రాష్ట్ర గనులు, మైనింగ్ ఎక్సైజ్ శాఖా మంత్రి కొల్లు రవీంద్ర చేతుల మీదుగా తమ సంస్థ ద్వారా ప్రతిభగల విద్యార్థులకు ఉచితంగా లాప్టాప్‌లను, ప్రమాద బాధితులకు, దివ్యాంగులకు, కావలసిన వస్తు సామాగ్రిని అందించి వితరణలో తన సహృదయత చాటుకు న్నారు. అగ్ని ప్రమాదంలో ఎవరైనా ఇల్లు కోల్పోయిన ఎడల వారిని గుర్తించి, వారి ఇంటికి కావలసిన రేకులు, ఇటుకలు, సిమెంటు తదితర సామాగ్రిని ఆయా కుటుంబాలకు అందించి తమ బెరాకా మినిస్ట్రీస్ సంస్థ ద్వారా సేవ చేస్తూ గొప్ప మనసు చాటారు. వీరి ఔదార్యానికి మంత్రి కొల్లు రవీంద్ర అభినందనలు తెలపడం కూడా జరిగింది. ప్రేమ, సహనం, త్యాగం, ప్రార్థన, క్షమా గుణాలు చిన్నప్పటి నుండి తన తండ్రి వల్లే అబ్బాయని అన్నారు. ప్రతి ఒక్కరూ ఇతరుల పట్ల ఆదరణ, కరుణ,జాలి, సహనం, పెంపొందించుకుంటే సమ సమాజాన్ని స్థాపించవచ్చన్నారు. తన తండ్రి ఆశయాలు పేద ప్రజల గుండెల్లో నిలిచేలాగా ముమ్ముందు తాను నిరంతరం సేవా కార్యక్రమాల్లో పాలుపంచుకుంటానన్నారు. తన శ్వాస ధ్యాస, సేవేనని అన్నారు. తమ వసతి గృహంలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు వ్యక్తిత్వ వికాస శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నామని తెలిపారు. తమ సంస్థ ద్వారా విద్యనభ్యసించి ఉద్యోగాలు చేసుకుంటున్న విద్యార్థులు కూడా నేడు సేవా కార్యక్రమాల్లో పాలుపంచుకోవడం అభినందనీయమన్నారు. తమ వసతి గృహంలో విద్యా ర్థులకు శారీరక, మానసిక వికాసానికి తోడు, వారికి విద్యతో పాటు యోగా, ధ్యానం తరగతులను కూడా నిర్వహిస్తున్నామన్నారు. తమ సిబ్బంది సహాయ సహకారాలతో ముమ్మందు మరిన్ని సేవా కార్యక్రమాలు విస్తృత పరుస్తామని కిరణ్ పాల్ తెలిపారు. ఏమాత్రం గర్వం, అతిశయం, ఆడంబరం, లేకుండా సింప్లిసిటీ నే ఎజెండాగా మార్చుకుని,సేవా కార్యక్రమాల్లో ముందడుగులు వేస్తూ పలువురి మన్ననలు పొందుతున్న కిరణ్ పాల్ లాంటి వారే కదా బెరాకా మినిస్ట్రీస్ సంస్థకు ఊపిరి.















Printed and Published by KANCHARLA RAMAIAH on behalf of Nageswara Rao Estates Private Limited,Printed at Jagati Publications Limited, Sakshi Press, SY.No.481, Phase-2, Jawahar Autonagar, Vijayawada-520007 Andhra Pradesh,
and Published from D.NO.29-28-34, Dasari vari street, Suryaraopeta,Vijayawada-520002, KRISHNA DISTRICT-ANDHRA PRADESH, Editor : KANCHARLA RAMAIAH. Excutive editor V.VIJAYALAKSHMI. RNI no. 10721/65 Mobile:9849998069, Email:andhrapatrikadaily@gmail.com